సిసి కెమెరాలతో నేరాల నివారణ



నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

సిసి కెమెరాల ఏర్పాటుతో నేరాలను నివారించవచ్చని చిట్యాల సీఐ వేణు చందర్, ఎస్సై జాడీ శ్రీధర్ తెలిపారు. బుధవారం మండలంలోని అంకుషాపురం గ్రామంలో సర్పంచ్ గాలి చంద్రమౌళి ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయగా వారు హాజరై ప్రారంభించి మాట్లాడారు. ఒక్క సిసి కెమెరా వందమంది పోలీసులతో సమానమన్నారు. నేరాలను నియంత్రించడంలో సిసి కెమెరాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని తెలిపారు. గ్రామస్తులు, దాతల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి

గురువారం 01 జూన్ 2023 | 1

కేటీపీపీని సందర్శించిన జెన్కో సిఎండి

నవతెలంగాణ-గణపురం

కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని బుధవారం జన్కో సీఎం డి ప్రభాకర్ రావు విద్యుత్ ప్లాంట్‌ను బుధవారం పరిశీలించారు. మొదటి విడత రెండో విడత 600 మెగావాట్ల ప్లాంట్లను పరిశీలించి విద్యుత్ ఉత్పత్తి గురించి ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసు కున్నారు. అనంతరం ఉద్యోగుల కాలనీలను పరిశీలించారు. పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ కేంద్రంలోని పాఠ శాలను పరిశీలించారు. విద్యుత్ కేంద్రంలోని సమస్యలపై సమా వేశం ఏర్పాటు చేశారు. విద్యుత్తు కేంద్రంలోని ఇంజనీరింగ్ అధి కారుల క్వార్టర్స్‌లను కాలినడకన తిరిగి కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

కార్మిక, ప్రజా వ్యతిరేకి కేంద్ర ప్రభుత్వం : మంత్రి హరీష్‌రావు



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

కార్మిక, ప్రజా వ్యతిరేకి కేంద్ర బీజేపీ ప్రభుత్వం అని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు విమర్శించారు. ఉద్యోగ కార్మిక సంక్షేమ మహోత్సవం మే 1 నుండి 31 మే వరకు నిర్వహించి చివరి రోజు బుధవారం హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియం గ్రౌండ్స్‌లో పుల్ల శ్రీనివాస్ సభా అధ్యక్షతన కార్మిక యుద్ధభేరి సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా మంత్రి హరీష్‌రావు చీఫ్‌విప్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ హాజరూ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సంఘటిత, అసంఘటిత కార్మికుల సంక్షేమం, అభివద్ధికి, కార్మికులకు, శ్రామికుల అభ్యున్నతికి అనేక పథకాలు తెచ్చారని అన్నారు. కార్మిక మాసం ఉత్సవం నిర్వహించే క్రమంలో ఇతర పార్టీ నాయకులు సొంత పార్టీ నాయకులు ఆశ్చర్యానికి గురయ్యారని అన్నారు. కమ్యూనిస్టులు కూడా మే డే ఒక రోజే కార్మిక రోజు జరుపు కుంటారని, కానీ మే నెల మొత్తం కార్మిక మాసోత్సవాన్ని నిర్వహిస్తున్నారని అభినందించారని తెలిపారు. స్వరాష్ట్రం సిద్ధించక ముందు ఆటో డ్రైవర్లకు పోలీసులు, ట్రాఫిక్ సిబ్బంది, మున్సిపల్ అధికారులతో వేధింపులు ఉండేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆటో కార్మికులకు ఆత్మగౌరవంతో జీవించేలా కార్మిక విధివిధానాలు రూపొందించారన్నారు. చిరు వ్యాపారులకు కార్మికులకు 3000 వెండింగ్ జోన్లను కట్టించామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కరువ సమయంలో వలస కార్మికులను పట్టించుకోకుండా ఉంటే ముఖ్యమంత్రి కేసీఆర్ వారు వారి స్వగ్రామానికి వెళ్లే విధంగా సహాయం చేశారని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ బీహార్ రాజస్థాన్ యూపి నుంచి వచ్చే కార్మికులను తెలంగాణ పురాణ నిర్మాణంలో భాగస్వాములు అన్నారు. కార్మికుల కోసం 24 రకాల టెస్టులను ఉచితంగా చేసే విధానాన్ని రూపొందించింది అన్నారు. జీవో 58 ద్వారా పేదలకు కార్మికులకు పట్టాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కోరగా సుముఖత తెలిపినట్టు చెప్పారు. బీజేపీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చి కార్మిక వ్యతిరేక విధానాలు ప్రోత్సహిస్తుందని అన్నారు. రాబోయే రోజుల్లో బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపునిచ్చారు. హమాలీల సొసైటీ ఏర్పాటు చేశారని, ఎంజీఎం ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జీతభత్యాలు పెంచే విధంగా చేశారని అన్నారు. కార్మికుల కష్టాలు తీర్చే నాయకుడు చీఫ్‌విప్ దాస్యం అని కొనియాడాఇరు. అత్యధిక బిల్డింగ్ వర్క యూనియన్ సభ్యత్వం దాదాపు 20,000 పై గా చేశారని అన్నారు. అంగన్వాడీ టీచర్ల ఆశ వర్కర్ల జీతాలు పెంచారన్నారు. హోంగార్డ్లకు ఉద్యోగ భద్రత ఇచ్చి ఆటో డ్రైవర్లకు లైఫ్ టాక్స్ రద్దుచేసి కార్మిక వర్గాన్ని బలోపేతం చేశామన్నారు. కాశిబుగ్గలోని ఆటో డ్రైవర్ రాజమౌళి ఆత్మహత్యను గుర్తు చేస్తూ రాజమౌళి కుటుంబానికి రూ 10 లక్షల సహాయం అందించామన్నారు. వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చినట్టు గుర్తు చేశారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీలో పనిచేసిన కార్మికుల జీవితాన్ని కేంద్రం రోడ్డున పడేస్తుందని అన్నారు. అగ్నిపథ్ ప్రవేశపెట్టి సైనికుల బతుకులను ఆగం చేసిన ఘనత కేంద్ర ప్రభుత్వానికి దక్కుతుంది అన్నారు. అనంతరం వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన కార్మికుల పిల్లలను సన్మానించారు. కార్మిక శాఖ ఆధ్వర్యంలో చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మేయర్ గుండు సుధారాణి, వాసుదేవా రెడ్డి, మర్రి యాదవ రెడ్డి, లలిత యాదవ్, ఎమ్మెల్సీ పద్మ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా జాతీయ పొగాకు నియంత్రణ దినోత్సవం

నవతెలంగాణ-గోవిందరావుపేట

జాతీయ పొగాకు నియంత్రణ దినోత్సవాన్ని మండలంలోని పస్రా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది సంయుక్తంగా నిర్వహిస్తున్న ర్యాలీని జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య జండా ఊపి ప్రారంభించారు. ముఖ్య అతిథిగా ములుగు ఎమ్మెల్యే సీతక్క హాజరై పొగాకు ఉత్పత్తుల నియంత్రణ, ప్రాణ రక్షణ గురించి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు డాక్టర్ సుకుమార్, డాక్టర్ చెంద్రకాంత్, డాక్టర్ మధు, సిహెచ్‌ఓలు సదానందం, సురేష్, సంపత్‌రావు, హెచ్‌ఈ తిరుపతయ్య, సంపత్, హెల్త్ అసిస్టెనట్లు, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





తలాపునే గోదావరి... అయినా ఇక్కట్లే..

పలిమెల మండలంలో తాగునీటికి ఇక్కట్లు - ఖాళీ బిందెలతో రోడ్డుపై బైఠాయింపు





నవతెలంగాణ-పలిమెల/మహాదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం నీలంపల్లి గ్రామపంచాయతీ పరిధి ఇంచంపల్లి, గర్రెగూడెం గ్రామాలలో మంచినీటి సమస్య తాండవిస్తోంది. నెల రోజులుగా మంచినీరు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రెండు గ్రామాల వారు మంచినీళ్ల కోసం రెండున్నర కిలోమీటర్లు కాలినడకన ఎండలో గోదావరికి వెళ్లి పిల్లలు, వద్దులు తీవ్రమైన ఎండలో ఇబ్బందులు పడుకుంటూ మధ్య మధ్యలో చెట్టు నీడలో నీళ్ల తాగుతూ మంచినీటిని తెచ్చుకుంటున్నారు. అధికారులు ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న మోటారు పంపు స్టాటర్ మరమ్మతు ఉందని ఎవరు పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. వెంటనే అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి మంచి నీటి సమస్య లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు. కాగా విసిగి వేసారిన ప్రజలు బుధవారం ఖాళీ బిందెలతో స్థానిక రోడ్డు పై బైటాయించి నిరసన తెలిపారు. సమస్య పరిష్కరించే వరకు కదిలేది లేదని భీష్మించుకు కూర్చున్నారు. అయినా అధికారులు, రాజకీయ నాయకులు ఎవ్వరు కూడా రాకపోవడంతో నీరాశకు గురై అవేదన వ్యక్తం చేసారు. తాము కేవలం ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే గుర్తుకు వస్తామని, ఇప్పుడు గుర్తుకు రామా అని మండిపడ్డారు. తాత్కాలికంగా ధర్నా విరమించారు.

తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనాలి

పరకాల భూపాలపల్లి
ప్రధాన రహదారిపై రైతుల ధర్నా



నవతెలంగాణ-రేగొండ

తడిసిన వరి ధాన్యంను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని బుధవారం మండల పరిధి పరకాల-భూపాలపల్లి ప్రధాన రహదారిపై రైతులు ధాన్యాన్ని పోసి తగలబెట్టి రోడ్డుపై బఠాయించి ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. దీంతో పెద్ద ఎత్తున ట్రాఫిక్ స్తంభించిపోయింది. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత నెల రోజుల క్రితం రేగొండలోని ఐకెపి సెంటర్‌కు వరి ధాన్యాన్ని తీసుకు వచ్చినప్పటికీ, నిర్వాహకుల నిర్లక్ష్యం వల్ల ఇప్పటివరకు కాంటాలు కాక పడికాపులు కాస్తున్నామని అన్నారు. నిన్న రాత్రి కురిసిన వర్షానికి వరి తడిసి ముద్దయిందని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఐకెపి సెంటర్ నుండి ఇప్పటివరకు రెండు మూడు లారీలే ధాన్యాన్ని కాంటాలు పెట్టి పంపించారని అన్నారు. వెంటనే కాంటాలు పెట్టి త్వరగా కొనుగోలు చేయాలని అన్నారు. కాగా ట్రాఫిక్ స్తంభించడంతో రేగొండ ఎస్సై శ్రీకాంత్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నారు. రైతులు రవీందర్ రెడ్డి బుచ్చిరెడ్డి వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

జీఎస్సార్ రాస్తారోకో

అకాల వర్షాలు, వడగళ్ల వానలతో తడిసిన వరి ధాన్యాన్ని మొత్తం తరుగు లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలని టిపిసిసి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రెసిడెంట్ అయిత ప్రకాష్ రెడ్డి ఇతర ముఖ్య నాయకులతో కలిసి గండ్ర సత్యనారాయణ రావు హన్మకొండ - భూపాలపల్లి ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎస్సార్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన అకాల వర్షానికి భూపాలపల్లి నియోజకవర్గం లోని అన్ని పిఎసిఎస్ సెంటర్లో ఉన్న వరి ధాన్యం మొత్తం తడిసిందని అన్నారు. ధాన్యాన్ని తీసుకువచ్చి 20, 30 రోజులు కావస్తున్నా కాంటాలు కావడం లేదని, బార్దాన్ సంచులు లేక, లారీలు రాక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైస్‌మిల్లర్లు, సివిల్ సప్లై డిఎం, డిఎస్‌ఓలు కుమ్మక్కై రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. అదనంగా 2 నుండి 10 కిలోల వరకు కోతలను పెడుతున్నారని అన్నారు. వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి తరలించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మండల ప్రెసిడెంట్ యిప్పకాయల నర్సయ్య, టిపిసిసి సభ్యులు చల్లూరి మధు, స్టేట్ ఓబీసీ కో ఆర్డినేటర్ ఒరంగంటి శంకర్, ముఖ్య నాయకులు గూటోజు కిష్టయ్య, సూరం వీరేందర్, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ వెంపటి భువన సుందర్, మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ మేకల రవికుమార్, మండల మహిళా కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ శ్యామల, మండల యూత్ కాంగ్రె స్ ప్రెసిడెంట్ కనకం రమేష్, ఎస్టీ సెల్ మండల ప్రెసిడెంట్ రవీందర్, ఉపసర్పంచ్ తిరుపతిగౌడ్, సాంబయ్య సీనియర్ నాయకుడు కొమురయ్యగౌడ్, మండల ఉపాధ్యక్షుడు తిరుపతి, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో, దేశంలో అధికారంలోకొచ్చేది కాంగ్రెస్ పార్టీయే..

భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి
గండ్ర సత్యనారాయణరావు



నవతెలంగాణ-రేగొండ

వచ్చే అన్ని ఎన్నికల్లో గెలిచి రాష్ట్రంలో, దేశంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయేనని, అందుకు నిదర్శనం కర్ణాటక రాష్ట్ర ఎన్నికల ఫలితాలేనని ,టిపిసిసి సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం రేగొండ మండలంల కేంద్రంలోని ఎస్ఎల్ఎన్ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యిప్పకాయల నర్సయ్య అధ్యక్షతన అన్ని గ్రామాల ముఖ్య కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా గండ్ర సత్యనారాయణ రావు డిసిసి ప్రెసిడెంట్ అయిత ప్రకాష్ రెడ్డి హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ వచ్చే అన్ని ఎన్నికల్లో గెలిచి అధికారాన్ని కైవసం చేసుకుంటుందని అన్నారు. ఇటీవల విడుదలైన కర్ణాటక ఫలితాలే నిదర్శనమని అన్నారు. కర్ణాటక ఎన్నికల ఫలితాలతో రాబోయే రోజుల్లో ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు ఉంటాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి 137 ఏళ్ల చరిత్ర ఉందని, ఎంతో మంది త్యాగాలతో కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర్యం తెచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని కూడా ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ అన్నారు. రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబం మాత్రమే బాగుపడిందన్నారు. ఇచ్చిన హామీలను అమలుపరచడంలో పూర్తిగా విఫలం చెందిందని దుయ్యబట్టారు. రైతు రుణమాఫీ, డబుల్ బెడ్‌రూం ఇళ్ల, దళితులకు మూడు ఎకరాల భూ పంపిణీ, నిరుద్యోగ భతి వంటి అనేక హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేశారన్నారు. జోడో యాత్ర ద్వారా రాహుల్ గాంధీ ప్రజల్లో ఉత్సాహం నింపారని చెప్పారు. రెండో సారి డీసీసీ ప్రెసిడెంట్ గా ఎన్నికైన అయిత ప్రకాష్ రెడ్డి బుధవారం రేగొండ మండల కేంద్రంలో జరిగిన పార్టీ మండల సమావేశంలో పాల్గొనగా మండలంలోని పలు గ్రామ కమిటీల నాయకులు సన్మానం చేశారు. ఈ సమావేశంలో టిపిసిసి సభ్యులు చల్లూరి మధు, స్టేట్ ఓబీసీ కో ఆర్డినేటర్ ఒరంగంటి శంకర్, ముఖ్య నాయకులు గూటోజు కిష్టయ్య, సూరం వీరేందర్, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ వెంపటి భువన సుందర్, మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ మేకల రవికుమార్, మండల మహిళా కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ శ్యామల, మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కనకం రమేష్, ఎస్టీ సెల్ మండల ప్రెసిడెంట్ బానోత్ రవీందర్, ఉప సర్పంచ్ గండి తిరుపతి గౌడ్, సీనియర్ నాయకుడు బుర్ర కొమురయ్య గౌడ్, మండల ఉపాధ్యక్షుడు కొడగాని తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలు విజయవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా




నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రణాళికాబద్ధంగా రోజువారీ కార్యక్రమాలు నిర్వహించి రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. బుధవారం ప్రగతిభవన్ సమావేశ మందిరంలో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల కార్యక్రమాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.ఎస్.దివాకర, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రతి రోజూ నిర్వహించు కార్యక్రమాలను ప్రజా ప్రతినిధుల సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని, కార్యక్రమం మొదలు నుంచి ముగింపు వరకు ఎటువంటి లోటు పాట్లు లేకుండా విజయవంతం చేయాలన్నారు. నిర్లక్ష్యం కనబర్చిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి కార్యక్రమంతో పాటు, ప్రత్యేకంగా జూన్ 3న రైతు దినోత్సవం, జూన్ 7న సాగునీటి దినోత్సవం, జూన్ 8న ఊరూరా చెరువుల పండుగ నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. జిల్లాలో ఉన్న 45 రైతు వేదికలలో రైతు దినోత్సవం నిర్వహించాలని, వ్యవసాయ అధికారులు, ఎంపిడిఓ, ఎంపిఓ, తహసిల్దార్, ఇతర అధికారులు ఆధ్వర్యంలో ఏర్పాట్లు పర్యవేక్షించాలని అన్నారు. రైతు వేదిక క్లస్టర్ పరిధిలో ఉన్న 3, 4 గ్రామాల నుంచి రైతులను ట్రాక్టర్, ఎడ్ల బండ్లలో ర్యాలీ లాగా ఉదయం 10 గంటల లోపు రైతు వేదికలను చేరుకోవాలని అన్నారు. వ్యవసాయ శాఖలో సాధించిన ప్రగతిపై ప్రత్యేకంగా వివరించాలని తెలిపారు. క్లస్టర్ వారీగా ప్రత్యేక అధికారులను నియమించాలని, రైతు వేదిక దగ్గర ఏర్పాట్లు ప్రత్యేకంగా పరిశీలించాలని అన్నారు. ఎక్కడా తోపులాటలు జర్గకుండా జాగ్రత్తలు వహించాలని కలెక్టర్ తెలిపారు. భోజన సౌకర్యం ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలన్నారు. జూన్ 7న సాగునీటి దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ పరిధిలో వేడుకలు నిర్వహించాలన్నారు. జూన్ 8న నిర్వహించు ఊరూరా చెరువుల పండుగ కోసం ప్రజా ప్రతినిధులను సంప్రదించి ప్రతి గ్రామంలో పెద్ద చెరువు ఎంపిక చేయాలని, చెరువు పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఊరూరా చెరువుల పండుగ సందర్భంగా ప్రతి గ్రామంలో వేడుకలు, బతుకమ్మ, బోనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ముగ్గుల పోటీలు నిర్వహించాలని, కట్ట మైసమ్మ పూజ చేయాలని తెలిపారు. ఊరూరా చెరువుల పండుగ నిర్వహణ సమయంలో జాగ్రత్తలు పాటించాలని, గజ ఈతగాళ్ల అందుబాటులో ఉంచుకోవాలని, దశాబ్ది వేడుకల ప్రతి కార్యక్రమాన్ని తప్పనిసరిగా ఫోటోగ్రఫీ, వీడియో గ్రాఫీ రికార్డు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఏఓలు, ఏఈఓలు, తదితరులు పాల్గొన్నారు.

అడవీ బిడ్డల కష్టాలు తీర్చిన బీఆర్ఎస్

జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్



నవతెలంగాణ -మహాముత్తారం

అనేక ఏండ్ల కాంగ్రెస్ పాలనలో అభివద్ధికి నోచుకోని అడవిబిడ్డల కష్టాలు తీర్చిన చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. బుధవారం మహాముత్తారం మండలం నిమ్మగుడెం గ్రామపంచాయతీ పరిధిలో చేపట్టిన కేశవపూర్ బ్రిడ్జి నిర్మాణ పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. నాడు అధికారంలో ఉన్న గత పాలకులు అటవీ గ్రామాల అభివద్ధిని విస్మరించారని అన్నారు. ఎన్నికల సమయంలోనే గ్రామాల్లో పర్యటించి ప్రజలను మభ్య పెట్టి ఓట్లుదండుకున్నారే కానీ అక్కడి ప్రజల అవసరాలు, ఆకలి తీర్చాలనే ఆలోచన చేయలేదన్నారు. కాటారం, మహదేవ్‌పూర్, మహాముత్తారం మండలాల్లోని అనేక వాగులు ఉప్పొంగితే నెలల తరబడి అడవిబిడ్డలు బాహ్యప్రపంచానికి దూరంగా ఉండేవారని అన్నారు. ఎంతో మంది అడవిబిడ్డలు వాగులు ఉప్పొంగి ప్రాణాలు కోల్పోయినా పట్టించుకోలేదన్నారు. 40ఏండ్లలో తండ్రి కొడుకులు చేయలేని అభివద్ధిని నాలుగేండ్లలో చేసి చూపించామని తెలిపారు. తూర్పు పల్లెలకు అనుసంధానంగా ఉండే వాగులపై వంతెనలు, నడవలేని స్థితిలో ఉన్న రోడ్లను మెరుగు చేసి రహదారులు నిర్మించామని గుర్తు చేశారు. మహాముత్తారం మండలం నిమ్మగూడెం పరిధిలో చేపట్టిన కేశవపూర్ బ్రిడ్జి నిర్మాణ పనుల్లో వేగం పెంచి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కల్వచర్ల రాజు, నాయకులు పాల్గొన్నారు.

బాధ్యతాయుతంగా పనిచేయాలి

ఐటీడీఏ పీవో అంకిత్



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ఉద్యోగం పొందిన అభ్యర్థులు బాధ్యతతో పనిచేయాలని ఐటీడీఏ పీఓ అంకిత్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని వైటీసీలో ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్‌మేళాలో 94 మంది హాజరు కాగా 49 మంది ఎంపికయ్యారు. ఈసందర్భంగా పీఓ అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేశారు. అనంతరం పీఓ మాట్లాడుతూ ఉద్యోగం ఏదైనా బాధ్యతతో, జవాబుధారిగా పనిచేస్తేనే గుర్తింపు ఉంటుందన్నారు. పనిచేసే దగ్గర మంచి పేరు, గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. పలువురు అభ్యర్థులు మనల్ని ఆదర్శంగా తీసుకునే స్థాయికి ఎదగాలని కోరారు. ప్రభుత్వం ఐటీడీఏ ద్వారా యువతకు అనేక అవకాశాలను కల్పిస్తుందన్నారు. వాటిని యువత సద్వినియోగం చేసుకొని జీవితంలో స్థిరపడాలన్నారు. ఉచిత శిక్షణలు, జాబ్ పోటీ పరీక్షలకు కోచింగ్ కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎస్ఎస్‌బయోప్లాంటేషన్‌లో 5గురు ఉద్యోగానికి ఎంపిక కాగా, సన్ షైన్ హెల్త్ కేర్ లో 4, జీ4ఎస్ సెక్యూరిటీ 11, గూగుల్‌పే 4, హెటిరోఫార్మలో పది మంది, ఈక్విటి గ్రూపులో 15ను మంది ఎంపికయ్యారు. వారి ఉద్యోగ స్థాయిని బట్టి వేతనాలు రూ. 15వేల నుంచి 35 వేల వరకు అందిస్తారన్నారు. కంపెనీలు ప్రతినిధులు ఎంపికైన వారికి ట్రైనింగ్ కూడా ఇస్తారన్నారు. కార్యక్రమంలో ఏపీఓ వసంతరావు, జేడీఎం కొండల్‌రావు, జేఆర్పీలు మేకల పాపారావు, సరస్వతి, కంపెనీ ప్రతినిధులు, సింకోసర్వ్ ఇన్‌చార్జ్ నవీన్ పాల్గొన్నారు.

ప్రగతి పథంలో దూసుకెళ్తున్న భూపాలపల్లి

జీవో 76 ద్వారా పట్టాలు పంపిణీ
ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



నవతెలంగాణ-భూపాలపల్లి

తెలంగాణ రాష్ట్రంలో నూతన జిల్లాలు ఏర్పడిన తర్వాత ప్రగతి పథంలో భూపాలపల్లి దూసుకెళ్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డి అన్నారు. బుధవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధి సుభాష్ కాలనీ రామాలయం ప్రాంగణంలో జీఓ 76 ద్వారా అర్హులైన దాదాపు 631 మందికి ఇళ్ల పట్టాల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ సింగరేణి పరిధిలోనీ స్థలాలలో ఇల్లు కట్టుకుని జీవిస్తున్న ప్రజలకు పర్మినెంట్ గా ఇళ్ళ కేటాయించాలనే సింగరేణి భూమిని కలెక్టర్‌కు బదలాయించి జీఓ 76 ద్వారా లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అన్ని నూతన జిల్లాల కంటే భూపాలపల్లి జిల్లా ప్రగతి పథంలో దూసుకుపోతుందని అన్నారు. నాడు కుగ్రామంగా ఉన్న భూపాలపల్లి విద్యా,వైద్య రంగాల్లో ఎంతో అభివద్ధి సాధించిందని అన్నారు. భూపాలపల్లి జిల్లాలో మెడికల్ కాలేజ్, బైపాస్ రోడ్, ఆయుష్ హాస్పిటల్, ప్రభుత్వ 100 పడకల ఆసుపత్రి లాంటి అనేక అభివద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఒక్కొక్క హామీని నెరవేర్చడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ నుంచి కోట్లాది రూపాయల నిధులు తెచ్చి భూపాలపల్లిని ప్రణాళిక బద్దంగా అభివద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్దు, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, మున్సిపల్ కమిషనర్ అనిల్ కుమార్, జెడ్పి వైస్ చైర్ పర్సన్ కళ్లెపు శోభ రఘుపతిరావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, భూపాలపల్లి ఎంపీపీ మందల లావణ్య విద్యాసాగర్ రెడ్డి, భూపాలపల్లి తహసిల్దార్ ఎండి ఇక్బాల్, స్థానిక కౌన్సిలర్ లు ముంజంపల్లి మురళి, నూనె రాజు, చల్ల రేణుక, మేకల రజిత, భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

తడిచిన ప్రతి గింజ ప్రభుత్వమే కొనుగోలు చేయాలి


కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్క



నవతెలంగాణ - ములుగు

కల్లాల్లోని వరి ధాన్యం తడిసి రైతులు కన్నీరు పెడుతున్నారని,తడిచిన ప్రతి గింజ ప్రభుత్వమే కొనుగోలు చేయాలనీ కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క ప్రభుత్వ డిమాండ్ చేశారు. ములుగు మండలంలోని అబ్బా పూర్ గ్రామానికి చెందిన భాస్కర్ రాజేందర్, సమారస్వామి, నల్లెల సురేందర్, అడప రాజయ్య, కంప చిన్న ఓదెలుకు చెందిన మొక్కజొన్న పంట షార్ట్ సర్క్యూట్ కారణంగా సుమారు 12 ఎకరాల్లో మంటలు వ్యాపించి పంట మొత్తం కాలిపోగా పంటలను బుధవారం పరిశీలించి రైతులను పరిమర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు తీవ్రంగా నష్టోతున్నా నష్ట పరిహారం ఇవ్వక పోవడం దారుణమని అన్నారు. రైతుబంధు ఇచ్చి రైతులకు రైతులకు ఇవ్వాల్సిన ఇన్ పుట్ సబ్సిడీ,పంట నష్ట పరిహారం బంద్ చేశాడని ఆరోపించారు. ధరణి పోర్టల్ తీసుకువచ్చి పేదోని పొట్ట కొడుతుందని అన్నారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా పంట నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు రూ.50 వేల పరిహారం ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ గారిని కలిసి రైతులకు న్యాయం చేస్తానని సీతక్క రైతులకు ధైర్యం చెప్పారు. నిన్న కురిసిన వర్షాలకు జకారంగ్రామములోని రైతుల ధాన్యం మొత్తం అధికారులు అప్రమత్తం గా ఉండి కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పంట నష్టాన్ని అంచనా వేసి నష్ట పోయిన ప్రతి రైతుకూ ఎకరాకు రూ.20 వేల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆకు తోట చంద్ర మౌళి, నల్లెల భరత్ కుమార్,స్థానిక సర్పంచ్ గండి కల్పన కుమార్,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్,మాజీ సర్పంచ్ నల్లేల ఆనందం,ఉప సర్పంచ్ నల్లెల ప్రభాకర్,జిల్లా నాయకులు చింత నిప్పుల భిక్షపతి,మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి ఎండీ అజ్జు,యూత్ కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి వంశీ కృష్ణ పాల్గొన్నారు.

గ్రామ సభలో సర్పంచ్‌కు అవమానం...



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మండలం మోట్లతండ గ్రామపంచాయతీ బీఆర్ఎస్ సర్పంచ్ బానోత్ సుమన్‌నాయక్‌పై అదే గ్రామానికి చెందిన వర్రే మహేష్ అనే వ్యక్తి గ్రామసభలో చెప్పుతో దాడి చేసిన వీడియోలు వైరల్ అయ్యాయి. సర్పంచ్ సుమన్ నాయక్ కథనం ప్రకారం బుధవారం మట్లతండ గ్రామపంచాయతీ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో గ్రామసభ నిర్వహించారు. సభ జరుగుతుండగా సర్పంచ్ సుమన్ మాట్లాడుతుండగా సభలో గందరగోళం నెలకొంది. ఒక్కసారిగా వర్రే మహేష్ అనే వ్యక్తి చెప్పుతో సర్పంచ్ పై దాడి చేశాడు. పలువురు గ్రామస్తులు ఈ ఘటనను ఆపే ప్రయత్నం చేశారు. గ్రామస్తులకు సర్పంచ్‌కు మధ్య వాగ్వాదం జరిగింది. సర్పంచ్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని, అభివృద్ధి పనులు చేయడం లేదని, కనీసం రోడ్లపై మట్టి కూడా పోయడం లేదని, గ్రామపంచాయతీకి కొనుగోలు చేసిన ట్రాక్టర్ వృథాగా ఉందని, దానికి డ్రైవర్ కూడా లేడని, గ్రామంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయడం లేదని ప్రశ్నించిన వారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాడని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని గ్రామస్తులు విమర్శించారు. కాగా తాను చిన్నతనంలోనే సర్పంచ్‌గా గెలుపొందానని, చిన్న పోరడు వీడేం చేస్తారని చాలామంది ఎద్దేవా చేశారని సర్పంచ్ అన్నారు. గ్రామంలో చేస్తున్న అభివృద్ధి పనులు చూసి మళ్లీ గెలుస్తాడని అక్కస్సుతో తనపై కొంతమంది కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారన్నారు. వర్రే మహేష్, వర్రే వెంకన్న, లింగయ్య తనపై చెప్పుతో దాడి చేశారని, ఘటనపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని తెలిపారు.

ఉపాధి కల్పనే జీఎంఆర్ఎం ట్రస్ట్ లక్ష్యం

ఎమ్మెల్యే గండ్ర, జెడ్పీ చైర్‌పర్సన్ జ్యోతి



నవతెలంగాణ-గణపురం

నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే గండ్ర మోహన్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి, వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జిఎంఆర్ఎం ట్రస్ట్ జనరల్ సెక్రెటరీ గండ్ర గౌతంరెడ్డి ఆధ్వర్యంలో ఉచిత డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత మంచి మార్గంలో నడిచేందుకు ఈ డ్రైవింగ్ శిక్షణను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ట్రస్టు ద్వారా ఇప్పటి వరకు నిరుద్యోగులకు నాలుగు మండలాల్లో శిక్షణను ఇచ్చి రెండు వేల మందికి డ్రైవింగ్ లైసెన్సులు ఇచ్చినట్లు తెలిపారు. గ్రూప్స్ ప్రిపేర్ అయ్యేటందుకు ఉచితంగా కోచింగ్ ఇచ్చి భోజన వసతి కల్పించామన్నారు. వంద పడకల ఆసుపత్రిలో ఉచిత భోజనం పెడుతున్నామన్నారు. పురుషులే కాక మహిళలు కూడా డ్రైవింగ్ శిక్షణను తీసుకొని లైసెన్సులు పొందాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు పోలుసాని లక్ష్మీ నరసింహారావు, సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్ర రెడ్డి, సర్పంచులు దేవేందర్ గౌడ్, నడిపల్లి మధుసూదన్ రావు, మామిడి రవి, కుమారస్వామి, కాలియా రజిత, బాబు, ఎంపీటీసీలు మోటపోతుల శివ శంకర్ గౌడ్, మంద అశోక్‌రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ బూర రమేష్, మహిళా నాయకురాలు అట్లూరి ఉదయలక్ష్మి, ఉపసర్పంచ్ అశోక్, నాయకులు నారాయణ. గంగాధర్ రావు, గుర్రం తిరుపతి, వెంకటరమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చల్లా.. విరాళం అందజేత

నవతెలంగాణ-మహదేవపూర్

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారం పీఏసీఎస్ చైర్మన్ చల్లా నారాయణ రెడ్డి ఉదారతను చాటుకున్నాడు. మహాదేవపూర్ మండలంలోని అన్నారం గ్రామంలో గ్రామ ప్రజలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న చిరుతల రామాయణ కార్యక్రమంలో ఆయన పాల్గొని రూ.10,000 విరాళాలు అందజేశారు. గ్రామ ప్రజలంతా పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం గ్రామ ప్రజలందరి ఆధ్వర్యంలో ఆయనను సన్మానించారు. ఆయన వెంట చిరుతల రామాయణం భక్తులు గ్రామస్తులు ఉన్నారు.



కారును ఢీకొట్టిన బొగ్గు లారీ... ఒకరికి గాయాలు

నవతెలంగాణ-గణపురం

మండలంలోని చేల్పూర్ కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం సమీపంలో కారుకు బొగ్గు లారీ ఢీ కొట్టడంతో కూరాకుల రాజు(35) కు తీవ్ర గాయాలయ్యాయి. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. రాజు తన కారుతో కుందూరు పల్లికి వస్తుండగా అతివేగంగా వచ్చిన బొగ్గు లారీ ఢీ కొట్టింది. దీనితో కారు నుజ్జు నుజ్జు అయింది. గాయపడ్డ రాజు ను భూపాలపల్లి ఆస్పత్రి తరలించారు.



సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ : సీఐ

నవతెలంగాణ-రేగొండ

మండలంలోని ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను నియంత్రించవచ్చని చిట్యాల సిఐ వేణు చందర్ అన్నారు. బుధవారం మండలంలోని గోరుకొత్తపల్లి గ్రామంలో గ్రామ ప్రజల సహకారంతో 10 సీసీ కెమెరాల ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గ్రామంలోని వ్యాపారస్తులు ట్రాక్టర్ యజమానులు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాలకు ఏర్పాటుకు విరాళాలు అందించినందుకు వారిని అభినందించారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో గ్రామంలో నేర నియంత్రణ అదుపులో ఉంటుందని, గ్రామంలో అపరిచిత వ్యక్తులు వచ్చిన దోపిడి దొంగతనంను జరగకుండా అరికట్టవచ్చని అన్నారు. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానంగా పనిచేస్తాయని అన్నారు. రేగొండ మండలాన్ని నేరరహిత మండలంగా తీర్చిదిద్దేందుకు రేగొండ పోలీసుల కృషి అమోఘమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రేగొండ ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, గ్రామ సర్పంచ్ సూదనబోయిన రజిత, ఎంపీటీసీ హమీద్, నాయకులు విష్ణు యాదవ్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై

నవతెలంగాణ-పలిమెల

కమ్యునిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం లో భాగంగా మండలం లోని ముకునూర్ కుగ్రామం కొడిశల బోరు గ్రామంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. అనంతరం గ్రామస్తులతో సమావేశమై పలిమెల ఎస్సై అరుణ్ మాట్లాడారు. మావోయిస్టుల దుశ్చర్యల గురించి వివరించడం జరిగింది. ప్రభుత్వ వ్యతిరేఖ కార్యక్రమాలకి పాల్పడే మావోయిస్టులకు సహకరించడం, ఆశ్రయం కల్పించడం నేరమని, ఇందుకు కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. మావోయిస్టుల గురించి ఎటువంటి సమాచారం ఉన్నా పోలీస్‌లకు అందించాలని సూచించారు. కొత్తవారు ఎవరైనా గ్రామం లోకి వస్తే వెంటనే పోలీస్‌లకు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్, స్పెషల్ పార్టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

సొసైటీ చైర్మన్ గండ్ర సత్యనారాయణ రెడ్డి

నవతెలంగాణ-గణపురం

రైతులు అధైర్య పడవద్దనిపండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని చెల్పూర్ సొసైటీ చైర్మన్ గండ్ర సత్యనారాయణ రెడ్డి రైతులకు భరోసా ఇచ్చారు. బుధవారం మండలంలోని చేల్పూర్ గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రం ను పరిశీలించి రైతులతో మాట్లాడారు. సివిల్ సప్లై జిల్లా అధికారి రాఘవేంద్రను పిలిపించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రెండు రోజుల్లో ధాన్యాన్ని పూర్తిగా తరలిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి నడిపెల్లి మధుసూదన్ రావు. డైరెక్టర్లు పి ఎస్ ఎస్ మాజీ చైర్మన్ మాధవరావు. లారీల కాంట్రాక్టర్ వెంకటేష్, లారీల అసోసియేషన్ అధ్యక్షులు గండ్రత్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు ప్రదానం

నవతెలంగాణ- కాటారం

కాటారం మండల కేంద్రంలోని ఆదర్శనగర్ లో ఎమ్మెల్యే శ్రీధర్ బాబు జన్మదిన పురస్కరించుకొని షటిల్ టోర్నమెంట్ ను నిర్వహించారు. షటిల్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమం బుధవారం చేపట్టారు. శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు పాల్గొని మాట్లాడుతూ రాబోవు రోజుల్లో కాటారంలో ఇండోర్ స్టేడియానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పోటీల్లో ప్రథమ బహుమతి పొందిన బాలు, సాయి ద్వితీయ బహుమతి పొందిన విజయ్, ప్రవీణ్ ఉత్తమ ప్లేయర్గా కుమార్ లకు మెమెంట్లో అందించి, క్రీడాకారులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సమ్మయ్య యూత్ అధ్యక్షులు సందీప్, సర్పంచ్ కోడి రవికుమార్, యూత్ డివిజన్ కార్యదర్శి విక్రమ్, అశోక్, కొమురయ్య, శ్రావణ్, టి నరేష్, రాజబాబు, కిరణ్, లచ్చిరెడ్డి క్రీడాకారులు కుమార్, గట్టయ్య, రమేష్, మహేందర్, నందు, నవీన్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కుదురుపల్లిలో పౌర హక్కుల దినోత్సవం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని కుదురుపల్లి గ్రామంలో బుధవారం పౌర హక్కుల దినోత్సవం సర్పంచి కోట లక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై-2 రామ్‌సింగ్, ఉపసర్పంచ్ గూగులోతు లక్ష్మణ్, ఆర్ఐ జగన్మోహన్ రెడ్డి, కారోబార్ రాజబాబు, వీఆర్ఏ మహేందర్, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రపంచ పొగాకు నిర్మూలనా దినోత్సవ ర్యాలీ

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ మండలంలోని అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి హెల్త్ వెల్ నెస్ సెంటర్ సూరారంలో బుధవారం (వరల్డ్ నో టుబాకో) ప్రపంచ పొగాకు నిర్మూలన దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామస్థులకు పొగాకు వాడటం వలన కలిగే నష్టాలను గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎండీ మాశూక్(హెచ్‌యస్), కె.సత్య నారాయణ(హెచ్ఎ) జి కనకదుర్గ(ఎఎన్‌యం), ఎ.శైలజ, (ఎఎన్‌యం) శ్రీదేవి(ఆశా) శారద(ఆశా) సారక్క(ఆశా) తదితరులు పాల్గొన్నారు.

కాటాపూర్‌లో మరో వాటర్ ప్లాంట్ ప్రారంభం

నవతెలంగాణ -తాడ్వాయి



మండలంలోని కాటాపూర్ గ్రామంలో శుద్ధి చేయబడిన మినరల్ వాటర్ తక్కువ ధరకు అందరికీ అందించి ఉద్దేశంతో వామిక ఆర్వో వాటర్ ప్లాంట్ ను మాజీ మండలాధ్యక్షుడు దిడ్డి మోహన్ రావు చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు. వివాహాది శుభకార్యాలకు చల్లని నీరు అతి తక్కువ ధరకు లభించును అని తెలిపారు. మండలంలోని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాటర్ ప్లాంట్ ప్రొప్రైటర్ ముంద్రాతి రాజశ్రీ శ్రీనివాస్, మండల కో ఆప్షన్ నెంబర్ దిలావర్ ఖాన్, నాయకులు సయ్యద్ హుస్సేన్ (వహీద్), దేశ కోటయ్య మహిపతి లక్ష్మీనరసయ్య వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు తుర్క వీరబాబు, కొండ బత్తుల లక్ష్మణ్, రాజు, దానక నరసింహారావు, కోడం సత్యం, ఇస్మాయిల్ తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

నక్షత్ర ఎలక్ట్రికల్ షాప్ ఏర్పాటు చేయడం అభినందనీయం

ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

నక్షత్ర ఎలక్ట్రికల్ షాప్ ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మంజూర్ నగర్ మెయిన్ రోడ్ లో నాగవల్లి వినయ్ ప్రవీణ్ బ్రదర్స్ నూతనంగా ఏర్పాటు నక్షత్ర ఎలక్ట్రికల్ సానిటరీ హావెల్స్ కంపెనీ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న పట్టణానికి అనుగుణంగా ఇలాంటి అధునాతనమైన షాపులు రావాలని ఆకాంక్షించారు. నూతనంగా ప్రారంభించిన షాపు యజమానులను ఆయన అభినందించారు. హావెల్స్ ఎక్స్ క్లూజివ్ తెలంగాణ కంపెనీ బ్రాంచ్ మేనేజర్ వెలుమూరి ప్రవీణ్, మున్సిపల్ చైర్ పర్సన్ వెంకటరాని సిద్ధు, కౌన్సిలర్ బద్ది సమ్మయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ,కౌన్సిలర్ గండ్ర హరీష్ రెడ్డి, బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు కటకం జనార్ధన్, గ్రంధాలయ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్, చేల్పూర్ ఎంపీటీసీ -2 చెన్నూరి రమాదేవి మధుకర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, జాగతి నాయకులు హావెల్స్ కంపెనీ యజమాన్యం ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.





విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న గండ్ర

నవతెలంగాణ-రేగొండ

గోరికొత్తపల్లి మండల కేంద్రంలో స్థానిక గ్రామ ప్రజలు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటున్న పోచమ్మ తల్లి,పెద్దమ్మతల్లి,కనకదుర్గ, అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో బుధవారం స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి పాల్గొని మొక్కులు చెల్లించుకు న్నారు. గోరికొత్తపల్లి కొత్త మండలంగా ఏర్పడటం వల్ల రాష్ట్ర స్థాయిలో గుర్తింపు దక్కిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి దేవాలయాలకు పెద్దపీట వేస్తున్నారని అన్నారు. అనంతరం గ్రామ దేవతల ఆలయ ప్రతిష్ఠలకు రూ.140000 విరాళంగా కమిటీ సభ్యులకు అందజేశారు. గోరికొత్తపల్లి మండల అధ్యక్షులు మటిక సంతోష్, స్థానిక సర్పంచ్ రజిత ఎంపిటిసి హమీద్, నాయకులు విష్ణు వీరేశం రాజు కిరణ్ రాజయ్య వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.



రైతులకు ఇబ్బందుల్లేకుండా చూడాలి

అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్

నవతెలంగాణ-చిట్యాల

మొక్కల కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు అధికారులు చూడాలని అసిస్టెంట్ కలెక్టర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మక్కల కొనుగోలు కేంద్రాన్ని ఆయన బుధవారం సందర్శించారు. ఇప్పటివరకు కొనుగోలు కేంద్రం ద్వారా కొనుగోలు చేసిన మక్కల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ట్రాన్స్‌పోర్టులో ఏమైనా సమస్యలు ఉంటే తమ దష్టికి తీసుకురావాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు, నిర్వాహకులు చూడాలని ఆదేశించారు. అసిస్టెంట్ కలెక్టర్ వెంట సివిల్ సప్లై డిటి రజాక్, ఆర్ ఐ రాజు, ఐకెపి అధ్యక్షురాలు ఉమా, రైతులు ఉన్నారు.

ఆదర్శ గ్రామానికి స్ఫూర్తి శుభ్రత,పరిశుభ్రత

మహాదేవపూర్ సర్పంచ్ శ్రీపతిబాపు

నవతెలంగాణ-మహదేవపూర్

ఆదర్శ గ్రామానికి మహాదేవపూర్ "పరిశుభ్రత" స్ఫూర్తి నివ్వాలని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు.గ్రామ కీర్తిపథంలో మరువలేనిది, మరుపురాని గొప్ప సేవా కార్యమే "శుభ్రం" పరిసరాల పరిశుభ్రత అన్నారు. బుధవారం రైతు మిత్ర రాజేందర్ సింగ్ ఇంటి వద్ద కుడుకపోయిన డ్రైనేజీ,కల్వర్టు శుభ్రం చేయడం జరిగింది. ప్రజలకు సేవ చేయాలని ఆలోచిస్తున్న క్రమంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. నయా పైసా ఖర్చు లేకుండా,ఆశించిన మార్పు సాధిస్తున్నామని అన్నారు. గ్రామంలో కొంతైనా మార్పు రావాలని అన్నారు. చెత్త గ్రామం కాదు,చెత్త లేని పరిశుభ్రమైన గ్రామం కావాలని అన్నారు. పరిశుభ్రత ప్రతి ఒక్కరి విధిగా పాటించాలని, ఆదర్శవంతమైన గ్రామంగా మహాదేవపూర్ ను తీర్చిదిద్దుదామని అన్నారు.

వీఓఏల నిరవధిక సమ్మె విరమణ

నవతెలంగాణ-మహదేవపూర్



రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు ఐకెపి వీఓఏలు 45 రోజుల నిరవధిక సమ్మె తర్వాత బుధవారం సమ్మె విరమించారు. పంచాయతీ రాజ్ శాఖ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ వీఓఏల డిమాండ్ లు త్వరలోనే పరిష్కరిస్తామని స్పష్టమైన హామీ మేరకు సమ్మె విరమిస్తున్నట్లు జయశంకర్ జిల్లా వీఓఏ నాయకులు డి ఆర్ డిఓకు సమ్మె విరమణ పత్రం అందచేశారు.ఆడిట్ త్వరలో ఉన్నందున 45 రోజులు సమ్మెలో వున్న కారణం చేత వచ్చే నెల మొదటి వారంలో ఆడిట్ నిర్వ హించాలని జిల్లా నాయకులు ప్రమీల, సజన్, చంద్రశేఖర్, అవినాష్, శిరీష, శ్రీశైలం, రాజన్న తెలిపారు.

రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలపై సమావేశం

నవతెలంగాణ-గోవిందరావుపేట



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలపై గురువారం ఉదయం 10 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ జూన్ 2 నుండి జూన్ 22 వరకు రాష్ట్ర ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలపై ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల పరిషత్ అధ్యక్షులు మరియు జెడ్పిటిసి, సమస్త సర్పంచులు, ఎంపీటీసీలు, కోఆప్షన్ నెంబర్లు, మండల స్థాయి అధికారులు జీపి స్పెషల్ అధికారులు పంచాయతీ కార్యదర్శులు అందరూ సకాలంలో ఈ సమావేశానికి హాజరు కావాలని కోరుతున్నట్లు తెలిపారు.

ఘనంగా బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవం

10 వేల రూపాయల విరాళం అందజేసిన ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ- తాడ్వాయి

మండలంలోని రంగాపూర్ గ్రామంలో రెండు రోజులుగా బొడ్రాయి గ్రామ దేవతల ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధ వారం కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులంతా ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహాలకు అభి షేకం చేసి అనంతరం హోమం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి మహిళా అధ్యక్షురాలు డాక్టర్ ములుగు ఎమ్మెల్యే సీతక్క హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బొడ్రాయి కార్యక్రమానికి గ్రామస్తులకు రూ. 10 వేలు విరాళంగా అందజేశారు. గ్రామస్తులు ఎమ్మెల్యే కు శాలువాతో సన్మానించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో తెలంగాణ సాంస్కృతి ఉట్టిపడుతుందని అన్నారు. అందరు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. గ్రామంలో జరుగుతున్న బొడ్రాయి గ్రామ దేవతల ప్రతిష్టాపన మహోత్సవ కార్యక మాన్ని ప్రముఖులు సందర్శించి మొక్కులు చెల్లించు కున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఇర్ప అశ్విని సూర్యనారాయణ, బొడ్రాయి ప్రతిష్టాపన కమిటీ సభ్యులు, గ్రామ ప్రముఖులు, మాజీ సర్పంచ్ బెజ్జూరు శ్రీనివాస్, పిఏసిఎస్ డైరెక్టర్ భాషబోయిన రమేష్, నాయకులు మాజీ ఎంపిటిసి చిన్న రామయ్య, నాయకులు కోళ్ల వెంకన్న, దాయ వెంకటేశ్వర్లు, అల్లెం సాంబశివరావు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



తహసీల్దారును సన్మానించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి తహసిల్దార్ ఎండి ఇక్బాల్‌ను ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీలో జరిగిన ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీలో తాసిల్దార్‌ను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూపాలపల్లి తహసీల్దారుగా బాధ్యతలు చేపట్టినప్పటినుండి ప్రభుత్వం ప్రతిషాత్మకంగా చేపట్టిన సింగరేణి ఇళ్ళ స్థలాల క్రమబద్దీకరణ లో భాగంగా జీఓ 76 క్రింద వచ్చిన దరఖాస్తుల విచారణ ప్రక్రియ వేగవంతం చేసి ఎటువంటి అవినీతి అక్రమాలకు తావులేకుండా సకాలంలో ఇళ్ళ స్థలాల పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని వివరించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించడం అభినందనీయమని కొనియాడారు. దీంతో జిల్లా ప్రజా ప్రతినిధులతో పాటు అధికారులు సైతం తాసిల్దారును అభినందించారు.

అర్హత లేకుండా పరీక్షలు నిర్వహించొద్దు

డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య

నవతెలంగాణ-గోవిందరావుపేట

కనీస అర్హతలు లేకుండా ఎలాంటి పరీక్షలైనా నిర్వహించవద్దని జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య అన్నారు. బుధవారం మండలంలోని పసర గ్రామంలో లక్ష్మి ల్యాబ్ పై పలు ఫిర్యాదులు అందిన నేపథ్యంలో స్థానిక ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ మధు తో కలిసి పరిశీలించారు. ల్యాబ్ నిర్వాహకుడు సంపత్ సర్టిఫికెట్లను ల్యాబ్ పరికరాలను పూర్తిగా పరిశీలించారు. అనంతరం డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ ల్యాబ్ నిర్వహణకు అవసరమైన రిజిస్ట్రేషన్ తీసుకోవాలని అప్పటివరకు ల్యాబ్ నిర్వహించవద్దని అన్నారు. అర్హత మేరకు రక్త పరీక్ష మల మూత్ర పరీక్ష జ్వరం డెంగ్యూ వంటి నాలుగు రకాల పరీక్షలకు మాత్రమే అర్హత ఉందని ఆ మేరకే పరీక్షలు నిర్వహించుకోవాలని అన్నారు. అనంతరం గ్రామంలోని పలు మెడికల్ షాపులను ఆర్.ఎం.పి వైద్యుల చికిత్స కేంద్రాలను పరిశీలించారు. ల్యాబ్ నిర్వాహకులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని పరీక్షలకు అవసరమైన సర్టిఫికెట్లు పరికరాలు కలిగిన వాళ్లు మాత్రమే పరీక్షలు నిర్వహించాలని రిజిస్ట్రేషన్ లేకుండా అర్హత లేకుండా పరికరాలు లేకుండా పరీక్షలు నిర్వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

వాణిజ్య రంగాల్లో స్వయం కృషితో రాణించాలి

సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్

నవతెలంగాణ- ములుగు

ప్రస్తుత పోటీ ప్రపంచంలో వాణిజ్య రంగాలలో రాణించాలంటే స్వయం కృషితో ముందుకు వెళ్లాలని ములుగు,భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు.భూపాలపల్లి జిల్లా కేంద్రం రాంనగర్ లోని సాయినాథ్ హోం డేకర్స్ మెయిన్ బ్రాంచిని బుధవారం తస్లీమా సందర్శించారు. హోం డేకర్స్ అధినేత, సభ్యులు తస్లీమాను సాదరంగా ఆహ్వానించి,శాలువాతో సన్మానించారు. వ్యాపార,వాణిజ్య రంగాలలో రాణించాలంటే స్వయం అవసరమని, వినియోగదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, అభివద్ధిపథంలో కొనసాగాలని తస్లీమా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సాయినాథ్ హోం డేకర్స్ అధినేత పొక్కురి చిన్న రాజయ్య, సభ్యులు శ్రీనాథ్,తిరుపతి,రాజు,శశి కుమార్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.





ఫీజుల దోపిడీ అరికట్టాలి : ఏఐఎస్ఎఫ్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థల ఫీజుల దోపిడీ అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్ డిమాండ్ చేశారు బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ కె. స్వర్ణలతకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రైవేట్ పాఠశాలు బుక్స్ ఫీజు పేరు మీద ఒక్కొక్క విద్యార్థిపై 15 వేల నుండి 25వేల రూపాయల వరకు దౌర్జన్యంగా వసూలు చేస్తున్నారన్నారు. కార్పొరేట్, ప్రవేట్ పాఠశాలలో కనీస వసతులు లేకున్నా ఇష్టానుసారంగా వివిధ రకాల పేర్ల మీద ఫీజుల దోపిడీ చేస్తున్నారన్నారు. వెంటనే ఫీజు నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాన్ని నిబంధనలకు వ్యతిరేకంగా పని చేస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలను రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఫిట్నెస్ లేని స్కూల్ వ్యాన్స్, అర్హత లేని డ్రైవర్లతో స్కూల్ వ్యాన్లను నడిపిస్తున్న స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకొని డిమాండ్ చేశారు. పేద మధ్యతరగతి విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు. ఫీజు నియంత్రణ చట్టం అమలులోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆముదాల వైష్ణవి, రాధిక, పట్టేం రవికాంత్, జోడు రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఉమ్మడి వరంగల్ జిల్లా మహాసభను విజయవంతం చేయాలి : ఎమ్మార్పీఎస్

నవతెలంగాణ-భూపాలపల్లి

ఈనెల నాలుగవ తేదీన ఉమ్మడి వరంగల్ జిల్లా మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి అంబాల చంద్రమౌళి కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో మహాసభ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ స్వతంత్ర దేశ చరిత్రలో తమ హక్కులను సాధించుకునే యుద్ధభూమిలో పట్టు విడవకుండా రాజీ పడకుండా 29 ఏళ్లుగా పోరాడుతున్న ఏకైక చరిత్రను సృష్టించింది మాదిగలు మాత్రమే అన్నారు. మాదిగ దండోరాకు నాయకత్వం అనుసరిస్తున్న మందకష్ణ వల్లే ఉద్యమం సజీవంగా నిలబడుతూ లక్ష్య సాధనకు చేరుతుందన్నారు. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలోమంద కృష్ణ పర్యటిస్తూ ఉమ్మడి జిల్లా కేంద్రాలుగా, కేంద్ర బిందువులుగా చేసుకొని ఉద్యమాన్ని ఢిల్లీ స్థాయిలో చేరేందుకే, ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టుటకు ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ గ్రౌండ్లో మహాసభ నిర్వహిస్తున్నారన్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ బట్టు విజయ్ కుమార్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ఫలాలు విద్యా ఉద్యోగ రంగాలలో ఐదేళ్లపాటు అమలు జరుగుతే సుమారు 25వేల ఉద్యోగాలు మాదిగ మాదిగ ఉపకులాలకు లభించాయన్నారు. రాజ్యాంగం అమలులోకి వచ్చినాటి నుండి మొదలుకొని ఎస్సీ వర్గీకరణ సాధించుకునే సమయం వరకు 50 ఏళ్ల కాలంలో మాదిగలకు 18000 ఉద్యోగాలు మాత్రమే వస్తే ఎస్సీ వర్గీకరణ అమలు జరిగిన ఐదు ఏళ్లలోనే 25వేల ఉద్యోగాలు లభించాయని ఎస్సీ వర్గీకరణ జరుగుతేనే మాదిగలకు మాదిగ ఉప కులాలకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. అనంతరం ఎమ్మెస్పీ జిల్లా కన్వీనర్ రాజన్న మాట్లాడుతూ భారత దేశంలో చట్టచబలకు ప్రాతినిధ్యం వహిస్తున్న దాదాపు 90% రాజకీయ పార్టీలన్నీ ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి మద్దతు ప్రకటించాయన్నారు. కేంద్రం జోక్యం చేసుకుంటే ఏళ్ల తరబడి మాదిగ మాదిగ ఉపకులాల ప్రజలు ఎదురుచూస్తున్న చిరకాల ఆకాంక్ష నెరవేరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు బొల్లిబాబు, జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్ నియోజకవర్గ ఇన్చార్జి గాజుల బిక్షపతి, ఎం ఎస్ పి పట్టణ కన్వీనర్ దోర్నాల రాజేందర్, ఎమ్మార్పీఎస్ పట్టణ కన్వీనర్ దోర్నాల భరత్, యువసేన జిల్లా నాయకుడు మంద తిరుపతి ,నోములరాజ్ కుమార్, కుమ్మరి అనిల్, పసుల కుమార్ అంతడుపుల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హలో మాదిగ చలో వరంగల్

నవతెలంగాణ - కాటారం

ఈనెల 4 తేదీన నిర్వహించనున్న హలో మాదిగ- చలో వరంగల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎం ఎస్ పి, ఎమ్మార్పీఎస్ కోరారు. ఈ సందర్భంగా ఎం ఎస్ పి మండల ఇంచార్జ్ చంద్రగిరి అశోక్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధతపై ఈనెల 4న జరిగే ఉమ్మడి వరంగల్ జిల్లా మహాసభలను మాదిగలు, మాదిగ ఉపకులాలు భారీ సంఖ్యలో పాల్గొని భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మంతెన చిరంజీవి, రాకేష్, నరేష్ ,రమేష్, ఆకాష్, శ్రీను, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు

జన్కో సిఎండిని కలిసిన కార్మిక నాయకులు

నవతెలంగాణ-గణపురం

టీఎస్ జెన్కో ట్రాన్స్ కో సిఎండి దేవులపల్లి ప్రభాకర్ రావు ను కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం టిఆర్‌వికెఎస్ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సూపరిండెండెంట్ విద్యుత్ శాఖ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా కేటిపిపి లోని గోదావరి గెస్ట్ హౌస్‌కు విచ్చేసిన సందర్భంగా యూనియన్ జెన్ కో అధ్యక్షులు ఎలకంటి రగోత్తం ఆధ్వర్యంలో సిఎండి ప్రభాకర్ రావుకు పుష్పగుచ్చం, మెమొంటో అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ స్టేట్ నాయకులు,రీజినల్ కమిటీ నాయకులు పాల్గొన్నారు



గ్రామపంచాయతీ భవన నిర్మాణ శంకుస్థాపన

నవతెలంగాణ-గోవిందరావుపేట

సోమల గడ్డ గ్రామపంచాయతీ కార్యాలయానికి నూతన పంచాయతీ భవన నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సర్పంచి మంగా ఏలేంద్ర నరసింహ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎలేంద్ర నరసింహ మాట్లాడుతూ పంచాయతీ కార్యాలయం ఏర్పడ్డ నాటి నుండి నేటి వరకు సొంత భవనం లేక ఇతర ప్రభుత్వ భవనాలలో నిర్వహించడం జరిగిందని ప్రస్తుతం పంచాయతీ భవనం మంజూరి కావడంతో నేడు నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి వచ్చిన గ్రామస్తులకు ప్రజాప్రతినిధులకు సర్పంచ్ దంపతులు ధన్యవాదాలు తెలిపారు. త్వరలోనే భవనాన్ని నిర్మాణం పూర్తి చేసుకొని గొప్పగా ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని కూడా జరుపుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎంపీటీసీ గుండెబోయిన నాగలక్ష్మి అనిల్ తో పాటు గ్రామస్తులు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

రాంపూర్ గ్రామపంచాయతీ ఏర్పాటుకు అంతా ఓకే

నవతెలంగాణ-గోవిందరావుపేట



రాంపూర్ గ్రామపంచాయతీ ఏర్పాటుకు అంతా ఓకే అయింది. బుధవారం మండలంలోని పసర గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉప సర్పంచ్ బద్ధం లింగారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభలో ప్రజా తీర్పు అశేష ప్రజానీకం హాజరై చేతులెత్తి ఆమోదం తెలిపారు. ముందుగా గ్రామపంచాయతీ కార్యాలయం ముందు అధికారులంతా ఆసీనులై ఉండగా పంచాయతీ కార్యదర్శి గ్రామసభ నిర్వహణపై ప్రజలకు వివరించారు. ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ గిరిజనేతర ప్రాంతమైన రాంపూర్ గ్రామస్తులు గతంలో పసర నాగారం షెడ్యూల్ పంచాయతీ పరిధిలో ఉంటూ అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామంటూ రాంపూర్ ప్రత్యేక పంచాయతీ ఏర్పాటుపై మార్చి 27న జిల్లా పంచాయతీ అధికారికి అర్జీ పెట్టుకున్నారని అన్నారు. ఏప్రిల్ 4న జిల్లా పంచాయతీ అధికారి మౌఖిక ఆదేశానుసారం విచారణ చేయమని చెప్పగా బుధవారం పస్రా జీపీలో గ్రామసభ ఏర్పాటు చేశామని తెలిపారు. గ్రామసభ కు సంబంధిత వ్యక్తులు పూర్తి సమాచారంతో సర్పంచ్‌తో సహా వార్డు సభ్యులు హాజరుకావాలని తెలియపరచడం జరిగిందన్నారు. గ్రామ సభకు హాజరైన ప్రజానీకం అధికారులు సూచించిన విధంగా చేతులు ఎత్తే పద్ధతి ద్వారా కానీ సంతకాల ద్వారా గాని తమ అభిప్రాయాలను తెలియపరచవచ్చని అన్నారు. ఎస్ఐ సిహెచ్ కరుణాకర్ రావు మాట్లాడుతూ కేవలం అభిప్రాయ సేకరణ కొరకు మాత్రమే గ్రామ సభ జరుగుతుందని ఎవరైనా ఎలాంటి అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నం చేసిన ప్రభుత్వ నిబంధనల ప్రకారం చట్ట ప్రకారంగా శిక్ష అరుపులని అన్నారు. అనంతరం గ్రామసభలో పంచాయితీ ఏర్పాటుపై ప్రజలను తీర్పుకోరగా హాజరైన జనం ముకుమ్మడిగా చేతులు పైకెత్తి అనుకూల సంకేతం ఇచ్చారు. అనంతరం సంతకాలు సేకరించి అధికారులకు అందించారు. ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి, డిప్యూటీ తాహసిల్దార్ మమత, ఎంపీ ఓ సాజిదా బేగం, పంచాయతీ కార్యదర్శి పి శరత్ బాబు, వార్డు సభ్యులు కోఆప్షన్ సభ్యులు ప్రజలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌తోనే ప్రజా సమస్యల పరిష్కారం



నవతెలంగాణ-కాజీపేట

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ప్రజలుఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం అవుతాయని మాజీ డిసిసిబి చైర్మన్ జంగారాఘవరెడ్డి అన్నారు. 48వ డివిజన్ ఫాతిమా నగర్, దర్గాలో బుధవారం ఉదయం జంగా రాఘవరెడ్డి పర్యటించారు. ప్రాంత ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్లో కనీస సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కాలనీవాసులు తమకు తెలపడం జరిగిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని రానున్న ఎన్నికల్లో గెలుపు కాంగ్రెస్ పార్టీదేనన్నారు. ప్రజలకిచ్చిన హామీలన్నీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నెరవేరుస్తామని తెలిపారు. పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ అండగా నిలబడతానన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

వరంగల్, హనుమకొండ

గురువారం 1 జూన్ 2023

ఎర్రబెల్లి స్వర్ణకు హార్థిక అభినందనలు



నవతెలంగాణ-పర్వతగిరి

కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలిగా నూతనంగా ఎన్నికైన ఎర్రబెల్లి స్వర్ణ ప్రమాణస్వీకారం వరంగల్‌లోని అబ్బాస్ ఫంక్షన్ హాల్ లో బుధవారం జరిగింది. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎస్సీ సెల్ స్టేట్ కన్వీనర్, రిటైర్డ్ లేబర్ అసిస్టెంట్ కమిషనర్ కూరాకుల భారతి,వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు తొర్రి పద్మ లు హాజరై స్వర్ణకు పూలబొకే అందించి, శాలువా కప్పి హార్థిక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసేందుకు కృషి చేయాలని స్వర్ణ దృష్టికి తీసుకువెళ్ళామన్నారు.వారి వెంట నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మైలారం గ్రామం కన్నతల్లి వంటిది

సీఎం కేసీఆర్ పాలనలో ఆలయాలకు మహర్దశ

రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



నవతెలంగాణ-రాయపర్తి

మైలారం గ్రామం కన్నతల్లి వంటిది అని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుధవారం మైలారం గ్రామంలో శ్రీ రామచంద్ర స్వామి ఆలయంలో ధ్వజస్తంభం ప్రతిష్టాపనకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ.. గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో పండుగ నిర్వహించుకోవడం సంతోషకరం అన్నారు. ప్రతి గ్రామానికి జ్ఞానాన్ని నేర్పే బడి, దైవత్వాన్ని నింపే గుడి తప్పనిసరిగా ఉండాలన్నారు. అందుకనే రాష్ట్ర సర్కారు దేవాలయాల పునఃప్రతిష్ఠకు, పాఠశాలల అభివృద్ధికి పెద్దపీట వస్తుందన్నారు. కెసిఆర్ పాలనలో రాష్ట్రంలోని దేవాలయాలకు మహర్దశ వచ్చిందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని కోరారు. పాలకుర్తి నియోజకవర్గం వ్యక్తంగా కోట్ల రూపాయల ఖర్చుతో దేవాలయాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. పాలకుర్తిగడ్డకు గొప్పచరిత్రఉందని దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కనుకనే అధిక నిధులతో చరిత్రలో నిలిచిపోయే విధంగా దేవాలయాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు.

మైలారంగ్రామానికి కష్టపడి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ తేచ్చినట్లు వివరించారు. దాంతో గ్రామంలో జలకల ఉట్టిపడుతుందన్నారు. శ్రీ రామచంద్రస్వామి దేవాలయానికి సీసీ రోడ్డు, కళ్యాణ మండపం నిర్మాణానికి 40 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. ఆలయ అర్చకులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో అవకాశం కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోఎస్ఆర్ఆర్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్, గ్రామ సర్పంచ్ సుమతి యాదవ రెడ్డి, ఎంపీటీసీ గడిపెళ్లి వెంకన్న, ఉపసర్పంచ్ సారయ్య అర్చకులు రామకష్ణ చార్యులు, పరుపాటి కిరణ్ కుమార్ రెడ్డి, బొమ్మినేని రంగారెడ్డి, బొమ్మినేని బుచ్చిరెడ్డి, పరుపాటి యాదవ రెడ్డి, ఉప్పుగల రంగయ్య, గూడెల్లి వెంకటయ్య, బొమ్మనేని పాపిరెడ్డి, గబ్బెట బాబు, పట్టపురం బిక్షపతి, కనుకుంట్ల అంజయ్య, గాడి పెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, ఆర్ఎస్ఎస్ దమనకాండ అమానుషం

తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు



నవతెలంగాణ-నర్సంపేట

త్రిపురణ ప్రజానీకంపై బీజేపీ, ఆర్ఎస్ఎస్ దమనకాండ చేయడం అమానుషమని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు అన్నారు. బుధవారం పట్టణంలోని ఆర్అండ్ బీ గెస్టుహౌజ్ ఎదుట రైతు సంఘం ఆధ్వర్యంలో త్రిపురలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ దాడుల దృశ్యాల ప్రదర్శనతో నిర సన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ కొద్ది నెలలుగా త్రిపుర రాష్ట్రంలో రెండవసారి బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అఖిల భారత కిసాన్ సభ కార్యకర్తలు,ప్రజాసంఘాల నాయకులు, వామపక్ష కార్యకర్తలపై భౌతిక దాడులను కొనసాగిస్తూ అమానుష సంఘటనలకు పాల్పడుతున్నారన్నారు. ప్రజల ఆస్తులకు భద్రత లేకుండాపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. గుండాల దాడుల్లో ఐదుగురు కార్యకర్తలను హత్య చేయడమేకాకుండా 1000 ఎకరాలలో రబ్బర్ తోటలను, 500 ఎకరాలలో కూరగాయల తోటలకు నిప్పంటించి ధ్వంసం చేశారని ఆవేదనవ్యక్తం చేశారు. దేశంలో ప్రజాస్వామ్య విలువలను బీజేపీ పూర్తిగా కాలరాస్తుందని విమర్శించారు. ఇటీవల త్రిపురలో సాగుతున్న ఈ దమనకాండను ఖండిస్తూ అక్కడి ప్రజలకు మనోధైర్యాన్ని ఇచ్చేందుకు వెళ్లిన వామపక్ష పార్లమెంటరీ బృందంపై కూడా దాడులు చేయడం విచారకరమన్నారు. పార్లమెంటు సభ్యులకే రక్షణలేకుండా పోయిందని ఇక అక్కడి ప్రజలకేం రక్షణ ఉంటుందో అర్థమవుతుందన్నారు. దేశ ప్రజలు ఈ దాడులను ఖండించాలని కోరారు.

ఇప్పటికైనా త్రిపురలో ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పాలని లేకపోతే దేశ వ్యాప్తంగా కిసాన్‌సభ ఆధ్వర్యంలో బీజేపీ దాడులకు వ్యతిరేకంగా ఆందోళనలను చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల కృష్ణారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు కొరబోయిన కుమారస్వామి, జిల్లా నాయకులు కోడెం రమేష్, కట్కూరి శ్రీనివాసరెడ్డి, ఎస్‌కే.అన్వర్, లింగాల మల్లయ్య, కొంగర నర్సింహాస్వామి, అక్కపెల్లి సుధాకర్, బేంబెలి మలహాల్‌రావు, రాజులపాటి సూరయ్య, ప్రజాసంఘాల నాయకులు కందికొండ రాజు పాల్గొన్నారు.

గన్నీ సంచుల పంపిణీలో నిర్వాహకుల ఇష్టారాజ్యం



నవతెలంగాణ-శాయంపేట

వ్యవసాయ విస్తరణ అధికారులు వరిధాన్యంలోని తేమను పరీక్షించి టోకెన్లు జారీ చేసినప్పటికీ సీరియల్ నెంబర్ ప్రకారం కాకుండా కొనుగోలు కేంద్రం నిర్వాహకులు ఇష్ట రాజ్యంగా గన్ని సంచులు పంపిణీ చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. మండలంలోని పత్తిపాక గ్రామంలో బుధవారం గన్ని సంచులు రావడంతో ఒక్కసారిగా రైతులు పెద్దసంఖ్యలో చేరుకొని సంచుల కోసం ఎగబడ్డారు. పోటీపడి సంచులు ఎగబడి తీసుకున్నారు. ఇదేరోజు టోకెన్ జారీ చేసిన వారికి కూడా గన్ని సంచులు పంపిణీ చేశారని, వారంరోజుల క్రితం టోకెన్లు జారీ అయిన వారికి సంచులు ఇవ్వకపోవడంలో అంతర్యమేమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఏఈవోలు జారీ చేసిన టోకెన్ల నెంబర్ ఆధారంగా వరుస క్రమంలో గన్ని సంచులు పంపిణీ చేయాలని రైతులు కోరుతున్నారు.

ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావుని కలిసిన టీఎన్జీఓస్

నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జిల్లా టీఎన్జీఓస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ అధ్వర్యంలో బుధవారం హనుమకొండలో ఆర్థికశాఖ మత్యులు హరీష్‌రావు, పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుని టీఎన్‌జీఓస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించడం జరిగింది.ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరీ సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పూల్లురు వేణుగోపాల్, కేంద్రసంఘం నాయకులు శనిగరపు శ్యామ్‌సుందర్,భూక్యా రామునాయక్, మోయిజ్, జిల్లా నాయకులు సలీం,రాజమౌళి,రాజేష్ ఖన్నా, భరత్, ఆనం తుల శ్రీనివాస్, సాయి,మల్లేశం,సుధాకర్,రియాజ్, తదితరులు పాల్గొన్నారు.



ఇల్లు లేని పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి





నవతెలంగాణ-ఐనవోలు

ఇల్లు లేని నిరుపేదలందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఐనవోలు తహశీల్దార్ కార్యాలయం ముందు సీపీఎం మండలకమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం సమస్యలతో కూడిన అభివృద్ధి పత్రాన్ని తహశీల్దార్ కార్యాలయంలో అందించారు. జీవో 58, 59 ప్రకారం పట్టాలివ్వాలని, ఇళ్లు ఇళ్లస్థలాలు లేని ప్రజలందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు నిర్మించి ఇవ్వాలని పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇ వ్వాలని, సర్వాపురం 324/సీ భూమికి హద్దులు ఏ ర్పాటు చేసి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలన్నారు. నందనం జగ్గయ్యగూడెం 955సర్వే నెంబర్లు భూమి ని పేదలకు పంచాలని సాదాబైనామాలు దరఖాస్తు చేసిన రైతులందరికీ పట్టాలివ్వాలని, తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు.

వెంకటాపురంలో మహిళలు కొనుగోలు చేసి వేసుకున్న గుడిసెలకు జీవో నెం.58, 59 ప్రకారం వ్యక్తిగత పట్టాలిచ్చి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. నందనం శివారు జగ్గయ్యగూడెంలో 955 సర్వే నెంబర్లు 40ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని సాగుచేస్తున్నా అధికారులు పట్టించుకోవడంలేదని వెంకటాపురం శివారు సర్వాపురంలో 324/సీ భూమిని పింగిలి జగన్మోహన్‌రెడ్డి అసైన్డ్‌చేసి ప్రభుత్వానికి అప్పగించారు. ఈ భూమిలో నాటి జిల్లా కలెక్టర్ వాకాటి కరుణ టెక్స్‌టైల్ పార్క్ కోసం సర్వే చేసి ఇస్తామని ప్రకటించారు. టెక్స్‌టైల్‌పార్కు అక్కడికి రాకపోవడంతో అట్టి భూమిని కొంతమంది వ్యక్తు లు ఆక్రమించుకొని పట్టా లు చేయించుకున్నారని వెంటనే ఆ భూమిని సర్వే చేసి అట్టి భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని హ ద్దులు ఏర్పాటు చేయాలని జిల్లా అధికారుల దృష్టికి తీ సుకెళ్లినా ఇప్పటివరకు అట్టి భూమికి హద్దులు నాటక పోవడం విడ్డూరంగా ఉందని చక్రపాణి అన్నారు. నందనం శివారు జగ్గయ్యగూడెంలో 80ఎకరాల ప్ర భుత్వ భూమి ఉందని కొంతభూమి వాగుకింద పోగా మరో 40 భూమిని అక్కడ ఉన్న భూస్వాములు సాగు చేసుకుంటున్నా అధికారులు మాత్రం చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని తీవ్రస్థాయిలో మండిపడారు. వెంటనే జిల్లా రెవెన్యూ అధికారులు జోక్యం చేసుకొని ప్రభుత్వ భూములకు హద్దులు నిర్వహించాలని చక్రపాణి డిమాండ్ చేశారు.

తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం. చుక్కయ్య ఈ ధర్నాకు మద్దతు తెలియజేస్తూ మాట్లాడుతూ రైతులు అనేక కష్టనష్టాలు పడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్తే అక్కడ తూకంలో 10 కిలోల వరకు అధికంగా తూకం వేస్తున్నారని అన్నారు. ఈ వారంలో కురిసిన భారీ వర్షాలకు కొనుగోలు కేంద్రాలలో ధాన్యంతడిసి ముద్దాయి పోయిందని. ఐకేపీ అధికారులు తొందరగా కొనుగోలు చేసి ఉంటే ధాన్యం తడిసి ఉండేది కాదని ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం మూలంగానే ఇలాజరిగిందని చుక్కయ్య తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులకు చెప్పిన లారీలు రావడం లేదని అనేకరకాలు చెప్పి దాటా వేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మీరు చేస్తున్న పోరాటానికి రైతు సంఘం పూర్తి సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని అన్నారు. ఈ ధర్నా మండల కమిటీ సభ్యులు ములకలగూడెం సర్పంచ్ బండి పర్వతాలు మాట్లాడుతూ అధికార బీఆర్ఎస్, బీజేపీలు ప్రజా సమస్యలు గాలికొదిలి ప్రభుత్వ భూములు ఎలాకబ్జా చేయాలో ఆలోచిస్తున్నారని అన్నారు.

సీపీఎం మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య మాట్లాడుతూ మండలంలో అన్యాకాంతమవుతున్న ప్రభుత్వ భూములనుగుర్తించి హద్దులు ఏర్పాటు చేసి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని. ఆ భూములు పేదలకు పంచాలని. ఇండ్లు లేని పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించాలని కోరుతూ ఐనవోలు నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు మండల కమిటీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించి ప్రజలను చైతన్యం చేస్తామని లింగయ్య అన్నారు.

ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు కే.నారాయణరెడ్డి, రైతుసంఘం మండల అధ్యక్షులు మడిగే నాగరాజు, శంకర్‌రెడ్డి, రాంకుమార్, కే కవిత, బొమ్మ కంటి యాకయ్య, వరి కాల్ గోపాలరావు, పోచమ్మ, సజన, ఇస్రం బాబు, యాకర యాదగిరి, పెంతల సంపత్, పెంతల వీరస్వామి, మూసుకు రాజశేఖర్,సుగుణ,భాగ్యమాదాసు లక్ష్మి పాల్గొన్నారు.

చివరి ధాన్యం గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

ప్రతిపక్ష పార్టీల మాటలు నమ్మి రైతులు ఆందోళన చెందవద్దు

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే ధర్మారెడ్డి



నవతెలంగాణ-నడికూడ

రైతుపండించిన చివరి ధాన్యపు గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, ప్రతిపక్ష పార్టీల నాయకుల మాటలు నమ్మి రైతులు ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ఆకస్మికంగా సందర్శించి రైతులు, హమాలీలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అకాల వర్షానికి తడిసిన ధాన్యం కూడా కొనుగోలు చేస్తామని రైతులంతా సంయమనం పాటించాలని కోరారు. తప్పుడు ప్రచారం చేస్తున్న ప్రతిపక్ష పార్టీల మాటలు నమ్మవద్దని సూచించారు. రైతులకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. రైతులకు అండగాఉండి వ్యవసాయరంగ అభివద్ధికి సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రైతులు ఆత్మహత్య చేసుకుంటుంటే తెలంగాణలో మాత్రం బీజేపీ నాయకులు అబద్దాలతో ప్రచారం చేస్తున్నారన్నారు. గ్రామాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులకు సరైనరీతిలో బుద్ధి చెప్పాలన్నారు. రైతు పండించిన ధాన్యాన్ని బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కొనుగోలు చేస్తున్నారా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి, ఎంపీపీ మచ్చ అనసూర్య రవీందర్, పీఏసీఎస్ చైర్మన్ నల్లెల లింగమూర్తి, రైతు మండల కో-ఆర్డినేటర్ సుదాటి వెంకటేశ్వర్లు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు తిప్పర్తి సాంబశివరెడ్డి, సర్పంచ్ రవీందర్‌రావు, పీఏసీఎస్ డైరెక్టర్ పూర సతీష్‌రావు, ప్రజాప్రతినిధులు, అధికారులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ కోసం ఐక్యంగా పోరాడాలి

ఎమ్మార్పీఎస్ జాతీయ పొలిట్‌బ్యూరో సభ్యులు బోడ్డు దయాకర్



నవతెలంగాణ-ధర్మసాగర్

వర్గీకరణ కోసం ఐక్యంగా పోరాటాలు నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ జాతీయ పొలిట్‌బ్యూరోసభ్యులు బోడ్డు దయాకర్ అన్నారు. బుధవారం మండల కేం ద్రంలోని తహశీల్దార్ కార్యాలయం సమీపంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ మండల కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి బొడ్డు శాంతి సాగర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బొడ్డు దయాకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్‌మాదిగ పాల్గొని మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ 29ఏళ్లుగా మందకృష్ణమాదిగ నేతృత్వంలో ఎస్సీ వర్గీకరణ కోసం రాజీలేని పోరాటం చేస్తున్నామన్నారు.ఈ తరుణంలో మాదిగ, మాదిగ ఉపకులాలను ఏకంచేసి ప్రజా ఉద్యమాన్ని ఉవ్వెత్తున రగిలించి ఇంతటి సుదీర్ఘమైన దండోర ఉద్యమానికి న్యాయమైన ముగింపును సాధించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాజ్యాంగ ఫలాలుగా అందుతున్న ఎస్సీ రిజర్వేషన్లు ఎస్సీలో ఉన్న అన్ని కులాలకు జనాభా ప్రతిపాదికన లభించాలి అనేదే దండోరా ఉద్యమం ఆశయమని చెప్పారు. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ లేకపోవడం వలన మాదిగ, ఉపకులాల వారు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఉద్యమం చివరి ఘట్టానికి చేరుకుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బుర్ర బిక్షపతి, ఎమ్మెస్ పి జిల్లా కన్వీనర్ గంగారపు శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ గద్దల సుకుమార్, ఎమ్మెస్ పి మండల్ ఇన్చార్జి పోలిశెట్టి ప్రతాప్, చింత శ్రీనివాస్ గౌడ్, ఎంపీటీసీలు రొండి రాజు యాదవ్,బొడ్డు శోభా సోమయ్య, బొడ్డు వాసుదేవ్,నిమ్మ సుదర్శన్ రెడ్డి, వక్కల రవి, తోకల రాజేందర్ రెడ్డి, బొడ్డు ప్రదీప్ కుమార్, చాడ కుమార్, రేమిడి మహేందర్ రెడ్డి, కొలిపాక రమేష్,బొడ్డు ఆల్బర్ట్, కొలిపోక మల్లిక్, మంద సుగుణయ్య, కొట్టే చార్లీ, బొల్లం సాంబరాజు, చిట్యాల కుమార్, పొడిశెట్టి సురేందర్, కొట్టే కళ్యాణ్, చిలక రాజు, సోంపల్లి అన్వేష్, గంగారావు వినీత్, మాచర్ల బాబు, కనకం శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

'కళ్యాణ లక్ష్మి' పేదింటి ఆడబిడ్డలకు గొప్పవరం : ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య



నవతెలంగాణ-కాజీపేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి పథకం పేదింటి ఆడపిల్లలకు గొప్ప వరమని స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు తాటికొండ రాజయ్య అన్నారు. 46వ డివిజన్ పరిధిలోని రాంపూర్‌లో లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక కార్పొరేటర్ మునిగాల సరోజన కరుణాకర్ అధ్యక్షతన బుధవారం నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య హాజరై చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మిగొప్ప వరమని, ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఆడపిల్లల తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బంది పడవద్దు అనే ఉద్దేశంతో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. రాంపూర్‌గ్రామాన్ని ప్రగతి పథంలో నిలబెడతానన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌస్‌ఫెడ్ డైరెక్టర్ తక్కలపల్లి రాంగోపాల్‌రావు, జిల్లా నాయకులు విజయరావు, వీఆర్ఏ వెంకటేష్, గ్రామశాఖ అధ్యక్షుడు మరగొని రవి, ప్రధాన కార్యదర్శి బండి రవి,దేవేందర్ రావు, కడారి కుమార్,మాధవరావు, కోతి యాదగిరి, సంద్రా కుమార్,పిట్టల రమేష్, మునిగాల యాకోబు, చెన్నూరు రవి ,మాదాసి రమేష్ ,తొట్టె రాజు, సంద్ర మహేందర్, శ్రీను, శ్రీనివాస్ ,డేనియల్, దేవయ్య , వెంకటయ్య, సునిల్,రమా,కవిత,లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

సొసైటీలకు డబ్బు చెల్లింపుకు అనుమతి ఇప్పిస్తా : మంత్రి హరీష్‌రావు



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ నగరంలోని కాకతీయ , ఏకశిల జర్నలిస్ట్ హౌసింగ్ కోఆపరేటివ్ సొసైటీలకు 2009లో ప్రభుత్వం కేటాయించిన భూములకు డబ్బులు చెల్లించేందుకు రెవెన్యూ సెక్రెటరీ నవీన్ మిట్టల్ తో అనుమతి ఇప్పించి భూములను సొసైటీలకు అప్పగించేందుకు సహకరిస్తానని రాష్ట్ర ఆర్థిక వైద్యఆరోగ్య శాఖ మంత్రి టి హరీష్‌రావు చెప్పారు. బుధవారం వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం పరిశీలించిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ముందు కాకతీయ జర్నలిస్ట్ హౌసింగ్ కోపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు ఎం.రాజేంద్రప్రసాద్, ఏకశిలా జర్నలిస్టు హౌసింగ్ కోపరేటివ్ సొసైటీ కార్యదర్శి బిఆర్.లెనిన్, అడ్వైజర్ కి అనిల్‌కుమార్ మంత్రికి వినతి పత్రాలు సమర్పించారు.

ప్రభుత్వం కేటాయించిన భూమికి డబ్బు చెల్లించేందుకు ప్రభుత్వ అనుమతి కోసం 13 సంవత్సరాలుగా జర్నలిస్టులు ఎదురుచూ స్తున్నారని, ఫైలు రెవెన్యూ సెక్రటరీ నవీన్‌మిట్టల్ వద్ద పెండింగ్ ఉందని సొసైటీ బాధ్యులు వివరించారు. ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ మంత్రికి సొసైటీలసమస్యను వివరించారు. మంత్రిసొసైటీల సమస్య పరిష్కరించాలని రెవెన్యూ సెక్రెటరీ వాట్సాప్ లో పంపించారు.

హక్కుల కోసం ఉద్యమిద్దాం



నవతెలంగాణ-హన్మకొండ

ఎన్పీడీసీఎల్‌లోని ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల అపరిష్కృత సమస్యల సాధనకోసం ఉద్యోగులందరూ సంఘటితంగా ఉద్యమిం చాలని ఎన్పీడీసీఎల్ కంపెనీ సెక్రటరీ దానయ్య పిలుపునిచ్చారు. బుధవారం తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లా యిస్ అసోసియేషన్ హనుమకొండ టౌన్ డివిజన్ ప్రెసిడెంట్ జడలరవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కంపెనీ సెక్రటరీ బి.దానయ్య ఏడిఈ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఎస్సీ,ఎస్టీ విద్యుత్ ఉద్యోగస్తుల సమస్యల పరిష్కారం కోసం అసోసియేషన్ చిత్తశుద్ధితో పనిచేస్తుందని మా దష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించడంలో మా అసోసియేషన్ ముందున్న విషయం అందరికీ విదితమేనన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ఉపాధ్యక్షులు రౌతు రమేష్ కుమార్, కంపెనీ ఆర్గనైజింగ్ సెక్రటరీ తౌర్యా, హనుమకొండ సర్కిల్ ప్రెసిడెంట్ ఎస్.కుమారస్వా మి, వైస్ ప్రెసిడెంట్లు కే.బాబు, ఆర్.చలపతి, సెక్రెటరీ వి.కృష్ణ, వరంగల్‌సర్కిల్ ప్రెసిడెంట్‌రాజయ్య, సీనియర్‌నాయకులు డి.సుధాకర్ జేపీ వో, విజయరాజు, వెంకటస్వామి, యాదగిరి, రాజు తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుల బీమా పథకం గడువు పెంచాలి



నవతెలంగాణ-నల్లబెల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికుల బీమా పథకం గడువును పొడగించాలని మోకు దెబ్బ రాష్ట్ర కార్యదర్శి అనంతుల రమేష్‌గౌడ్ అన్నారు. మండలంలోని లెంకాలపల్లిలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవం శ్రీ కంఠమహేశ్వరస్వామి, రేణుక ఎల్లమ్మతల్లి, వనం మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో మోకు దెబ్బ రాష్ట్ర కార్యదర్శి అనంతుల రమేష్ గౌడ్, మండల అధ్యక్షుడు పెరమండ్ల రాజకుమార్ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, కంఠమహేశ్వరస్వామి ఉత్సవాలు నిర్వహించుకోవడానికి విగ్రహాలను అందించిన విగ్రహ దాతలు అయిన ఏరుకొండ మంజుల సదయ్య గౌడ్, మమత మునీశ్వర్‌గౌడ్‌లను శాలువాలతో సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన గౌడ భీమా పథకం గడువు తేదీని పొడిగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దాతలు గన్నబోయిన కవిత చేరాలు గౌడ్, దేశితనేని హైమ సదానందం, సంఘం అధ్యక్షుడు పబ్బు రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షుడు నాతి రాజు గౌడ్, గౌడ సంఘం కులస్తులు, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు ఉద్యమబంధు ప్రకటించాలి



నవతెలంగాణ-నల్లబెల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యమకారులకు ఉద్యమబంధు ప్రకటించాలని తెలంగాణ ఉద్యమ పోరు బిడ్డల ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు ఆకుల సాంబారావు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం మలిదశ తెలంగాణ ఉద్యమంలో భాగంగా దాదాపుఆరేళ్లపాటు అవిశ్రాంత పోరాటం చేసిన తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవడానికి ఉద్యమబంధు పథకాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రం సిద్ధించే వరకుఉద్యమాన్ని బలోపేతం చేయుటలో నిర్విరామంగా కృషి చేసిన ఎందరో అమరవీరులు నేలకొరిగారని, మరెందరో ఆత్మహత్యలకు ప్రయత్నించి అవిటి వారిగా మారారని ఆవేదన వ్యక్తం చేశారు. సహాయనిరాకరణ ఉద్యమం ఇంకా అనేక ఉద్యమ కార్యక్రమాలకు నాయకత్వం వహించిన ఉద్యమకారులు కేసులపాలై జైళ్లలో మగ్గుతున్నారని సాధించుకున్న తెలంగాణలో నాటి ఉద్యమకారుల పరిస్థితి చాలా దయనీయస్థితిలో ఉందని ఇంతటి త్యాగధనులను గుర్తించి ప్రశంస పత్రాలతో పాటు ఆర్థికంగా ఆదుకోవాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ఉందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు అణగారిన వర్గాల ఐక్యవేదిక వ్యవస్థాపకులు పరికి కోర్నెల్, తెలంగాణ విద్యావంతుల జిల్లా కార్యదర్శి భట్టు సాంబయ్య తదితర ఉద్యమకారులు పాల్గొన్నారు.

నిర్వాహకుల నిర్లక్ష్యంతోనే రైతులకు అవస్థలు



నవతెలంగాణ-రాయపర్తి

మండలంలోని తిర్మలాయపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిర్వాహకుల నిర్లక్ష్యంతోనే రైతులు అవస్థలు పడుతున్నారని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ లకావత్ డాక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం ఐకెపి కేంద్రాన్ని సందర్శించిన ఆయన రైతులతో మాట్లాడి వారి ఇబ్బందుల గురించి అడిగ కొంక శ్రీనివాస్, కేతిరెడ్డి వేణు, వశపాక ఎల్లయ్యకు చెందిన 661 బస్తాల వరి ధాన్యాన్ని రైస్ మిల్లులో విక్రయించకుండా ఐకెపి కేంద్రం నిర్వాహకులు ఇబ్బంది పెడుతున్నారని వారిబాధను వెలబుచ్చుకున్నారు. అనంతరం విలేకరులతో లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సరైన తేమశాతం నాణ్యత కలిగిన వరి ధాన్యాన్ని మిల్లర్లు కొనుగోలు చేయకుండా ఇబ్బంది పెట్టడం శోచనీయం అన్నారు. దీని వెనకాల ఐకెపి నిర్వాహకులు హస్తం తప్పక ఉందని స్పష్టంచేశారు.ఐకెపి కేంద్రంలో నిర్వాహకులు లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం మొలకొచ్చిన వడ్లను సైతం కొనుగోలు చేస్తామని హామీ ఇస్తుంటే ఇక్కడ సరైనవడ్లను కూడా కొనుగోలు చేయకుండా అనేక కారణాలు చెప్పడం హేయమైన చర్య అన్నారు. ఇప్పటికైనా అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలపై దృష్టిసారించాలని ధాన్యం పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలన్నారు. ఆయనతోపాటు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్, మోరిపిరాల మాజీ సర్పంచ్ వెంకన్న, బిసి సెల్ మండల అధ్యక్షుడు మచ్చ కుమార్, రత్నాకర్ రెడ్డి, మహేందర్, యాకుబ్ తదితరులు ఉన్నారు.

ఫీజుల దోపిడీని అరికట్టాలి : ఏఐఎస్ఎఫ్



నవతెలంగాణ-సుబేదారి

కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో హన్మకొండ కలెక్టర్ కార్యాలయం ఏవోకు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఏఐఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా సహాయ కార్యదర్శి కాసరబోయిన రవితేజ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్పొరేట్, ప్రైవేటు, విద్యాసంస్థల్లో ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తూ అధిక ఫీజులు వసూలుచేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను దోపిడికి గురి చేస్తున్నారని తక్షణమే ఇలాంటి చర్యలు చేపడుతున్న కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థల పైన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా సహాయ కార్యదర్శి కాసరబోయిన రవితేజ డిమాండ్ చేశారు ముఖ్యంగా కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలలో నియంత్రణ చట్టాన్ని అమలు చేయకుండా ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నారని వారు అన్నారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థల పైన చర్యలు తీసుకుని యెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుల వేల్పుల చరణ్, కుశాల్, అనిల్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయి ప్రతిష్టలో పాల్గొన్న మంత్రి ఎర్రబెల్లి



నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని మొండ్రాయి గ్రామంలో నిర్వహిస్తున్న బొడ్రాయి ప్రతిష్ట వేడుకల్లో పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బుధవారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందని ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ఇంకా కొన్ని నిధులు కేటాయించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల కో-ఆర్డినేటర్ వెంకటేశ్వరరావు, స్థానిక సర్పంచ్ పెరుమాండ్ల ఊర్మిళ సోమయ్య, బీసీ నాయకులు రమేష్ గౌడ్, గాంధీ నాయక్, గనుగంటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం



నవతెలంగాణ-చిన్నగూడూరు

పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని బీఆర్ఎస్ మండల నాయకులు మూల మురళీధర్ రెడ్డి, ఎంపీటీసీ చెక్కల మమత శ్రీను అన్నారు. బుధవారం మండలంలోని గుండంరాజుపల్లి గ్రామంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య పనులను చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు ఇంటి ఆవరణ పరిశుభ్రతతో ఉంచుకుంటేనే మనమందరం ఆరోగ్యంగా ఉంటామని సూచించారు. ఇంట్లో నీటి నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. ఆరోగ్యవంతమైన కుటుంబాల కోసం తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గంగన్న, శ్రీను, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, సత్యహరి, యాకన్న, సురేష్, కిరణ్ గ్రామస్తులు పాల్గొన్నారు.



సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్లు : ఎమ్మెల్యే

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్ళు లాగా పని చేస్తున్నాయని, తెలంగాణ అభివృద్ధికి సీఎం కేసీఆర్ నిరంతరం శ్రమిస్తున్నారని ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ అన్నారు. బుధవారం మహబూబాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జూన్ 2 నుండి 22 వరకు నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని నియోజకవర్గ ప్రజా ప్రతినిధులతో నిర్వహించిన సన్నాక సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా 21రోజుల పాటు నిర్వహించనున్న కార్యక్రమాలను ప్రజా ప్రతినిధులతో చర్చించారు. తెలంగాణలో గడిచిన 9ఏళ్లలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం మనకళ్ళ ముందు కనిపిస్తుందని తెలిపారు.సంక్షేమ రంగంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. ఇప్పటి వరకు జరిగిన ప్రతీ అభివృద్ధి పనిని, అందిన ప్రతీ సంక్షేమ పథకాన్ని ప్రజలకు వివరించాలని సూచించారు. అన్ని వర్గాల ప్రజలను భాగస్వాములను చేస్తూ తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాలను విజయవంతం చేయాలనీ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, ఎంపిపిలు, జెడ్పిటిసిలు, పిఏసిఎస్ చైర్మన్‌లు, ఏఎంసి ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక



నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని కడగుట్ట తండ గ్రామపంచాయతీకి చెందిన బీఆర్ఎస్ రైతు సమన్వయ కమిటీ సభ్యుడు భూక్య వీరన్న నాయక్‌ను బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా నాయకులు నూనెముంతల సోమ నరసయ్య కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు రవీందర్, పాలకుర్తి యూత్ అధ్యక్షులు రాజేష్ నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు రాహుల్ నాయక్, నాయకులు రవీందర్, యాకూబ్ హుస్సేన్, రవి పాల్గొన్నారు.

తెలంగాణ ఆకాంక్షల దీక్షా దివస్ జయప్రదం చేయండి

సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి వీరన్న



నవతెలంగాణ-తొర్రూరు

ఎన్నో పోరాటాల తర్వాత అనేకమంది ప్రాణ త్యాగాలతో ఏర్పడిన భౌగోళిక తెలంగాణలో ఆశించిన ఆకాంక్షలు నెరవేరలేదని దీనిపై జూన్ 2 నుండి 12 వరకు మండల, డివిజన్,జిల్లా కేంద్రాలలో దీక్ష దివస్ జరపాలని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కమిటీ విడుదల చేసిన కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఇచ్చిన హామీలు ఏవి నెరవేరలేదని, కేసీఆర్ కుటుంబం మాత్రమే లబ్ది పొందుతుందని ఆయన అన్నారు. ఇంటికో ఉద్యోగం ఇవ్వలేదని, రైతు రుణమాఫీ అమలు కాలేదని, పోడు భూములకు పట్టాలు ఇవ్వలేదని, నిరుద్యోగ భృతి అందటం లేదని, రేషన్ కార్డుల పంపిణీ అటుకెక్కిందని, అర్హులైన వారందరికీ పెన్షన్స్ అందటం లేదని, అర్హులందరికీ ఇళ్ల నిర్మాణం పూర్తి కాలేదని తదితర డిమాండ్లను పరిష్కరించటంలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వం ఉత్సవాలు జరపటానికి అర్హత లేదని అన్నారు. 1100 మంది నిరుద్యోగ యువత ఆత్మబలిదానాలను చేసిందని వారి త్యాగాల పునాదులపై ఏర్పడిన నూతన రాష్ట్రంలో కనీస ప్రజాస్వామిక వాతావరణం కరువైందన్నారు. వీటి పైన సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కమిటీ దశల వారీ ఆందోళనకు పిలుపు నిచ్చిందని తెలిపారు.అందులో భాగంగా తెలంగాణరాష్ట్రం ఏర్పడిన జూన్ 2 నుండి మండల, డివిజన్, జిల్లా కేంద్రాలలో దీక్షలు, ప్రదర్శనలు, ధర్నాలు, రాస్తారోకోలు, నిరసన తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజల పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఆత్మీయ సమ్మేళనాల పేరుతో ప్రజలను మభ్యపరచడానికి బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న ఎత్తుగడలను అర్థం చేసుకొని ప్రజలు ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కే.రాజశ్వర్‌రెడ్డి, బండపల్లి వెంకటేశ్వర్లు, చింత నవీన్, జక్కుల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ ఆధ్వర్యంలో జీలుగుల పంపిణీ



నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలోని సొసైటీ ఆవరణలో జీలుగులు, జనుములు బుధవారం సొసైటీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మూల మధుకర్ రెడ్డి మాట్లాడుతూ జీలుగులు 30 కేజీ బ్యాగ్ ధర 2407.50 ఉండగా సబ్సిడీ పోను 842.70, జనుములు 40 కేజీ బ్యాగ్ ధర 3500 ఉండగా సబ్సిడీ పోను ధర 1224.80 అందజేస్తున్నారని, మండల రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఈఓ గుగులోత్ సురేష్, సొసైటీ డైరెక్టర్లు చేరుకుపల్లి నాగమణి, నద్దునూరి యశోద, వేల్పుల శ్రీనివాస్, జూల కంటి సీతారాంరెడ్డి, రైతులు పుట్టగుంట సత్తిబాబు, చేరుకుపల్లి నర్సయ్య, నద్దు నూరి లింగయ్య, కేస బిక్షం, చల్లగుండ్ల వెంకటనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

బ్లాక్ ఫిలిం పెట్టుకుంటే కఠిన చర్యలు : ఎస్సై సతీష్



నవతెలంగాణ-తొర్రూరు

కారు లోపలివారు బయటకు కనపడకుండా వాహనాలుకి బ్లాక్ ఫిలిం అమరుస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై గండ్రాతి సతీష్ హెచ్చరించారు. బుధవారం తొరూరు బస్టాండ్ సెంటర్లో ప్రత్యేకత తనిఖీలు నిర్వహించారు. పలు కార్లను నిలిపి బ్లాక్ ఫిలిం తొలగించారు.సుప్రీంకోర్ట్ మార్గ దర్శకాల ప్రకారం ఎవరు కూడా తమ వాహనాలకి బ్లాక్ ఫిలిం ఉపయోగించరాదని ఆయన తెలిపారు. వాహనాలకి బ్లాక్ ఫిల్మ్ వేసుకొని కొందరు వ్యక్తులు అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలకి పాల్పడుతుండటంతో స్పెషల్ డ్రైవ్ ద్వారా బ్లాక్ ఫిల్మ్ వేసుకొని తిరుగుతున్న వాహనాలను తనిఖీ చేసి బ్లాక్ ఫిలిం తొలగించి జరిమానా విధిస్తున్నామన్నారు.

పొగాకు ఉత్పత్తులను వాడడం ఆరోగ్యానికి హానికరం

మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మీరజ్



నవతెలంగాణ-తొర్రూరు

పొగాకు ఉత్పత్తులను వాడడం ఆరోగ్యానికి హానికరమని అలాంటి వాటికి దూరంగా ఉండాలని తొర్రూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మీరజ్ అన్నారు. బుధవారం ప్రపంచ నో టొబాకో డే సందర్భంగా తొర్రూరులో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులు వాడటం వలన చిగురు వాపులు, ఊపిరితిత్తుల క్యాన్సర్, నోటి క్యాన్సర్, ఆయాసం, రక్తపోటు, పక్షవాతం, కంటి జబ్బులు, వ్యాధి నిరోధకశక్తి తగ్గి పోవటం, ఏకాగ్రత కోల్పోవటం వంటి సమస్యలు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మిరాజ్, డాక్టర్ నిరంజన్, డాక్టర్ ప్రియాంక, సిహెచ్ఓ రుద్రపతీ విజయకుమార్, డీపీఎంఓ వనాకర్‌రెడ్డి, భైరీ సుధాకర్, స్టాఫ్ నర్స్ శ్రీదేవి, సూపర్ వైజర్‌లు అనంతలక్ష్మి, మంగ్యా, టిబి సూపర్వైజర్ సందీప్, ఎన్‌సిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏకలవ్య గురుకులాలకు పెరిగిన ఆదరణ : మంత్రి సత్యవతి



నవతెలంగాణ-మహబూబాబాద్

ఏకలవ్య గురుకులవిద్యాలయాల చేరడానికి విద్యార్థులు ఉత్సాహం చూపుతున్నారని ఆదరణ పెరిగిందని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. ప్రవేశ పరీక్ష 2023-24 ఫలితాలను బుధవారం మహబూబాబాద్ క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర గిరిజన, స్త్రీ-శిశు సంక్షేమ శాఖలమంత్రి సత్యవతి రాథోడ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ ప్రవేశ పరీక్షకు 8383 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 7252 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షకు హాజరయ్యారు అన్నారు. వీరిలో మొదటి విడతలో 1347 మంది విద్యార్థులు మోటా అడ్మిషన్ గైడ్ లైన్స్ ప్రకారం 23 గురుకులాల్లో సీట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. సీట్లు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.విద్యార్థుల జూన్ 1 నుండి 10వ తేదీలోపు వారికి కేటాయించిన పాఠశాలలో చేరాలని అన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో గురుకులాల సంఖ్య పెరిగింది అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించబోతున్నామని తెలిపారు. జూన్ 24 నుండి 4 లక్షల ఎకరాలకు పోడు పట్టాలు అందజేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. మహబూబాబాద్ జిల్లాకు చెందిన కిరణ్ స్టేట్ ఫస్ట్ ర్యాంక్, హలవత్ ఉమేష్ స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించినట్లు తెలిపారు. ఆన్లైన్ ద్వారా 9వ తరగతి నుండి 12వ తరగతి వరకు ఐఐటీ కోచింగ్ అందిస్తున్నాము అన్నారు. విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేసిన అధికారులను ఉపాధ్యాయులను, సిబ్బందిని మంత్రి అభినందిస్తూ ఇదే స్ఫూర్తిని కొనసాగించాలంటూ వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య విద్యాలయాల ఓఎస్‌డి స్వర్ణలత, డిప్యూటీ సెక్రటరీ చంద్రశేఖర్, ఆర్‌సిఓ రాజ్యలక్ష్మి, అకాడమిక్ ఓఎస్డి శ్రీనివాస్, మహబూబాబాద్ జిల్లా ఏకలవ్య విద్యాలయాల ప్రిన్సిపల్స్ తదితరులు పాల్గొన్నారు.

రజకులను ప్రభుత్వం ఆదుకోవాలి : పైళ్ళ ఆశయ్య



నవతెలంగాణ-జనగామ

రజక వృత్తిదారులకు ప్రభుత్వం 5 లక్షల రూపాయల ఆర్థిక సహకారం అందించి వారిని ఆదుకోవాలని రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జిల్లా కేంద్రంలోని లయన్స్ క్లబ్ హాల్లో రజక వృత్తి దారుల సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు మైలారం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేతి వృత్తిదారులందరికీ ఆర్థిక చేయుత ప్రకటించడాన్ని స్వాగతించారు. రజక వృతిదారులఅందరికీ కూడా ఆర్థిక సహకారం అందించి బలోపేతం చేయాలని కోరారు. ఐదు వృతి కులాల వారికి నియోజకవర్గానికి కేవలం 1200-1500 మందికి మాత్రమే ఇస్తామనే విధంగా మీడియాలో వార్తలు వస్తున్నాయని, ప్రభుత్వం వెంటనే పునరా ఆలోచించి ఆర్థికంగా అత్యంత వెనుకబడిన అందరికీ ఆర్థిక సహకారం అందించే విధంగా విధి విధానాలు ఉండాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అందించనున్న ఆర్థిక సహకారం 1లక్ష నుంచి 5 లక్షల రూపాయలకు పెంచే విధంగా ప్రభుత్వం విధివిధానాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. విద్యుత్ ప్రమాదాలు పెరుగుతున్నందున నాసరికం వైరింగ్ ద్వారా అనేక చోట్లలో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వీటిని అరికట్టడానికి వృత్తిదారులకు ప్రత్యేక బీమా పథకం ఏర్పాటు చేసి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదునూరి మదారు, జిల్లా గౌరవాధ్యక్షులు కొలిపాక నర్సింహ, జనగామ పట్టణ అధ్యక్షులు ఉల్లెంగుల వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు భూమ రంగన్న, ఎదునురి గట్టేశం,జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల సమ్మయ్య,జిల్లా సహాయ కార్యదర్శి సాంబరాజు దుర్గాప్రసాద్, రఘునాథపల్లి మండల నాయకులు మరి కుక్కల సారయ్య, మేడిపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆత్మరక్షణకు కరాటే శిక్షణ అవసరం : డీసీపీ



నవతెలంగాణ-జనగామ

ప్రస్తుతకాలంలో స్వీయ రక్షణకై ప్రతి ఒక్కరు శిక్షణ పొంది ఉండాలని, ముఖ్యంగా అమ్మాయిలకు ఇది అవసరమని జనగామ డీసీపీ సీతారాం అన్నారు. జిల్లా కేంద్రంలో వేద కరాటే అకాడమీ ప్రారంభ సమావేశం వేద అకాడమీ వ్యవస్థాపకులు త్రివిక్రమ రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన డీసీపీ సీతారాం మాట్లాడుతూ కరాటే శిక్షణవళ్ళ శారీరక ధృఢత్వం, మానసిక వికాసం కొరకు యోగ, మెడిటేషన్‌లు అవసరమని ఇవన్నీ నేర్పడడం కొరకు అకాడమీ ప్రారంభించడం అభినందనీయమన్నారు. కరాటే నేర్చుకోవడం వల్ల క్రమ శిక్షణ అలవడుతుందని, ఈ అకాడమీలో అమ్మాయిలు ఎక్కువగా సంఖ్యలో ఉన్నారని, ఇది అమ్మాయిలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ఆత్మరక్షణ కొరకు ప్రతీ అమ్మాయి తర్ఫీదు పొందాలన్నారు.వేద అకాడమీ వ్యవస్థాపకులు త్రివిక్రమరావు మాట్లాడుతూ ఉత్తమమైన పౌరులను తయారు చేయడం అకాడమీ ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్‌లు చంద్రశేఖర్, రవి, సమ్మయ్య వేణుమాధవ్, చంద్రశేఖర్ రావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి



నవతెలంగాణ-లింగాలఘనపురం

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలం నెల్లుట్ల గ్రామంలోని ఆర్టీసీ కాలనీలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నెల్లుట్ల గ్రామానికి చెందిన తాండ్ర శ్రీకాంత్ (28) డ్రైవర్ అను అతను ఆర్టీసీ కాలనీలో తన అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు. ఉదయం చనిపోయినట్లు తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రవీణ్ తెలిపారు.

దాడి చేసిన వ్యక్తి అరెస్ట్



నవతెలంగాణ-తొర్రూరు

చెన్నారావుపేట మండలానికి చెందిన మాలోతు స్వామి నాయక్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై గండ్రాతి సతీష్ తెలిపారు. ఈనెల 28న తొర్రూర్ బస్టాండ్ ఆవరణలో ఆస్తి ఇవ్వలేదన్న కారణంతో తన తండ్రి మాలోతు రాములు పై దాడి చేసినట్లు తెలిపారు. దానికి ఉపయోగించిన కత్తి, బండిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ సతీష్ తెలిపారు.

వాహనం ఢీకొని వ్యక్తి మృతి



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోనిమాటేడు గ్రామానికి చెందిన కనుకుంట్ల రవీందర్ (28) అనే వ్యక్తి బొలెరో వాహనం ఢీకొని మృతి చెందిన సంఘటన బుధవారం జరిగింది. మృతుడికి భార్య సంధ్య, తల్లి విజయ, కొడుకు, కూతురు ఉన్నారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ రాంజీ నాయక్ సంఘటన స్థలానికి చేరుకొని మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

ప్రమాదవశాత్తు ట్రాన్స్‌ఫార్మర్ తగిలి ఎద్దు మృతి



నవతెలంగాణ-గూడూరు

మండలంలోని తేజావత్ రాంసింగ్ తండ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న భూక్య యాకూబ్ అనే రైతు పాడి ఎద్దు బుధవారం తండ పక్కనే మేత కోసం వచ్చి ట్రాన్స్‌ఫార్మర్‌కు ప్రమాదవశాత్తు తగిలి మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి బానోతు భాస్కర్ నాయక్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ట్రాన్స్‌ఫార్మర్ తక్కువ ఎత్తులో ఉండడంతో ఎద్దు తగిలి మరణించిందని గతంలో ఎత్తు లేపాలని విద్యుత్ శాఖ అధికారులకు ఎంత చెప్పినా పట్టించకపోవడం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని, అధికారులు స్పందించి భూక్య యాకుబ్ అనే రైతుకు న్యాయం చేయాలని కోరారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో చెట్లు ధ్వంసం



నవతెలంగాణ-దంతాలపల్లి

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా ప్రతీ గ్రామానికి ఒక ప్రకృతి వనం ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేసి మొక్కలు నాటి వాటి బాధ్యత అధికారులు, ప్రజా ప్రతినిధులకు అప్పజెప్పింది.బుధవారం వారి నిర్లక్ష్యం కారణంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మండలంలోని ప్రకృతి వనంలోని మొక్కలన్నీ ధ్వంసమైన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ సంఘటనకు బాధ్యత ఎవరిదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రకృతి వనంలోని మొక్కలను కాపాడి గ్రామ ప్రజలకు ఉపయోగపడే విధంగా చూడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

సంస్కృతి ప్రతిబింబించేలా దశాబ్ది ఉత్సవాలు

మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా దశాబ్ది ఉత్సవాలు నిర్వహించాలని మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు పురస్కరించుకుని అన్ని శాఖల అధికారులతో నియోజక వర్గ స్థాయి సన్నాహక సమావేశం ఆర్డీఓ క్రిష్ణవేణి అధ్యక్షతన బుధవారం జరిగింది. జూన్2 నుంచి 22వరకు జరిగే ఈ ఉత్సవాల ఏర్పాటు విషయమై పలు సూచనలు, సలహాలు అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యుత్, వ్యవసాయ సంస్కరణలు వచ్చాయని, అన్ని రంగాల్లో సాధించిన ప్రగతిని చాటాలని, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలను విజయవంతం చేసే బాధ్యత ప్రతి ఒక్కరికీ ఉందని,ప్రజలను పెద్దఎత్తున భాగస్వామ్యం చేసి, ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకొని అధికారులు, ఉద్యోగులు పూర్తి స్థాయిలో భాగస్వామ్యమై విజయవంతం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో జీతాలు ఇవ్వడమే కాకుండా 73 శాతం పిఆర్‌సి ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పూల్‌సింగ్, డిప్యూటీ డీఎంహెచ్ఓ సుధీర్ కుమార్, ఆర్ఐలు రవీందర్, ఏపీఎం కవిత, రమేష్, అన్ని శాఖల నియోజకవర్గ స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ఏమీ సాధించారని దశాబ్ది ఉత్సవాలు

కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-బయ్యారం

సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఏమి అభివృద్ధి సాధించారని దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారని టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో ఏ ఒక్క వర్గం అయినా సంతోషంగా ఉందా..? దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తారా..? అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చకుండా కెసిఆర్ పాలనపై, అవినీతి పై ప్రజల దృష్టి పడకుండా ఉండేందుకే ఈ జిమ్మిక్కులని ఆరోపించారు. ఇటీవలే కురిసిన అకాల వర్షాలకు ఎంతో మంది రైతులు నష్టపోయారని, నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం ప్రకటించి రెండు నెలలు కావస్తున్న ఇప్పటికి రైతుల ఏకౌంట్లలో డబ్బులు పడలేదని, రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకి 1వ తేదీన జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని, అయినా ప్రజల సొమ్ము దుర్వినియోగం చేస్తూ రాష్ట్రంలో కోట్ల రూపాయలతో దశాబ్ది ఉత్సవాల నిర్వహించడం ఎందుకని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబం, మంత్రులు, అధికార పార్టీ ఎమ్మెల్యేలు తప్ప ఎవరు బాగుపడలేదని, ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలన్నీ ఎందుకు నెరవేర్చలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, నిరుద్యోగ భృతి, దళితులకి మూడు ఎకరాల భూమి, రుణమాఫీ, ఉద్యోగుల భర్తీ ఏమైందని, చివరికి పరీక్షల లీక్ పేరుతో చదువుకున్న నిరుద్యోగుల భవిష్యత్తును నాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు కూడా ఆందోళన చేస్తున్నారని, కేసీఆర్ పాలనలో ఏ వర్గం సంతోషంగా ఉందో చెప్పాలని, దశాబ్ద ఉత్సవాలు ఏం సాధించినందుకో చెప్పాలని శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు.

బ్రిజ్ భూషణ్‌ను అరెస్ట్ చేయాలి : పీడీఎస్‌యూ



నవతెలంగాణ-గార్ల

మహిళా మల్లయోధులపై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపి బ్రిజ్ భూషణ్ తక్షణమే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ మండల కార్యదర్శి యం.మహేష్ కుమార్ డిమాండ్ చేశారు. మండలంలోని మద్దివంచ గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ మహిళా రేజర్లు తమపై లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ పై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ గత ఐదు నెలలుగా శాంతియుతంగా ఆందోళన చేస్తున్న మోడి ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్య వైఖరిని అవలంభిస్తుందని మండిపడ్డారు. దేశ, విదేశాలలో మహిళా రెజ్లర్లు జాతీయ, అంతర్జాతీయ పోటీలలో పాల్గొని ఎన్నో పతకాలను సాధించి భారతదేశానికి కీర్తి ప్రతిష్టలను సంపాదించి పెట్టిన వారిపై మోడి సర్కారుకు చిత్తశుద్ధి లేదని విమర్శించారు.ఐదు నెలలుగా ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేస్తున్న రేజ్లర్లపై మోడీ ప్రభుత్వం అత్యంత దుర్మార్గంగా దాడి చేయడం సరికాదన్నారు. దేశ వ్యాప్తంగా న్యాయం కోసం పోరాడుతున్న మహిళా మల్లయోధులకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో మండల నాయకులు పవన్, ప్రసాద్, యం.సతీష్, డి.సతీష్ తదితరులు పాల్గొన్నారు.



ఐద్వా ఆధ్వర్యంలో కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన

నవతెలంగాణ-బయ్యారం

మండల అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో ఐద్వా మండల కార్యదర్శి కడారి విజయ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. మల్లయోధుల పై లైంగిక వేధింపులకు గురవుతున్న సందర్భంలో నల్ల రిబ్బన్లు కళ్లకు గంతలు కట్టుకొని ఆదారుణాలు చూడలేమని నిరసన వ్యక్తం చేశారు. బ్రిడ్జి చరణ్‌సింగ్‌ని తక్షణమే అరెస్టు చేయాలని మల్ల యోధులకు న్యాయం జరగాలని ఐద్వా నాయకురాళ్లు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు కందునూరి కవిత మాట్లాడుతూ గత రెండు నెలల నుంచి జరుగుతున్న ఢిల్లీ జంతర్ మంతర్ సెంటర్‌లో రెజ్లర్లను కాపాడాలని వారి మీద జరుగుతున్న దాడులను ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నీడికొండ బుజ్జమ్మ, నిడికొండ సైదమ్మ, సిరిగిరి వీరమ్మ, కీర్తన పద్మక్క, సిరిగిరి మనమ్మ, గంజాయి అలివేలు, గంజాయి కళ్యాణి, గంజాయి మాధవి, కుమారి, ఎన్.సత్యవతి, నిదికొండ వెంకటమ్మ, సిరిగిరి లక్ష్మి, సిరిగిరి ద్వారక, ఎస్.తిరుపతమ్మ, గంజాయి బుల్లమ్మ పాల్గొన్నారు.

ఘనంగా తాతా మధు జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-బయ్యారం

బీఆర్ఎస్‌ఖమ్మం జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాత మధు జన్మదిన వేడుకలను బుధవారం మండలంలోని గంధంపల్లి కొత్తపేట గ్రామంలో బీఆర్ఎస్ మండలం అధ్యక్షులు, వైస్ ఎంపీపీ తాత గణేష్ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుక నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తపేట సర్పంచ్ ఇర్పా మమత-రాజేష్, మండలం పిఏసిఎస్ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, జిల్లా ఆత్మ కమిటీ సభ్యులు ఏనుగులు ఐలయ్య, యూత్ అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్, ఉపాధ్యక్షులు, మండల ప్రచార కార్యదర్శి రేపాకుల వెంకన్న, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చెరుకుపల్లి రవి, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు ఇస్లావత్ వీరన్న, నాయకులు పుల్లయ్య, సురేష్, తొట్టి అనిల్, బాల కిషన్, నవీన్, ఉపేందర్, రామారావు, రఘుపతి, రాంబాబు, రంజిత్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

పీవైఎల్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

పీవైఎల్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు శివారపు శ్రీధర్ అన్నారు. బుధవారం పీవైఎల్ మహాసభల పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ బ్రహ్మణులతో పార్లమెంటు భవన్‌ను ప్రారంభం చేస్తూ రాష్ట్రపతిని దూరం పెట్టారని, బ్రహ్మణులదే ఆధిపత్యం ఉంటుందని అర్థం చేసుకోవచ్చని శివారపు శ్రీధర్ అన్నారు. ప్రజల ఓట్లతో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ, సంగ్ పరివార శక్తులు ప్రజల సొమ్ముతో స్థాపించిన సంస్థలను సంతల్లో సరుకులా కార్పొరేట్లకు అమ్మేస్తున్నారని, దేశసంపదను అమ్మేహక్కు ప్రభుత్వానికి, నరేంద్ర మోడీకి లేదని శ్రీధర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిలకర బాబు,సీట్ల సంజీవ, భూక్య బిచ్చు, భూక్య కిషన్, భూక్య బాలు, బానోత్ సీతారాం, బానోత్ నాగు, దూడ పాక కృష్ణ, రమేష్, మాన్సింగ్, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-బయ్యారం

రాష్ట్రంలో నిన్న మొన్న కురిసిన అకాల భారీ వర్షం వలన వరి, మొక్కజొన్న, కూరగాయలు, మామిడి తదితర పంటలు నష్టపోయి రైతాంగం దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు పెట్టినా ధాన్యం కాంటా పెట్టుటకు సిద్ధంగా ఉండి బస్తాలు లేక ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యం వలన రైతులు తీవ్రంగా నష్టపోవలసిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. పెట్టుబడులు పెట్టి శ్రమచేసి పంట చేతికందే సమయంలో అకాల వర్షం, ఈదురు గాలుల వలన పంటలు దెబ్బతిన్న రైతాంగం తమ బ్రతుకు తెరువు పోయిందని, తెచ్చిన అప్పులు తీరేది ఎప్పుడు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే అప్పులు ఇచ్చిన బ్యాంకు వాళ్లు, ప్రవేటు వాళ్లు అప్పులు వెంటనే కట్టమని ఒత్తిడి చేస్తూ జప్తు చేస్తామని బెదిరిస్తూ ఇండ్ల చుట్టూతిరుగుచున్నారని పేర్కొన్నారు. అప్పులు కట్టలేక పంటలు పాడైపోయి జీవనోపాధి లేక తమ జీవనమే ప్రశ్నార్ధకంగా మారి కొట్టుమిట్టాడుతున్న రైతాంగాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్షం వలన తడిసి పాడైపోయిన పంటలను సమగ్ర సర్వే నిర్వహించి, నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలని, పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని, పంట రుణాల మొత్తాన్ని మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. తడిసి రంగు మారిన ధాన్యాన్ని మొత్తం ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు.

సమ్మర్ క్యాంపు సద్వినియోగం చేసుకోవాలి

మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య

నవతెలంగాణ-తొర్రూరు

వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతిభావంతులైన క్రీడాకారులుగా ఎదగాలని తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. బుధవారం మధ్యాహ్నం మున్సిపల్ కేంద్రంలోని యతిరేజరావు స్మారక చిల్డ్రన్స్ పార్క్ గ్రౌండ్‌లో 1 మే నుండి బాల బాలికలకు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తొర్రూర్ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పలు క్రీడల్లో ఉచిత వేసవి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఈ శిబిరంలో పాల్గొనే క్రీడాకారులకు ప్రోత్సాహకంగా మున్సిపల్ శాఖ ద్వారా ప్రతీ ఒక్కరికి ఆట దుస్తులు, ఆట వస్తువులు, ఉదయం, సాయంత్రం వారికి స్నాక్స్ అందించడం జరుగుతుందని చైర్మన్ తెలిపారు. తొర్రూర్ ప్రాంతం రానున్న రోజుల్లో క్రీడలకు హబ్‌గా మారనుందని, మినీ స్టేడియం ఏర్పాటు కాబోతుందని, బాల్యంలోనే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకొని ప్రతిభావంతులైన క్రీడాకారులుగా ఎదగాలని, క్రీడలతో ఆరోగ్యం, భవిష్యత్తు ఉంటుందని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదవగళం, ఆడగలం, పాడగలం, ఏ పనినైనా చేయగలమని, ఆటలతో ధైర్య సాహసాలు స్నేహభావాలు పెంపొందుతాయని, సెల్ ఫోన్ లాంటి మహమ్మారి జోలికి వెళ్లకుండా,చెడు అలవాట్లకు ఆకర్షితులు కాకుండా ఉండాలంటూ సూచించారు.అనంతరం క్రీడాకారులకు ఆటదుస్తులు,షెటిల్ బ్యాట్మెంటన్ రాకెట్స్,వాలీబాల్స్,కోన్స్, స్కిప్పింగ్ రోప్, వాటర్ బాటిల్స్, హ్యాండ్ గ్రిప్స్‌లను చైర్మన్, వైస్ చైర్మన్ వార్డ్ కౌన్సిలర్ల చేతుల మీదుగా క్రీడాకారులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు, పేర్ల యమున జంపన్న, నరుకుటి గజానందు, మాధవి అనిల్, పిడి ప్రవీణ్ కుమార్ రెడ్డి, కోచ్‌లు బిక్షపతి, భాస్కర్, మురళీకృష్ణ, మధు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



సింహద్వారా ప్రతిష్టాపనలో ఎమ్మెల్యే



నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధి ఎస్సార్ నగర్ లో బుధవారం జరిగిన శ్రీఅభయాంజనేయ స్వామి దేవాలయ సింహద్వార ప్రతిష్టాపన కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ఆరూరి రమేష్ కు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులతో కలిసి ఆలయ ప్రధాన పూజారి రాచర్ల రాజు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య, రైతు సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ లలిత యాదవ్, దేవాలయ కమిటీ ప్రతినిధులు సుభాష్, కుమార్, అశోక్ స్టాలిన్, ప్రభాకర్ సతీష్ రాజవీరు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

చిన్నారిని ఆశీర్వదించిన జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి



నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామానికి చెందిన మీసేవ నిర్వాహకుడు మామిడి ప్రమోద్‌మాధవి ల కూతురు సాయిశ్రీ శారీఫంక్షన్ బుధవారం జరిగింది. ఈ వేడుకకు వరంగల్ జిల్లా జెడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి వేర్వేరుగా హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. వారి వెంట ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, నాయకులు గణేష్, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో నూతన ధ్వజస్తంభం ఏర్పాటు



నవతెలంగాణ-పరకాల

పట్టణంలోని శ్రీ భవాని కుంకుమేశ్వర ఆలయంలో బుధవారం ఆలయ అర్చకులు ,ఆలయ కమిటీ చైర్మన్ గందే వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితుల, అర్చకుల ఆధ్వర్యంలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాన్ని చేపట్టారు .అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ పరకాల డివిజన్ పరిధిలో శ్రీ భవానికుంకమేశ్వర ఆలయం అన్ని రంగాల్లో అభివద్ధి చెందేలా చూడాలని ఆలయ కమిటీని కోరారు. అదేవిధంగా ఎమ్మెల్యే వంతుగా ఆలయ అభివద్ధికి నిరంతరం పాటు పడతానని తెలిపారు .అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత- రామకష్ణ, స్థానిక వార్డు కౌన్సిలర్లు ,స్థానిక ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తమండలి సభ్యులు, దాతలు, తదితరులు పాల్గొన్నారు.

కార్మిక యుద్ధభేరి సభకు తరలిన కార్మికులు



నవతెలంగాణ-కాజీపేట

రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ అధ్యక్షతన హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియం ఆవరణలో నిర్వహించిన కార్మిక యుద్ధ బేరి సభకు హనుమకొండ జిల్లా జిపి యూనియన్ నాయకులు, ఆర్టిఏ జిల్లా కాటాపూర్ రాజు ఆధ్వర్యంలో కాజీపేట చౌరస్తా నుండి కార్మికులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కాటపురం రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల కొరకు అనేక సంక్షేమ పథకాల అమలు చేస్తుందని, పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ మే నెలను కార్మిక మాసంగా కార్మికుల సమస్యలను తెలుసుకుంటూ పరిష్కరిస్తున్నారని, కార్మిక యుద్ధభేరి సభకు ముఖ్యఅతిథిగా మంత్రి హరీష్ రావు హాజరవుతున్నారని కాజీపేట నుండి కార్మికుల అధిక సంఖ్యలో తరలి వెళ్లడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ సతీష్ రెడ్డి, బొట్టు రాజు, ధర్మసాగర్ రాజు, నరసయ్య రాము, బాలస్వామి, నందు, అనిల్, రాకేష్, దేవరాజు, రమేష్, పరమేష్, నాగరాజు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఐనవోలు పెంయిటర్స్ ....

ఐనవోలు : కొండపర్తి గ్రామం నేతాజీ పెయింటర్స్ యూనియన్ అధ్యక్షులు కట్కూరి రహీం ఆధ్వర్యంలో కార్మిక విజయోత్సవ ర్యాలీ ని కొండపర్తి గ్రామ నేతాజీ పెయింటర్స్ కార్మికులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు గద్దల సత్యం, గౌరవ సలహాదారులు మచ్చిక రమేష్ గౌడ్, ఆర్గనైజర్ కట్కూరి రాజు ముఖ్య అతిథులు కొండపర్తి గ్రామ సర్పంచ్ రాజమణి బెన్సన్, పిఎసిఎస్ దర్గా కాజిపేట్ వైస్ చైర్మన్ మాదాసు బాబు, ఆత్మ కమిటీ డైరెక్టర్ కట్కూరి రాజు, సమాచార హక్కు రక్షణ చట్టం సొసైటీ వరంగల్ జిల్లా అధ్యక్షులు బర్ల శ్రవణ్ యూనియన్ పెద్దలు బొక్కల సారయ్య, గద్దల ప్రభాకర్, బొక్కల స్వామి,కట్కూరి చంద్రమౌళి, నాగరపు స్వామి, మరియు మాదాసు కిరణ్, కట్కూరి రమేష్ కట్కూరి బైసన్, సంజీవ, కట్కూరి శంకర్ తమ్మడపల్లి రాజు, బొజ్జ అశోక్ బొజ్జ బాబు, మాదాసు కుమార్ అల్లం దాసు అనిల్, పోలెలపాక రమేష్ , చిట్యాల సంపత్ మరియు యూనియన్ కార్మికులందరూ పాల్గొనడం జరిగింది.

ఎస్సై సురేష్‌ని కలిసిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్‌పర్తి పోలీసు స్టేషన్ రెండవ ఎస్సైగా బాద్యతలు చేపట్టిన సురేష్‌ను గురువారం బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సైని కలిసిన వారిలో ఆత్మ చైర్మెన్ కందుకూరి చంద్రమోహన్, బీఆర్ఎస్ డివిజన్ అధ్య క్షుడు పావుశెట్టి శ్రీధర్, మార్కెట్ డైరెక్టర్లు వీసం సురెందర్‌రెడ్డి, చకిలం రాజేశ్వర్ రావు, బీఆర్ఎస్ డివిజన్ యూత్ అధ్యక్షుడు వల్లాల శ్రీకాంత్‌గౌడ్ పీఏసీఎస్ డైరె క్టర్లు పాడి మల్లారెడ్డి, నేదునూరి కుమారస్వామి, తదితరులున్నారు.

నేడు రెడ్ల ఆత్మీయ సమ్మేళనం జయప్రదం చేయండి

రెడ్డి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ

నవతెలంగాణ-హనుమకొండ

నేడు గురువారం హనుమకొండ జిల్లా మణికొండలోని రెడ్డి కన్వెన్షన్ హాల్లో జరిగే రెడ్ల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని రెడ్డి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ పిలుపునిచ్చింది. రెడ్డి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ అధ్యక్షులు గోపు జయపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం వరంగల్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రెడ్డి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ పిలుపుమేరకు అనేక సంవత్సరాలుగా పేద రెడ్ల సమస్యలపై సభలు సమావేశాలు పాదయాత్రలు ఛలోఅసెంబ్లీ లాంటి అనేక పోరాటాలు రెడ్డి సంఘాల ఆధ్వర్యంలో చేయడం వలన 2016లో టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో రెడ్డి కార్పొరేషన్ ఇస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా ప్రకటించారని కానీ నేటి వరకు చట్టబద్ధతతో కూడిన రెడ్డి కార్పొరేషన్ ప్రకటించలేదని నాలుగున్నరేళ్లుగా ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేసిన ప్రజా ప్రతినిధులను కలిసిన ప్రభుత్వ ఉన్నత అధికారులకు వినతిపత్రాలు సమర్పించామన్నారు. రెడ్డి సంఘాల ఐక్య కార్యాచరణగా ఏర్పడి మంత్రి కేటీఆర్‌ను కూడా కలిసి విన్నవించామని అయినా కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెడ్డిసంఘాల ఐక్య కార్యాచరణ ఆధ్వర్యంలో ప్రభుత్వం వెంటనే రూ.5వేల కోట్లతో చట్టబద్ధత కూడిన రెడ్డి కార్పొరేషన్ వెంటనే ఏర్పాటు చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా రెడ్డి ఆత్మీయ సమ్మేళనంతో తీర్మానాన్ని ఆమోదం జరుగుతుందని ఉమ్మడి జిల్లాలోని రెడ్డి బంధువులు వేలాదిగా తరలి వచ్చి రెడ్డిసంఘాల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రెడ్డిసంఘ నాయకులు జిల్లా సుధీర్‌రెడ్డి, మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, రెంటాల కేశవరెడ్డి, గుర్రాల ప్రభాకర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రాధారపు సంజీవరెడ్డి, విద్యాసాగర్ రడ్డి తదితరులు పాల్గొన్నారు.



పూడికతీత పనులు పటిష్టంగా జరగాలి : కమిషనర్



నవతెలంగాణ-వరంగల్

వచ్చే వర్షాకాలంలో ముంపు నివారణ చర్యలు భాగంగా మురుగు కాలువలలో పూడికతీత పనులు పటిష్టంగా జరగాలని జీడబ్ల్యుఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం జీడబ్ల్యు ఎంసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన సమా వేశంలో అన్ని శాఖల అధికారులు సిబ్బందితో డ్రైన్ లలో డీసీల్టేషన్, తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వచ్చే వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాలుకాలనీలు ముంపునకు గురి కాకుండా రూపొందించిన ముందస్తు కార్యాచరణ ప్రణాళికలను పక్కాగా అమలుపరచాలని, వార్డుల వారీగా కాలనీల వారీగా గుర్తించిన లోతట్టు ప్రాంతాలలోని ప్రధాన నాలాలలో అంతర్గతనాలాలలో, మురుగు కాలు వలలో 100శాతం పూడికతీతవర్షాకాలం ప్రారంభం కాక ముందే పూర్తయ్యేలా సానిటరీ ఇన్‌స్పెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రతి10వార్డులకు ఒకవింగ్ అధికారిని పర్యవేక్షణ అధికారిగా నియమించడం జరిగి ంద ని, ప్రతిరోజు ఉదయం శానిటేషన్, డీసిల్టిషన్ పై పర్యవేక్షించి నివేదించాలని ఆదేశించారు.తాను కూడా శానిటేషన్ డీసిల్టేషన్ను పరిశీలిస్తానని నిర్లక్ష్యం జరిగినచో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్లు రవీందర్, అనీస్‌ఉర్‌రషీద్, ఎస్ ఈలు ప్రవీణ్ చంద్ర, కృష్ణారావు, సిటీ ప్లానర్ వెంకన్న, సీఎంహెచ్‌ఓ రాజేష్, సీఏహెచ్‌ఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్



నవతెలంగాణ-హసన్‌పర్తి

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించుకోవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ కేతపాక సునితరాజు అధ్యక్షతన అధికారులు, ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దశాబ్ది ఉత్సవాల్లో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకొని 10 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపు మేరకు 21 రోజుల పాటు నియోజకవర్గ వ్యాప్తంగా దశాబ్ది ఉత్సవాలను పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలనీ పార్టీ శ్రేణులకు సూచించారు. దశాబ్ది ఉత్సవలలో పార్టీ శ్రేణులతో పాటు పెద్ద ఎత్తున ప్రజలను భాగస్వాములను చేయాలనీ తెలిపారు. ఇప్పటి వరకు బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతీ గ్రామంలో ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు బండి నాగేశ్వర్‌రావు, ఎంపీడీఓ రామక్రిష్ణ, మండల వ్యవసాయాధికారి అడ్లూరి అనురాధ, ఏపీఎం ఆకుతోట ప్రభాకర్, ఏపీవో విజయలక్ష్మీ, జడ్పీటీసీ రేణికుంట్ల సునితప్రసాద్, వైస్ ఎంపీపీ బండ రత్నాకర్‌రెడ్డి, రైతు బందు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎల్లావుల లలితాయాదవ్, మండల కోఆర్డినేటర్ అంచూరి విజయ్‌కుమార్, పీఏసీఎస్ చైర్మెన్లు జక్కుల రమేష్‌గౌడ్, మేరుగు రాజేశ్‌గౌడ్, చల్ల గోపాల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సురెందర్‌రెడ్డి, రాజేశ్వర్‌రావు, గండు అశోక్‌యాదవ్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్ఏలు, మండల ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

లారీలు వచ్చేది ఎన్నడూ... మక్కలు ఎగుమతి చేసేది ఎప్పుడో..



కొనుగోలు కేంద్రాల వద్ద నిరీక్షిస్తున్న రైతులు
పట్టించుకోని అధికారులు
గన్నీ సంచుల భారం రైతుపైనే
మక్కల రేటు తగ్గించిన ప్రైవేటు వ్యాపారులు

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన మొక్కజొన్న పంటను మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటాల్‌కు1965 మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తామని ప్రకటించడంతో గిట్టుబాటు ధర వస్తుందని రైతులు మక్కలను పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రానికి తీసుకురాగా, లారీల కొరతతో ఒక్కో రైతు 20 రోజులకు పైబడి కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులుగాస్తున్న దుస్థితి నెలకొంది. రైతులు ఆరుగాలం శ్రమించి మొక్కజొన్న పంట సాగు చేయగా పంట చేతికి రాగా ప్రైవేటు వ్యాపారులు క్వింటాల్‌కు రూ.1700 నుండి 1800 చొప్పున కొనుగోలు చేశారు. తెలంగాణ ప్రభుత్వం మార్కెఫెడ్ ద్వారా మక్కలు కొనుగోలు చేస్తామని ప్రకటించగా శాయంపేటలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో మక్కల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయగా మే 8న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ప్రారంభించారు. దీంతో రైతులు మద్దతు ధర లభిస్తుందని కొనుగోలు కేంద్రాలకు తీసుకురాగా నిర్వాహకులు గన్నీ సంచులు ఇవ్వకపోవడంతో రైతులే స్వచ్ఛందంగా సంచులు కొనుగోలు చేసుకుని తూకానికి సిద్ధం చేశారు.

రవాణా కొరత ఉండడంతో కొనుగోలు కేంద్రంలో మక్కల బస్తాల నిల్వలు వేలసంఖ్యలో పేరుకుపోయాయి. నిర్వాహకుల దగ్గరి సంబంధీకులు, రాజకీయాలలో ఉన్న రైతుల మక్కలను ముందుగా తూకంవేసి ఎగుమతి చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. మంగళవారం ఉదయం కురిసిన వర్షానికి మక్కల బస్తాలు తడిసి ముద్దయ్యాయి. రైతులు టార్పాలిన్ కవర్లు కప్పి, బస్తాల చుట్టూ మట్టితో కట్టలు కట్టి బస్తాలను తిరిగేసి ఆరబెట్టుకున్నారు.

ధర తగ్గించిన ప్రైవేటు వ్యాపారులు

రైతులు విడతల వారీగా మొక్కజొన్న పంట సాగు చేయడంతో ముందుగా వచ్చిన పంటను ప్రైవేటు వ్యాపారుల వద్ద రూ.1700 నుండి 1800 కు క్వింటాల్ చొప్పున మక్కలను అమ్ముకున్నామని, పీఏసీఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయగా మద్దతు ధర వస్తుందని ఇక్కడికి రాగా తూకమైనప్పటికీ రవాణా కాక కేంద్రాల వద్ద పడిగాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొందని రైతులు తెలుపుతున్నారు. ప్రస్తుతం మక్కలను ప్రైవేట్ వ్యాపారులకు అమ్ముకుందామంటే క్వింటాల్‌కు రూ.1600 మాత్రమే చెల్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం నిర్వాహకులు గన్నీ సంచులు కూడా సరఫరా చేయకపోవడంతో రైతులే స్వచ్ఛందంగా గన్నీ సంచులు కొనుగోలు చేసి మక్కలు నింపి విక్రయిస్తున్నట్లు తెలిపారు. గన్నీ సంచులు రాగానే రైతులకు అందజేస్తామని నిర్వాహకులు తెలుపుతున్నట్లు తెలిపారు. గత్యంతరం లేక రైతులు కొనుగోలు కేంద్రంలోని చెట్ల నీడన సేద తీరుతూ పడిగాపులు కాస్తున్నారు.

లారీల రవాణా విషయమై పీఏసీఎస్ సీఈఓ రాజమోహన్‌ను వివరణ కోరగా ఇప్పటివరకు రూ.11,600 బస్తాలను రవాణా చేశామని, మరో రెండు వేల బస్తాలు తూకం వేసి ఉన్నాయని, తూకం వేయని బస్తాలను కూడా అతి త్వరలో తూకం వేయించి ఎగుమతి చేస్తామని తెలిపారు.

22 రోజులుగా పడిగాపులు : సిరిపురపు సరోజన, రైతు మైలారం

తమకున్న నాలుగు ఎకరాల్లో మొక్కజొన్న పంటసాగు చేయగా ముందుగా 87 బస్తాలు రావడంతో గత 22 రోజుల క్రితం కొనుగోలు కేంద్రానికి తీసుకువస్తే 15రోజుల క్రితం తూకం వేశారు. వారం క్రితం 115 బస్తాలు తీసుకురాగా ఇప్పటివరకు తూకం వేయలేదు. నిర్వాహకులు తెలిసిన రైతులకు, బంధువులకు, రాజకీయ నాయకుల మక్కల బస్తాలు ఇటీవల తీసుకురాగా వారివి ఎగుమతి చేశారు. మక్కలబస్తాలు తూకం వేయగానే సీరియల్ నెంబర్‌టోకెన్స్ జారీచేసి, వాటి ఆధారంగా ఎగుమతి చేయాలి. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలోకి లారీలు వస్తే దిగబడతాయని రోడ్డుపైనే నిలిపివేస్తున్నారు. కొనుగోలు కేంద్రం నుండి ట్రాక్టర్లలో బస్తాలు నింపి లారీల వద్దకు తీసుకెళ్తే లోడ్ చేస్తున్నారు. దీంతో రైతుకు బస్తాకు రూ.20లు అదనపు ఖర్చు వస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి తూకం వేసిన బస్తాలను వెంటనే రవాణా చేసి రైతుల కష్టాలు తొలగించాలి.

స్వరాష్ట్రంలోనూ ఉమ్మడి వరంగల్ జిల్లా పట్ల తీవ్ర వివక్ష



నవతెలంగాణ-హన్మకొండ

తొమ్మిది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో వరంగల్ ఉమ్మడి జిల్లా రాష్ట్రంలో రెండవ స్థానం నుండి ప్రస్తుతం (ఆరు కొత్త జిల్లాలు) చివరి ర్యాంకులో ఉన్నాయని తెలంగాణ ఉద్యమకారుల వేదిక, ఫోరంఫర్ బెటర్ వరంగల్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన చర్చాగోష్ఠిలో వక్తలు ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ అధ్యక్షతన నక్కలగుట్ట హరిత కాకతీయ హోటల్లో జరిగిన సభలో తెలంగాణ ఉద్యమకారుల వేదిక వక్తలు మాట్లాడుతూ రాష్ట్రం సాధించిన తర్వాత వరంగల్ ఉమ్మడి జిల్లా అన్ని రంగాల్లో నష్టపోయిందని ఫోరం ఫర్ బెటర్ వరంగల్ అధ్యక్షులు పుల్లూరు సుధాకర్, సోమ రామ్మూర్తి, తిరునహరి శేషు, డాక్టర్ వీరస్వామి, శివరాత్రి దుర్గయ్య, నరోత్తంరెడ్డి, ఈశ్వర్ సింగ్, సాయిని నరేందర్, శశికాంత్ మొదలగువారు పేర్కొన్నారు. జిల్లా నాయకత్వం రాజకీయ చైతన్యాన్ని కోల్పోయి విద్య, వైద్యం, పరిశ్రమల స్థాపన, పెట్టుబడుల అభివద్ధిని పట్టించుకోలేదన్నారు. జిల్లా నాయకులు తమ సీటు కాపాడుకోవడానికి బాసు భజన చేయడమే సరిపోయిందని విమర్శించారు. రాష్ట్రం దురదష్టవశాత్తు కుటుంబ పాలన, నిరంకుశత్వం, ఆధిపత్య పరిపాలనలో పడిపోవడం వల్ల జిల్లా స్థానిక నాయకత్వం కేవలం మంత్రి పదవులు, ఎమ్మెల్యే సీట్లు అడుక్కునే స్థాయికి దిగజారి రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలసిన అభివద్ధి కార్యక్రమాలను తీసుకురాలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం కేంద్రంతో తగవులాడుతూ వరంగల్ కు రావలసిన కోచ్ ఫ్యాక్టరీని రాకుండా చేశారని, స్మార్ట్‌సిటీ నిధులు ఉపయోగించుకోలేక పోయినందుకు ఏటూర్‌నాగారం కమలాపూర్ రేయాన్స్ ఫ్యాక్టరీని తెలంగాణ ప్రభుత్వమే మూసివేసిందన్నారు. రైతుల భూములను కారుచౌకగా స్వాధీనం చేసుకొని ఏర్పాటు చేస్తానన్న కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు ఈనాటికి ఒక్క స్థానికునికి కూడా ఉద్యోగం కల్పించలేక పోయిందన్నారు. వరంగల్ నగరాన్ని డల్లాస్ చేస్తామని చెప్పిన సీఎం ఉమ్మడి వరంగల్ జిల్లాను ఖల్లాస్ చేశాడన్నారు.

70 ఎకరాల జైలు ప్రాంగణాన్ని, భవనాలను కూలగొట్టి భూములను రూ.11 వేల కోట్లకు మహారాష్ట్ర బ్యాంకుకు తాకట్టు పెట్టింద్రు. జైలు భూములను కూడా అమ్ముకోవడానికి నాలిక సిద్ధం చేసే అవకాశాలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జనగామ, ములుగు, భూపాలపల్లి, మహబూబాబాద్ జిల్లాల్లో మెడికల్ కాలేజీలకు కనీస సౌకర్యాలు, డాక్టర్లు లేక కేవలం బోర్డు మాత్రమే ఏర్పాటుచేసి చేతులు తెలుపుకున్నారన్నారు. ఉమ్మడి జిల్లాల్లో ఉన్న ప్రాథమిక ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, సీకేఎం, ఎల్‌బీ కళాశాలలు, కాకతీయ యూనివర్సిటీ నిధులు, నియామకాలు లేక బాలికలకు టాయిలెట్స్ కూడా గతిలేక, చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగాలు లభించక ఈ సంస్థలు మూసివేత దశకు చేరుకున్నాయన్నారు. రాష్ట్రంలో అభివద్ధి అంటే సిద్దిపేట, సిరిసిల్ల, గజ్వేల్ అని 4 కోట్ల తెలంగాణ ప్రజలు ఆవేదన పడుతున్నారు. ఉమ్మడి జిల్లా నాయకులు ఆ కుటుంబ సభ్యుల నియోజకవర్గం సందర్శించి అక్కడి అభివద్ధిని అవగాహన చేసుకుని రావలసినదిగా విజ్ఞప్తి చేశారు. డోర్నకల్, మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి, పాలకుర్తి నియోజకవర్గాలు మొత్తం రాష్ట్రంలోని అట్టడుగున ఉన్న ప్రాంతాలుగా కేంద్ర ప్రభుత్వం కూడా గుర్తించిందని కేంద్రంతో రాజకీయ క్రీడ పంచాయతీలు చేస్తూ కేంద్రం నుండి రావలసిన వేల కోట్ల రూపాయల గ్రాంట్లు రాష్ట్ర ప్రభుత్వ బీఆర్ఎస్ నేతలు అడ్డుకుంటున్నారన్నారు.

కార్మిక యుద్ధభేరికి తరలిన తెలంగాణ భవన రంగుల కార్మికులు

నవతెలంగాణ-హన్మకొండ

ఉద్యోగ, కార్మిక సంక్షేమ మాసోత్సవంలో భాగంగా కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా చేపట్టిన కార్మిక యుద్ధభేరి కార్యక్రమంలో తెలంగాణ భవన రంగుల కార్మిక సంఘం సభ్యులు పాల్గొన్నారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ ఆధ్వర్యంలో బుధవారం హన్మకొండ ఆర్ట్స్ కాలేజీలో జరిగిన కార్మిక యుద్ధభేరి కార్యక్రమానికి సంఘ కార్మికులు ర్యాలీగా తరలివెళ్ళారు. కార్యక్రమంలో బి.రాజు, ఎస్‌డి సాధిక్, ఎండి గౌస్, ఎం.డి షబ్బీర్, కె. రాజు, శ్రీకాంత్, కె.రవి, ఎస్ కె యాసిన్, ఇమ్రాన్, ఖదీర్, కె. కిషన్, మల్లిఖార్జున్, సతీష్, ఇక్బాల్, మనోజ్, శ్రీధర్, అన్వర్, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.



వర్గీకరణ సాధనే లక్ష్యంగా పోరాటాలు ఉధృతం

ఎంఎస్‌పి వరంగల్ జిల్లా అధ్యక్షుడు బిర్రు మహేందర్



నవతెలంగాణ-పర్వతగిరి

ఎస్సీ వర్గీకరణ సాధించడమే లక్ష్యంగా చేసుకుని పోరాటాలు ఉధతం చేస్తామని ఎంఎస్‌పి వరంగల్ జిల్లా అధ్యక్షుడు బిర్రు మహేందర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.జూన్ 4న హన్మకొండ లో ఉమ్మడి వరంగల్ జిల్లా మహా సభ ను విజయవంతం చేయాలని కరపత్ర ఆవిష్కరణ జూన్ 4న ఉమ్మడి వరంగల్ జిల్లా మహా సభను విజయవంతం చెయ్యాలని ఆయన పిలుపునిచ్చారు.వరంగల్ జిలా పర్వతగిరి మండల కేంద్రములో బుధవారం మండల కో ఇంచార్జ్ జిల్లా ధర్మయ్య మాదిగ ఆధ్వర్యములో మాదిగ ఉపకులాల ఆకాంక్ష ఎస్సీల వర్గీకరణ సాధించుకోవడమే అంతిమా లక్ష్యం అని వరంగల్ ఉమ్మడి జిల్లా మహా సభ కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంఎస్పీ వరంగల్ జిల్లా ఇంచార్జ్ బిర్రు మహేందర్ మాదిగ హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలను ఒత్తిడి పెట్టి చివర గట్టమైన ఎస్సీ ల వర్గీకరణ బిల్లు ను పార్లమెంట్ లో ఆమోదింప చేసే విధంగా పోరటాన్ని ఉదతం చేయాలని జూన్ 4న హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ ఆడిటోరియం మైదానం మహా సభ కు ముఖ్య అతిధి మంద కష్ణ హాజరైతారన్నారు. వరంగల్ జిల్లా లోని మాదిగ ఉపకులాలు, ఎస్సీ ఎస్టీ, బిసి, మైనార్టీ, ప్రజాస్వామిక వాదులు, ప్రజలు అతధికంగా హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా నాయకులు గోలి సుధాకర్, జిల్లా అనిల్, బొట్ల వెంకన్న, బొట్ల రమేష్, లింగాల యాకయ్య, చిన్నపెల్లి దర్గయ్య, యెల్లయ్య, సింగారపు సారయ్య, సింగారపు భాస్కర్, గాడిపెల్లి చేరాలు, కొల్లూరి వీరయ్య, ముడిదం వీరయ్య, రంగు వెంకటేశ్వర్లు, వాల్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నిస్వార్థ సేవకులకే ప్రజల్లో మంచి గుర్తింపు

కిట్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్‌రెడ్డి



నవతెలంగాణ-హసన్‌పర్తి

ఉద్యోగ బాద్యతల్లో నిస్వార్థ సేవకులకే ప్రజల్లో మంచి గుర్తింపు ఉంటుందని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఎర్రగట్టుగుట్ట కిట్స్ ఇంజనీరింగ్ కళాశా సిల్వర్ జూబ్లీ సెమినార్ హాలులో సీనియర్ ఫ్లంబర్ ఇప్పలపల్లి రాజుకుమార్ పదవీ విరమణ సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన రాజుకుమార్‌రమాదేవి దంపతులను కిట్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్‌రెడ్డి, పింగిళి రమేష్‌రెడ్డితో పాటు బోధన బోధనేతర సిబ్బంది శాలువాతో సత్కరించి అభినందించి ఆయన కళాశాలకు చేసిన సేవలను గుర్తించి కొనియాడారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక్‌రెడ్డి మాట్లాడుతూ ఇ.రాజ్‌కుమార్ 40 ఏళ్లుగా సీనియర్ ఫ్లంబర్‌గా సేవలందించారన్నారు. అతను 1983లో కిట్స్ వరంగల్ లో పంప్ ఆపరేటర్‌గా చేరాడు. ఆ తర్వాత ఫ్లంబర్ ట్రేడ్ టెస్ట్‌లో ఉత్తీర్ణులై ఫ్లంబర్‌గా పదోన్నతి పొందారని తెలిపారు. అతను డైనమిక్, సాఫ్ట్ కార్నర్, ఆత్మవిశ్వాసం, వత్తి ధర్మం ఉన్న నాయకుడు, నైపుణ్యం కలిగిన ఫ్లంబర్ అని కొనియాడారు. రాజుకుమార్ చాలా సౌమ్యుడు, పనిమంతుడు, దయగలవాడు, నమ్మదగినవాడుగా పేర్కొన్నారు. ఇన్‌స్టిట్యూట్ కోసం సానిటరీ నిర్వహణ, నీటి సరఫరా సేవలకు విధేయుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కిట్స్‌డబ్ల్యు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.కోమల్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రొఫెసర్ పి.రమేష్ రెడ్డి, డీన్ ప్లానింగ్ అండ్ ఎగ్జిక్యూషన్ ప్రొఫెసర్ ఎల్.సుధీర్ రెడ్డి, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.ప్రభాకరాచారి, వివిధ విభాగాల డీన్లు, వివిధ విభాగాల హెడ్స్, అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రసాద్‌రాజు, నాన్ టీచింగ్ స్టాఫ్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు వి.నీలకంఠం, మహేందర్, సారంగపాణి, టుడేస్ సన్మాన గ్రహీత రాజ్ కుమార్ కుటుంబ సభ్యులు, రమాదేవి, ఎం.రఘు, అనూష, బి.గణేష్‌కుమార్, అమల, 135 మంది అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో టీఎన్‌జీ ఓస్

కేంద్ర సంఘం అధ్యక్షులు మామిళ్ళ రాజేందర్



నవతెలంగాణ-సుబేదారి

ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో టీఎస్‌జీఓస్ యూనియన్ నేతలు ముందుంటారని కేంద్ర సంఘం అధ్యక్షులు మామిళ్ళ రాజేందర్ అన్నారు. కలెక్టరేట్ లోని హనుమకొండ జిల్లా టీ ఎన్ జీ ఓస్ భవన్ ను టీ ఎన్ జీ ఓస్ కేంద్ర సంఘం అధ్యక్షులు మామిళ్ళ రాజేందర్,ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ లు సందర్శించారు. ఈ సందర్భంగా మామిళ్ళ రాజేందర్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు టీఎస్‌జీఓస్ యూనియన్ అనునిత్యం కషి చేస్తుందని తమ దష్టికి తీసుకు వచ్చిన ప్రతి సమస్య పరిష్కారం కొరకు కషి చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కి ఉద్యోగులపై ప్రత్యేక మైన అభిమానం వుందని వారి దృష్టికి టీఎస్‌జీఓస్ తీసుకువెళ్లిన ప్రతి సమస్యను పరిష్కారిస్తున్నరని అన్నారు. జిల్లా టీఎస్‌జీఓస్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో టీఎస్‌జీఓస్ బాధ్యులు బాగా పనిచేస్తున్నారని అభినందించారు.

కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్, జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లా టీఎస్‌జీఓస్ బాధ్యులు ఉద్యోగులకు అనునిత్యం అందుబాటులో ఉంటూ వారి దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్య పరిష్కారం కొరకు కృషి చేస్తున్నారన్నారు. మామిళ్ళ రాజేందర్, మారం జగదీశ్వర్ లకుటీఎన్జీవోస్ యూనియన్ హనుమకొండ జిల్లా పక్షాన ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. హనుమకొండ జిల్లా రెడ్‌క్రాస్ పాలకవర్గ ఎన్నికల్లో పాలక వర్గ సభ్యునిగా టీఎస్‌జీఓస్ యూనియన్ పక్షాన అత్యధిక మెజారిటీతో గెలుపొందిన జిల్లా టీ ఎన్ జీ ఓస్ అసోసియేట్ అధ్యక్షులు పూల్లూరు వేణు గోపాల్ ను కేంద్ర సంఘం అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి తదితరులు భవనంలో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఆకులరాజేందర్, జిల్లా కార్యదర్శి బైరీ సోమయ్య,కోశాధికారి పనికెల రాజేష్,వరంగల్ అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్, ములుగు అధ్యక్షులు, జ్ఞానేశ్వర్, భూపాలపల్లి అధ్యక్షులు బూరుగు రవి, కేంద్రసంఘం నాయకులు సత్యనారాయణ గౌడ్,శ్యామ్ సుందర్, కత్తి రమేష్, భూక్యా రామునాయక్, జిల్లా నాయకులు మోయిజ్, సలీం, రాజమౌళి, బింగి సురేష్, రాజేష్ ఖన్నా, భరత్, అశోక్, రాజీవ్, అనూప్, ప్రణయ్, పథ్వీ, వేణుగోపాల్, సదానందం, వెంకటేశ్వర్లు, శ్రీనాథ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని వెంకటాపురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులు సర్పంచ్ శీలం లింగన్న గౌడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకే ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం ఏకరూప దుస్తులను పంపిణీ చేస్తూ సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు తిరునగరి స్వాతి, పాఠశాల యాజమాన్య కమిటీ వైస్ చైర్మన్ గద్దో జుశ్రీనివాసచారి పాల్గొన్నారు.

పాడి రైతుల ధర్నాను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

పాడి రైతుల సమస్యల పరిష్కారానికి ఈనెల 5న హైదరాబాద్‌లో జరగబోయే పాడిరైతుల ధర్నాను జయప్రదం చేయాలని రాష్ట్రవిజయ డైరీ పరిరక్షణ సమితి నాయకులు గాండ్ల రాజు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం డివిజన్ కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల పాడిరైతులకు అందిస్తున్న ప్రోత్సాహకంతో పోలిస్తే ఈప్రాంత పాడిరైతులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. సమస్యల పరిష్కారానికి పాడి రైతులంతా సంఘటితమై తాడోపేడో తేల్చుకోవడానికి సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటేశం, గోపాల్, రాజు, సంతోష్ పాల్గొన్నారు.

తరుగు పేరుతో రైతులను దగా చేస్తున్న నేతలు

సీపీఐ (ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు వీరన్న

నవతెలంగాణ-దంతాలపల్లి

పేరుకే ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలు. మద్దతు ధర మాట ఏమో గానీ... ఆ కేంద్రాలకు వెళితే నిర్వాహకులు, మిల్లర్లు వారిని ప్రోత్సహిస్తున్న ప్రజా ప్రతినిధులు అన్నదాతలను నిలువు దోపిడి చేస్తూ అందిన కాడికి దండుకుంటున్నారని సీపీఐ (ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు హల్వాల వీరన్న విమర్శించారు. బుధవారం మండల కేంద్రంలో సీపీఎం మండల కార్యదర్శి బండి శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు రాత్రింబవళ్లు కష్టపడి పండించిన పంట ధాన్యాన్ని కల్లాల వద్దకు తీసుకువస్తే అధికారులు మిల్లర్లు, నిలువునా ముంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి నియమ నిబంధనలు పెట్టకుండా ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందని అధికారులు నిబంధనలను బేకతార్ చేస్తూ ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు గునిగంటి మోహన్, మండల కార్యదర్శి బండి శ్రీనివాస్, వీరభద్ర చారి, మురళి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు రాజీనామా



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని చర్లపాలెం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకుడు మైనార్టీ సెల్ మండల ఉపాధ్యక్షుడు ఎండి అమీర్ పార్టీ సభ్యత్వానికి తన పదవికి రాజీనామా చేస్తూ బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. గత ఐదు సంవత్సరాలుగా టిఆర్ఎస్ పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించి ఎమ్మెల్యే, ఎంపీటీసీ, సర్పంచ్‌ల గెలుపుకు కృషి చేసి గత కొంతకాలంగా చర్లపాలెం వాసి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి రాజేందర్ రెడ్డి దంపతులు పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నారని వస్తున్న వార్త కథనాలను రాహుల్ గాంధీ అమెరికా పర్యటనలో వారిని కలిసిన దశ్యం చూసి వారు గతంలో నుండి చెర్లపాలెం గ్రామ హై స్కూల్ నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ స్థలం ఏర్పాటులో భాగంగా తొర్రూర్ మండల కేంద్రంలో 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రితో పాటు మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తుండడంతో ఆకర్షితులై ఝాన్సీ రెడ్డి రాజేందర్ రెడ్డి నాయకత్వంలో పనిచేయుటకు రాజీనామా చేస్తున్నట్లు అమీర్ తెలిపారు.

మత్తడి పునరుద్ధరణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని వెల్లికట్టే గ్రామంలో ఊర చెరువు మత్తడి ప్లాట్ఫారం పునరుద్ధరణ పనులను జెడ్పి ఫోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్, సర్పంచ్ పోసాని పుష్పలీలతో కలిసి ప్రారంభించారు. చిన్న నీటి పారుదల శాఖ ద్వారా మంజూరైన ఆరు లక్షల 45 వేల రూపాయల నిధులతో ఈ పనిని ప్రారంభించినట్లు వారు తెలిపారు. ఈసందర్భంగా జెడ్పిటిసి శ్రీనివాస్ మాట్లాడుతూ చాలా ఏళ్లుగా రిపేర్ ఉండడంతో చెరువు నిండిన ప్రతిసారి నీరు వృథాగా పోతుందని ఆయకట్టు రైతులకు ఇబ్బంది పడుతున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఈరోజు పనులు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దీకొండ యాకన్న, నాయకులు పోసాని రాములు, బత్తుల యాకయ్య, కొమ్ము రాములు, దీకొండ బాలకృష్ణ, కొమ్ము సోమయ్య, బందు రవి, బందు రాహుల్, కొమ్ము వినయ్, కొమ్ము నరేష్, బంధు యాకయ్య, కొమ్ము సాయిలు తదితరులు పాల్గొన్నారు.



మంత్రి హరీష్‌రావును కలిసిన బీరవెల్లి



నవతెలంగాణ-గూడూరు

వరంగల్ పర్యటనలో భాగంగా బుధవారం విచ్చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావును బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి కలిశారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజీ ప్రారంభోత్సవంలో మండలంలోని అయోధ్యపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నిధులు కేటాయిస్తూ ప్రకటించిన సందర్భాన్ని గుర్తు చేశారు. వెంటనే టెండర్ ద్వారా త్వరలో ప్రక్రియ పూర్తి చేస్తామని మంత్రి హరీష్ రావు హామీ ఇచ్చినట్లు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి తెలిపారు. మంత్రి కలిసిన వారిలో డిసిసిబి చైర్మన్ మారినేని రవీందర్ రావు, మాజీ కూడా చైర్మన్ యాదవ రెడ్డిలు ఉన్నారు.

వడ్లను తరలించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యమా..? అధికారుల పర్యవేక్షణా లోపమా..?

రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పెరుమాండ్ల బాబు గౌడ్

నవతెలంగాణ-నెల్లికుదురు

ఆరుగాలం కష్టపడి పండించిన పంటను వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే కాంటాలు చేపట్టకుండా, కాంటలు చేపట్టిన ధాన్యం తరలించకుండా నిర్లక్ష్యం రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యమా..? లేక అధికారుల పర్యవేక్షణలో విఫలమా..? లేదా నిర్వాహకుల లోపమా..? అని రైతు కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పెరుమల్ల బాబు గౌడ్ పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ లింగయ్య నాయక్ ప్రశ్నించారు. బుధవారం మండలంలోని నైనాల స్టేజి వద్ద పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రోడ్డుపై దాన్యం బస్తాలతో రైతులు గంటపాటు నిరసన తెలిపి ధాన్యాన్ని తక్షణమే పాలించే కార్యక్రమాన్ని తీసుకోవాలని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోకి రైతులు పండించిన వరి ధాన్యం బస్తాలు కాంటాలు జరిగి రోజులు గడుస్తున్నప్పటికీ కాంటాలు నిర్వహించిన అట్టి బస్తాలను మిల్లర్లకు తరలింపు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం ఎందుకు వహిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే రెండు మూడు దఫాలుగా అకాల వర్షాలు కురవడం వల్ల రైతులు అట్టి ధాన్యాన్ని తిప్పి మరల ఆరబోయడంలో ఎంతో ఇబ్బందులకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో రైతులకు చాలా నష్టం ఇప్పటికే జరిగిందని అన్నారు. రైతులు మళ్లీ పంట పండించేందుకు కాలం వచ్చిందని ఈ రోహిణి కార్తెలు నారుబోసే రోజులు ఉన్నాయని ఇప్పటివరకు కూడా పండించిన దాన్యం తరలించకపోవడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. రైతుకు దాన్యం విషయంలో నష్టం జరిగితే ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభమై రోజులు గడిచినప్పటికీ ధాన్యాన్ని తరలించడంలో అటు ప్రభుత్వమా



ఇటు అధికారుల లేదా నిర్వాహకుల లోపాల నిర్లక్ష్యమా..? రైతుల ఇబ్బంది పెట్టి పరిస్థితులు ఎందుకు తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా చేస్తే రైతులమంతా ఏకమై ఉద్యమాలు చేయాల్సిన పరిస్థితులు ఏర్పడతాయని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారం స్పందించి మండలంలో ఉన్నటువంటి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న వారి ధాన్యాన్ని తక్షణమే తరలించడానికి చర్యలు చేపట్టాలని అన్నారు. మిల్లర్లలో కోతలు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. వరి ధాన్యం కేంద్రాల నుంచి తరలించలేకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతుంటే ఇలాంటి పరిస్థితులలో ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు దశాబ్ది ఉత్సవాలు అంటూ సభలు సమావేశాలకు తిరగడం తప్ప కొనుగోలు కేంద్రాల వైపు కన్నెత్తి కూడా చూడడం లేదన్నారు. వచ్చే ఎన్నికలలో రైతులను ఇబ్బందుల పాలు పెట్టిన వారికి తగిన బుద్ధి చెప్పి తీరుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ లింగ్య నాయక్, యసం పెద్ద రమేష్, ఆకుల సోమయ్య, దేశిలాల్, శ్రీనివాస్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

పొగాకు వద్దు... ఆరోగ్యమే ముద్దు : డాక్టర్ వంశీకృష్ణ



నవతెలంగాణ-నెల్లికుదురు

పొగాకుతో వచ్చే రోగాలు వద్దు మాకు పౌష్టికాహారంతో వచ్చేటువంటిఆరోగ్యమే ముద్దు అని స్థానిక ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించి అవగాహన కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకుతో వచ్చేటువంటి సిగరెటు, పాను, గుట్కా, అంబర్ డబ్బులు పెట్టి కొనుక్కొని తిని అనారోగ్యంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొని మన శరీరాన్ని మనమే పాడు చేసుకోవద్దని, పొగాకు తీసుకుంటే క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఉన్నాయని, అందుకని పౌష్టిక ఆహారాన్ని తీసుకొని మనమందరం ఆరోగ్యవంతులుగా ఉండి మన జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు రవి, మంగమ్మ, పీహెచ్ఎం మెరీనా, స్టాఫ్‌నర్స్, సిస్టర్స్, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

గార్ల : పొగాకు వాడకం ఆరోగ్యానికి హానికరం అని పొగాకు సంబంధించిన సిగరెట్లు, బీడీలు, గుట్కా, పాన్ లాంటివి ప్రజలు ఎవరు వాడ వద్దని ముల్కనూరు పిహెచ్‌సి వైద్య అధికారి అవినాష్ కోరారు. ప్రపంచ పొగాకు దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని ముల్కనూరు గ్రామంలో పిహెచ్‌సి ఆస్పత్రి అధ్వర్యంలో బుధవారం పొగాకు వ్యతిరేక దినోత్సవ ర్యాలీని నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాలలో ధూమపానం చేయడం వలన అరోగ్య వంతులైన ప్రజలు జబ్బులకు గురవుతున్నారని ధూమపానం చేయడం వలన వచ్చే అనార్ధాలను తెలుసుకుని వాడటం మానివేయాలని కోరారు. ఈ ర్యాలీలో వైద్యులు, సిబ్బంది షాజియా, శ్రీహరి, ఇస్మాయిల్ బేగ్, రాధాకృష్ణ, పద్మ, బుజ్జమ్మ పాల్గొన్నారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం : ఎస్సై సతీష్

నవతెలంగాణ-తొర్రూరు

మనం చేసే రక్తదానం మరొకరికి ప్రాణదానం అవుతుందని,ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని ఎస్సై గండ్రాతి సతీష్ పిలుపు నిచ్చారు. బుధవారం మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ 8వ వార్షికోత్సవం సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సిరికొండ విక్రమ్‌కుమార్ ఆధ్వర్యంలో స్థానిక విశ్రాంతి భవనంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని తొర్రూరు ఎస్సై సతీష్ సందర్శించి రక్తదాతలకు ప్రశంశ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు పయ్యావుల ప్రవీణ్ యాదవ్, ఎండీ మాలిక్, ఎండీ షరీఫ్, సంతోష్, సురేందర్, రాజేష్, చందు రెడ్డి, రాహుల్, మహబూబాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హితేష్ కుమార్, సిబ్బంది వెంకన్న, నౌసిన్, అరుణ, మరియా పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి



నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

మండలంలోని సోమరపుకుంట తండా సోమారపు గ్రామంలో బోడియా అనే రైతు ట్రాన్స్ఫార్మర్ దగ్గర విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి చెందింది. ఎద్దు విలువ 80 వేల రూపాయలు ఉంటుందని రైతు వాపోయాడు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఎద్దు మృతి చెందిందని, రైతును ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని గ్రామ సర్పంచ్ బానోత్ యాకమ్మ కోరారు.

వ్యక్తి అదృశ్యం



నవతెలంగాణ-పెద్దవంగర

మండల పరిధిలోని చిన్నవంగర గ్రామానికి చెందిన పబ్బతి సోమయ్య (38) అనే వ్యక్తి అదృశ్యమైనట్లు ఎస్సై రాజు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం సోమయ్య తన భార్య, పిల్లలతో కలిసి గ్రామంలో కూలీనాలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నెల 30న కూలీ పనులకు వెళ్లిన అతను తిరిగి రాలేదు. కుటుంబసభ్యులు అప్పటి నుంచి బంధువులు, తెలిసిన వారి వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో అతని భార్య స్వాతి బుధవారం ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు 8712656978 సెల్ నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.

బియ్యం అందజేత



నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన కుటుంబాలకు ఒక్కొక్కరికి 50 కేజీల బియ్యాన్ని అందజేసినట్లు న్యూ జనరేషన్ ఆఫ్ బ్రాహ్మణ కొత్తపల్లి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు చిర యాకాంతం గౌడ్ కార్యదర్శి తాళ్ల మహిపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ సింగారపు యాకేష్ సంస్థ సభ్యులు తాళ్ల ప్రభాకర్ రెడ్డి, బొల్లు అశోక్, జెల్ల ఉపేందర్, షేక్ అజీమ్, వేములకొండ ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి హామీ మేరకు వీవోఏల సమ్మె విరమణ

నవతెలంగాణ-మహబూబాబాద్

ఐకెపి వివోఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలని 45 రోజులుగా కొనసాగిన నిరవధిక సమ్మెను మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఇచ్చిన హామీ మేరకు సమ్మె విరమిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలో సీఐటీయూ కార్యాలయంలో వెలిశాల సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఐకెపి వీవోఏ యూనియన్ (సీఐటీయూ) జిల్లా విస్తృత సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మంగళవారం సీఐటీయూ రాష్ట్ర బృందం మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌తో చర్చలు జరిగిన సందర్భంలో వీవోఏల శ్రమను ప్రశంసించడంతో పాటు, సమస్యలను సీఎం, సెర్ఫ్ సీఈఓ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. జూన్ 2 నుండి జరిగే రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో వీవోఏలు భాగస్వాములు కావాలని కోరారు. సమ్మె విరమించి నేటి నుండి విధులకు హాజరు కానున్నట్లు తెలిపారు. సమ్మెకు మద్దతు ఇచ్చిన గ్రామ సమైక్యలకు, వివిధ పార్టీలు, ప్రజాసంఘాలకు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు వీవోఏ యూనియన్ జిల్లా కన్వీనర్ చింతా మౌనిక, నీలం కృష్ణవేణి, నాలబాల పురుషోత్తం, దార శ్రీలత, ఆకుల వసంత, వినోద, సతీష్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

సన్నాహక సమావేశంలో ఎవరి గోల వారిదే..!



నవతెలంగాణ- దంతాలపల్లి

మండలంలోని స్థానిక రైతు వేదికలో దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని సన్నహాక సమావేశం బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధుల వైఖరి వివాదాస్పదంగా మారింది. ఓవైపు కార్యచరణ గురించి వివరిస్తుంటే మరోవైపు నాకేంటి అంటూ అధికారులు ఎవరి పనులు వారే చరవాణిలో కాలక్షేపం, వ్యక్తిగత పనులు చేసుకుంటున్న తీరు ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ ఘటన మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

బీజేవైఎం మండల అధ్యక్షునిగా రాజశేఖర్



నవతెలంగాణ-గార్ల

భారతీయ జనతా పార్టీ యువమోర్చా మండల అధ్యక్షునిగా ఎడ్ల రాజశేఖర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు జశ్వంత్ ఠాకూర్ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు నియామక పత్రాన్ని రాజశేఖర్ కు బుధవారం అందజేసిన అనంతరం ఠాకూరు మాట్లాడుతూ పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తూ పార్టీ అభివృద్ధికై పని చేస్తున్న రాజశేఖర్ ను యువమోర్చా అధ్యక్షునిగా నియామించినట్లు తెలిపారు. తనపై నమ్మకంతో పదవిని అప్పగించిన పార్టీ అధ్యక్షులు జశ్వంత్ ప్రసాద్ కు అందుకు సహకరించిన జిల్లా పార్టీ అధ్యక్షులు వద్దిరాజు రామచందర్ రావు, యువమోర్చా అధ్యక్షులు సిరికొండ సంపత్, రాష్ట్ర మైనార్టీ మోర్చా కార్యదర్శి రావుక విమాల్ కుమార్ జైన్ కు ఎడ్ల రాజశేఖర్ కతజ్ఞతలు తెలిపారు. తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెడుతూ పార్టీని మరింత గా ప్రజలలోకి తీసుకెళ్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

కాలువ తీశారు..? నిర్మాణం మరిచారు..?



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పత్తిపాక దళిత కాలనీ పై మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. పట్టణంలోని 20 వార్డు పరిధిలో ఉన్న పత్తిపాక కాలనీలో 200 దళిత కుటుంబాలు నివసిస్తున్నాయి. మహబూబాబాద్ పట్టణ ఎ్రహూ సెంటర్ నుంచి రజాలిపేట గ్రామానికి వెళ్లే రహదారిలో పత్తిపాక కాలనీ విస్తరించి ఉంది. ఈ రహదారి గతంలో 24 ఫీట్లు ఉండగా ఇటీవల 66 ఫీట్ల పెంచారు. ఎక్కడికి అక్కడ నిర్మాణాలు కూల్చివేసిన అధికారులు సకాలంలో రోడ్డు వేయకుండా కాలువ నిర్మాణం చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. గత రెండు సంవత్సరాలుగా రోడ్డు నిర్మాణ పనులు నత్త నడక నిర్వహిస్తున్నారు. ఇదే పత్తిపాక కాలనీలో జోగయ్య ఇంటి ఎదురుగా ఉన్న కాలనీలో సుమారు 30 కుటుంబాలు నిర్వహిస్తున్నాయి. ఈ కాలనీకి వెళ్లే రహదారిలో రోడ్డు నిర్మాణం కోసం కాలువ నిర్మాణం కోసం రోడ్డు తవ్వి కంకర పోసి అర్ధాంతరంగా వదిలేశారు.

గత ఆరు నెలలుగా రోడ్డు నిర్మాణం చేయడం లేదు. నిరంతరం పందులు తిరిగే కాలనీలో కనీసం నడవడానికి వీలులేక కాలనీ ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. పిల్లలు, మహిళలు, వృద్ధులు ఆ కాలనీకి వెళ్ళడానికి నానా అవస్థలు పడుతున్నారు. సుమారు రెండు ఫర్లాంగుల దూరం నడవడానికి కనీసం కాళీ బాట కూడా లేక ఇబ్బందులు పడుతున్నారు. పనికి వెళ్లి వచ్చే కాలనీవాసులు ఇంట్లోకి సరిగా వెళ్లడానికి దారి లేక చెప్పులు చేత పట్టుకొని వెళ్లాల్సిన పరిస్థితి దాపురించింది. ఈ విషయమై మున్సిపల్ అధికారులను ప్రజాప్రతినిధులను ఎన్ని సార్లు విన్నవించినప్పటికీ సరైన సమాధానం రావడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ కాలనీకి రోడ్డు వేసి కాలువ నిర్మించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.



సీఎం శంకుస్థాపన చేసిన డబుల్ బెడ్ రూం ఇండ్లు...

ఏడేళ్లయినా పూర్తికాలే..?

నవతెలంగాణ పాలకుర్తి రూరల్

మండలంలోని రాఘవపూర్ గ్రామంలో 2017లో 220.15 లక్షల అంచనాతో 70 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తి చేయాలన్న ఆలోచనతో తెలంగాణ రాష్ట్రంలోని తొలి ముఖ్యమంత్రి అయిన కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, స్థానిక ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్ రావుతో కలిసి శంకుస్థాపన చేశారు. నేటికీ కూడా అట్టి ఇండ్ల నిర్మాణం పూర్తి కాలేదు. 60 ఇల్లు మాత్రమే నిర్మాణం అయినాయి. ప్రభుత్వం వేసిన అంచనాలో 10 ఇండ్లు తగ్గినాయి. కాగా10 ఇండ్లు ఇంకా తుది దశలో నిర్మాణం కొనసాగుతున్నాయి అని గ్రామ ప్రజలు అంటున్నారు. గ్రామంలోని కొందరు ఆర్థికంగా వెనుకబడిన వారు, తాము సొంతంగా ఇల్లు కట్టుకోలేక సర్కారు ఇల్లు ఇస్తదన్న ఆశతో ఉన్నామని అంటున్నారు. మరి కొందరు వేరే ఇంట్లో కిరాయి ఉందామన్న ఇల్లు దొరకడం లేదని ఇల్లు కట్టుకోలేక ఆశతో సతమతమవుతున్నామని అంటున్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేసిన స్థలం గతంలోనే అనగా 1990 లోనే నాలుగు ఎకరాల స్థలం కొరకు 90 మంది వరకు వెయ్యి రూపాయల నుంచి 1500 రూపాయలు ఇచ్చినట్లు చెబుతున్నారు. అప్పుడు డబ్బులు చెల్లించిన వారు కనీసం ఇల్లయినా దక్కుతుందేమో అన్న ఆశతో ఎదురు చూస్తున్నాం అని, ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. గత ఏడు సంవత్సరాలుగా ఇండ్ల కొరకు ఎదురు చూస్తున్న తమకు నిర్మాణంలో ఉన్న ఇండ్లు త్వరగా పూర్తి చేసి అర్హులైన పేదలందరికీ పంచాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. స్వయంగా ముఖ్యమంత్రి గ్రామానికి రావడంతో గ్రామంలోని ఇండ్లు లేని పేదలందరికీ పక్కా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టి ఇస్తారన్న ఆశతో మురిసిపోయామని, ఇండ్ల నిర్మాణంలో జాప్యం జరగడం వల్ల గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



త్వరలోనే పనులు పూర్తిచేసి ఇండ్లు పంపిణీ చేస్తాం : నల్ల నాగిరెడ్డి, ఎంపీపీ పాలకుర్తి



ఇండ్ల నిర్మాణము దశకు వచ్చింది.నిర్మించిన ఇండ్లకు పూర్తిగా తుది మెరుగులు దిద్ది,(గామంలో అర్హులైన వారందరికీ ఇండ్ల పంపిణీ చేస్తాం.

60 ఇండ్లకు 50 పూర్తి అయినవి : సోమ శ్రీనివాస్ సర్పంచ్ రాఘవాపురం



రెండవ విడత మొదలుపెట్టిన 30 ఇండ్లు వర్రె ఎంకన్న కాంట్రాక్ట్ తీసుకొని నిర్మిస్తున్నారు.పది ఇల్లు నిర్మాణంలో తృదశలో ఉన్నాయి.1990 లోనే ఇండ్ల ప్లాట్ల కొరకు కొంతమంది డబ్బులు ఇచ్చారు. అట్టి స్థలంలోనే డబ్బులు బెడ్ రూమ్ ఇల్లు నిర్మిస్తున్నారు .ప్రస్తుతం కొంతమంది సొంత డబ్బులతో ఇల్లు నిర్మాణం చేసుకోగా మిగిలిన అర్హులైన లబ్ధిదారులను ప్రభుత్వము ఎంపిక చేసి ఇండ్ల పంపిణీ చేయాలి.

నెల రోజుల్లో పనులు పూర్తి అవుతాయి వర్రె వెంకన్న, ఇండ్ల కాంట్రాక్టర్, పాలకుర్తి

రాఘవాపురంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కాంట్రాక్టు తీసుకొని పనులు చేస్తున్నాను. నిర్మాణము పనులు దగ్గర పడ్డాయి. నెల రోజుల్లో పనులన్నీ పూర్తి చేసి ప్రభుత్వానికి అప్పజెప్తాను.

రేకుల ఇల్లు శిథిలమైంది : కూసరి కొమురయ్య, వ్యవసాయ కూలీ, రాఘవపురం



కుటుంబం మొత్తం పిల్లలతో పదిమంది వరకు ఉన్నాము. రేకుల ఇల్లు కనీలతో ఉంది.గాలి వస్తే ఎప్పుడు కొట్టుకుపోతాయో అన్న ఆందోళనతో ఉన్నాము. ఎవరింటికైనా కిరాయికి ఉందామన్న, పెద్ద కుటుంబం అయ్యేసరికి ఎవరూ ఇండ్లు కిరాయికి ఇవ్వడం లేదు. సర్కారు ఇల్లు ఇస్తది అన్న ఆశతో ఉన్నాను.

ముఖ్యమంత్రి గ్రామానికి వస్తే సంతోషపడ్డాం : గూడూరు సోమయ్య, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



ముఖ్యమంత్రి స్వయంగా మా గ్రామానికి వస్తే ఎంతో ఆనందం అనిపించింది. గ్రామంలోని రైతులకు ఇంటికొక పాడి గేదె ఇస్తానని, ఇల్లు లేని పేదలందరికీ ఇండ్లు నిర్మాణం చేసి ఇస్తానంటే ఎంతో ఆనందంతో గంతేశాము. ఏడు సంవత్సరాలైనా మొదలుపెట్టిన ఇండ్లు పూర్తికాలేదు. అధికారులు సదరు కాంట్రాక్టర్‌తో వెంటనే పనులు పూర్తి చేయించి పేదలకు పేదలకు పంపిణీ చేయాలి.

ఇల్లు కూలిపోతే పరదలు కప్పుకున్న : చిన్నాల పరశురాములు, రైతు, రాఘవాపురం



గత రెండు సంవత్సరాల క్రితం పెంక ఇల్లు కూలిపోయింది.ఎండ వాన కొరకు పరదాలు కప్పినాను. ఇల్లు కట్టుకోలేక, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తారని ఆశతో ఉన్నాను.వర్షాలకుకూలగా మిగిలిన చిన్న అ(రల ఇబ్బంది పడుతున్నాం. వర్షాలకు ఉరుములకు పిల్లలు భయపడుతున్నారు. నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తి చేసి, నాకు ఒక ఇల్లు కేటాయించాలి.

తొమ్మిదవ విడత హరితహారానికి సర్వం సిద్ధం



నవతెలంగాణ-తొర్రూరు

డివిజన్ కేంద్రమైన తొరూరు మున్సిపాలిటీతో సహా 29 గ్రామపంచాయతీలలో తొమ్మిదవ విడత హరితహారం కార్యక్రమానికి మొక్కలు సిద్ధమవుతున్నాయి. అన్ని గ్రామ పంచాయతీల్లో మొక్కల పెంపకం జోరుగా సాగుతుంది. జూన్ మాసం నాటికి 2 లక్షల 90 వేల మొక్కలు అందుబాటులోకి రానున్నాయి. ఇందుకోసం అధికారులు పక్కా ప్రణా ళికతో ముందుకు సాగుతున్నారు.ప్రతి నర్సరీలో పదివేల మొక్కలుపెంచుతున్నారు.మండలంలోని మాటేడు, చర్లపాలెం,సోమవారం, మడిపల్లి, హరిపిరాల, తొర్రూరు, నాంచారి మడూరు, వెళికట్టే, పోలేపల్లి, ఫతేపురం, గుర్తూరు, ఖానాపురం, అమ్మాపురం గ్రామాల్లో టేకు, జామ, ఉసిరి, గులాబి, కరివేపాకు, కానుగ, మునగ, నీడనిచ్చే మొక్కలు పెంచుతున్నారు.జూన్ మాసం నుండి వానాకాలం ప్రారంభం కానుండడంతో మొక్కలు నాటేందుకు అధికారులు సమయతమవుతున్నారు. నిర్దేశించిన లక్ష్యాలను చేరు కునేందుకు కృషి చేస్తున్నారు.

అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాము : మహమ్మద్ గౌస్, మండల పంచాయతీ అధికారి

వర్షాలు పడగానే మొక్కలు నాటేందుకు అన్ని చర్యలు చేపట్టాం. ప్రస్తుతం ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున నర్సరీలో మొక్కలు ఎండిపోకుండా గ్రీన్ షెడ్ నెట్లు ఏర్పాటు చేశాము. అంతేకాకుండా ఉదయం సాయంత్రం వేళల్లో నీళ్లు పోయిస్తున్నాము. మొక్కలు ఎండిపోకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాము.

లక్ష్యం మేరకు మొక్కలు : సింగారపు కుమార్, మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవో తొర్రూరు

తొర్రూరు మున్సిపాలిటీతో సహా మండలంలో జూన్ నాటికి 2 లక్షల 90 వేల హరితహారం మొక్కలు అందుబాటులోకి రానున్నాయి. ఇప్పటికే అన్ని నర్సరీలో మొక్కలు పెంచుతున్నాము. ప్రజలకు ఇష్టమైన మొక్కలు కూడా అందుబాటులో ఉంచుతున్నాము. వర్షాలు పడగానే మొక్కలు నాటే కార్యక్రమం మొదలవుతుంది.



విద్యుద్ఘాతంతో పాడిగెదెలు మృతి



నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రానికి సంబంధించిన రైతు తుంగల సమ్మయ్య పాడి గేదెలు రెండు మేతకు వెళ్లి బుధవారం ప్రమాదవశాత్తు కరెంటు తీగ తగిలి మృత్యువాతపడ్డాయి. విద్యుత్ శాఖ నిర్లక్ష్యం వలన ఈ సంఘటన జరిగిందని బాధిత రైతు వాపోయాడు. వాటి విలువ రూ.1,90,000 ఉంటుందని విద్యుత్ శాఖ వెంటనే నష్ట పరిహారం ఇప్పించాలని కోరారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-రేగొండ

రేగొండ మండల కేంద్రంలో ఇటీవల వివిధ కారణాల వల్లనా మతి చెందిన తడుక చెన్నయ్య అట్టెం మల్లయ్య కుటుంబ సభ్యులను బుధవారం భూపాలపల్లి బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ చందుపట్ల కీర్తి రెడ్డి పరామర్శించి మతికి గల కారణాలు కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని ఆర్థిక సాయం అందజేశారు. వారి వెంట రేగొండ సర్పంచ్ ఏడునూతుల నిషిధర్ రెడ్డి. మండల అధ్యక్షుడు దాసరి తిరుపతి రెడ్డి. కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు స్వరోత్తమరెడ్డి కిసాన్ మోర్చ మండల అధ్యక్షుడు గన్ రెడ్డి లింగ రెడ్డి బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు మెతుకుపల్లి బుచ్చి రెడ్డి బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పెండల రాజు వార్డ్ మెంబెర్ తూర్పాటి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలి

అడిషనల్ కలెక్టర్ వైవి గణేష్‌ను కలిసిన జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్

నవతెలంగాణ- ములుగు

జిల్లాలోని గోవిందరావు పేటకి చెందిన రైతులు ధాన్యము గత కొన్ని రోజులుగా కొనుగోలు కేంద్రములో ఉండి అనేక రకాలుగా అవస్థలు పడుతుండగ వాటిని కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ రైతులతో తో కలిసి బుధవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ వైవి గణేష్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా గోవింద్ నాయక్ మాట్లాడుతూ గోవిందరావుపేట మండల కేంద్రము కి చెందిన రైతులు 5204,1318,1061,1315, 1001 దొడ్డు, సన్నాల రకాల ధాన్యం స్థానిక కొనుగోలు కేంద్రంలో పోశారనీ కొన్నింటిని కొన్నారని మరి కొన్ని దాదాపుగా వెయ్యి



బస్తాలు కొనుగోలు కేంద్రంలో ఉండటంవల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. స్పందించిన జిల్లా అడిషనల్ కలెక్టర్ ఆయన వెంటనే జిల్లా మేనేజర్ ని కొనుగోలు కేంద్రం ఇంచార్జ్ తిరుపతి గని వెంటనే పిలిపించి రైతుల గురించి వారి యొక్క ధాన్యం బస్తాల గురించి వాటి స్థితిగతుల గురించి అడిగి రైతుల దగ్గర ఉన్న కొన్ని రకాల ధాన్యమును శాంపిల్ గా తీసుకొని జిల్లా మేనేజర్ కి అందజేశారు. సరైన సమయంలో కొనుగోలు చేయకపోవడం జాప్యం జరగడం నిజమేనని రైతులు కూడా అర్థం చేసుకొని కొనుగోలు కేంద్రాల వారికి అధికారులకు సహకరించాలని అన్నారు. వెంటనే త్వరలోనే మిగిలిన ధాన్యం బస్తాలను కూడా కొనుగోలు చేసి వెంటనే పంపిస్తామని తెలిపారు. రైతులకు న్యాయం చేస్తానని వారికి హామీ ఇచ్చారు.అనంతరం రైతుల తరుపున అడిషనల్ కలెక్టర్ కు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన రైతులు మాచినేని సాంబశివరావు,తలసీల రామారావు,కొరారి విజయభాస్కర్,సూర్నేని సుధాకర్ రావు,పొట్లూరిచలం, తదితర రైతుల తో పాటు మండల ప్రధాన కార్యదర్శి లకావత్ నరసింహ నాయక్ ఉన్నారు.



కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయప్రతినిధి

కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్‌కు బుధవారం సిఐటియు హనుమకొండ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, ఉపాధ్యక్షులు గాదె ప్రభాకర్ రెడ్డి వినతి పత్రం అందజేశారు.

దశాబ్ధి ఉత్సవాలు విజయవంతం చేయాలి : స్పెషలాఫీసర్ తుల రవి

మండల అధికారులతో సమీక్షా సమావేశం

నవతెలంగాణ-మంగపేట

జూన్ 2 నుండి 22 వరకు నిర్వహించనున్న దశాబ్ధి ఉత్సవాలను విజయవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి తు రవి మండల అధికారులకు పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో తహసీల్దార్ వై.శ్రీనివాసులు, ఎస్సై తాహెర్ బాబా, వ్యవసాయాధికారి ఎస్.చేరాలు, మండల విద్యాశాఖ అధికారి లకావత్ రాజేష్ కుమార్, వైద్యురాలు యమున, విద్యుత్ శాఖ ఏఈఈ ప్రశాంత్ రెడ్డి, ఫారెస్టు రేంజి అధికారి షకీల్ పాషా, ఐబీ ఏఈ వలీం మహ్మద్ లతో పాటు గ్రామ



పంచాయతీల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశమై మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి 9 సంవత్సరాలు గడిచి పదో యేటికి ప్రవేశిస్తున్న తరుణంలో దశాబ్ధి ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని పిలుపునిచ్చిందన్నారు. తెలంగాణ రాక ముందు వచ్చిన తర్వాత జరిగిన అభివద్ధిని ప్రజలకు వివరించేందుకు ఆయా శాఖలకు చెందిన మండల అధికారులు తమ అభివద్ధిని ప్రజలకు వివరించేలా కార్యక్రమాలను రూపొందించాలన్నారు. మండలంలోని పలు గ్రామాల చెరువుల వద్ద ఐబీ శాఖ ఆధ్వర్యంలో దశాబ్ధి ఉత్సవాల ప్రత్యేక కార్యక్రమాలను రూపొందించి బతుకమ్మ పండుగను మరిపించేలా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తుల రవి తెలిపారు. ఆయా గ్రామాలకు చెందిన ఆయకట్టు రైతులు, ప్రజలతో సమావేశమై ప్రభుత్వ అభివద్ధి వివరించాలన్నారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ తోట రమేష్, మల్లూరు గుట్ట చైర్మన్ నూతులకంటి ముకుందం, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

తిమ్మంపేటలో ఏరులై పారుతున్న గుడుంబా !

ఇంటింటికీ బట్టీ మామూళ్ల మత్తులో ఎక్సైజ్ అధికారులు

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని తిమ్మంపేట గ్రామంలో గుడుంబా నాటు సారా ఏరులై పారుతున్నా ఎక్సైజు అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. తిమ్మంపేట, బీసీ కాలనీ, లంబాడి తండా లలో ఇంటింటికీ బట్టీలు పెట్టి కుటీర పరిశ్రమను తలపించే విధంగా గుడుంబా స్థావరాలు ఏర్పాటు చేసి వందల లీటర్ల నాటు సారాను మండలంలోని పలు గ్రామాలకు సరఫరా చేస్తున్నా సంబంధిత ఎక్సైజు అధికారులు మామూళ్ల మత్తులో వారిని పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. తెల్లవార్లు గుడుంబా బట్టీలు కాలుతుండడంతో పరిసరాలలోని నివాస గ్రుహాల ప్రజలు గుడుంబా తయారీలోని వ్యర్థ పదార్థాలు



మురుగు వాసనకు రోగాల బారిన పడి మత్యువాత పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుడుంబా తయారి దారులు ఏటూరునాగారం ఎక్సైజు అధికారులకు నెల నెల వేలాది రూపాయలు లంచాలు ఇస్తుండడంతో అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడడంలేదని మామూళ్లు రాని నెలలో ఇవ్వని వారిని టార్గెట్ చేసి వారిపై దాడులు చేస్తున్నారే తప్ప గుడుంబా తయారీ నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని ఆరోపిస్తున్నారు. జీతాల కంటే లంచాలే అధికంగా వస్తుండడంతో ఎక్సైజు అధికారులు గుడుంబా తయారీదారులను ప్రోత్సహిస్తూ వారి కనుసైగల్లోనే బెల్లం, పటిక వంటి వాటిని తమకు సంబంధించిన వ్యక్తులతో వారి వాహనాలనే పైలట్గా పెట్టి గుడుంబా తయారీదారులకు సరఫరా చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గుడుంబా తయారుదారు కంటే ముందు గుడుంబా తయారీని, అక్రమ మద్యం దందా బెల్టు షాపులను పెంచి పోషిస్తున్నఎక్సైజు అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర స్థాయి విజిలెన్స్ అధికారులు మంగపేట మండలంలో జరుగుతున్న అక్రమ మద్యం దందా, బెల్టు షాపులు, గుడుబా నియంత్రణపై కన్నేసి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



మృతురాలి కుటుంబానికి పరామర్శ

సర్వర్ చారిటబుల్ ట్రస్టు , ఫౌండేషన్ ఆధ్వర్యంలో సబ్ రిజిస్ట్రార్ తస్లీమా సాయం

నవతెలంగాణ - ములుగు

మతురాలి కుటుంబానికి ములుగు,భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ సహాయం అందించి సహదయాన్ని చాటుకున్నారు.ములుగు మండలం పందికుంట గ్రామ పంచాయితీ పరిధి శివతండ గ్రామానికి చెందిన ధారవత్ చిలకమ్మ ఇటీవలే అనారోగ్యంతో మరణించారు.విషయం తెలుసుకున్న తస్లీమా బుధవారం వెళ్ళి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె మరణం బాధాకరమని, మతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు, ఇలాంటి సందర్భంలోనే ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను తస్లీమా ఓదార్చారు.సర్వర్ చారిటబుల్ ట్రస్టు , ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం అందించి సహదయాన్ని చాటుకున్నారు.తస్లీమా వెంట సర్వర్ చారిటబుల్ ట్రస్టు, ఫౌండేషన్ సభ్యులు,గ్రామస్థులు ఉన్నారు.



మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం

బీజేవైఎం వైస్ ప్రెసిడెంట్ మాదర్ శ్రీకాంత్

నవతెలంగాణ -తాడ్వాయి

క్రీడలు మానసికల్లోసానికి ఉపయోగపడతాయని ములుగు జిల్లా బీజేవైఎం వైస్ ప్రెసిడెంట్ మాదిరి శ్రీకాంత్ అన్నారు. బుధవారం మండలంలో నీ వాలీబాల్ క్రీడాకారులకు టీ షర్టు, వాలీబాల్ లు, నెట్లు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ క్రీడలు శారీరక ఆరోగ్యంగాను, మానసిక ఉల్లాసానికి ఉపయోగపడతాయన్నారు. క్రీడలు జాతీయ భావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న కీర్తిరెడ్డి

నవతెలంగాణ-రేగొండ

మండలంలోని గోరుకొత్తపల్లి గ్రామంలో నూతనంగా గ్రామ ప్రజలు అందరు కలిసి నిర్మించుకున్న గ్రామ దేవతల దేవాలయాలు పోచమ్మ తల్లీ, పెద్దమ్మ తల్లీ దేవాలయ ప్రారంభోత్సవం లో బుధవారం బీజేపీ నియోజక వర్గ ఇంచార్జ్ చందుపట్ల కిర్తి రెడ్డి పూజా కార్యక్రమంలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లుల దయవలన గ్రామ ప్రజలు సుఖశాంతులతో ఆయువుఆరోగ్యాలతో ఉండాలని, సకాలంలో వర్షాలు పడి పంటలు పండాలని తల్లులను వేడుకున్నారు. అనంతరం దేవాలయ అభివృద్ధి కోసం రూ. 25000 సహాయం గ్రామస్తులకు అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు దాసరి తిరుపతిరెడ్డి, సర్పంచులు నిషిధర్ రెడ్డి ప్రసాద్ రావు కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు స్వరోత్తమరెడ్డి మండల ప్రధాన కార్యదర్శి పెండల రాజు బీజేపీ గ్రామ నాయకులు దాసరి అనిల్అశోక్ వేణు రాంబాబు. బాబురావు. మోహన్ రావు. రాజు. బూత్ అధ్యక్షులు విమల తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంతోషిమాత ఆలయ ధ్వజస్థంభ ప్రతిష్ట

వేలాది మందికి మహా అన్నదానం

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని నర్సాపురం బోరు గ్రామ శివారులో నూతనంగా నిర్మించిన శ్రీసంతోషిమాత ఆలయంలో బుధవారం ఉదయం 8.23 నిమిషాలకు ఆలయంలో సంతోషిమాత యంత్ర ప్రతిష్ట, ధ్వజస్థంభ ప్రతిష్టాపన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ సామర్లకోట వాస్తవ్యులు చీమలకొండ లక్ష్మీనారాయణశర్మ బృందం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన సంతోషిమాత ఆలయంలో ఈ నెల 29 నుండి 31 వరకు గణపతి పూజ, ప్రతిష్ట సంకల్పం, యాగశాల ప్రవేశం, వాస్తు షష్టి, నవగ్రహ బ్రహ్మ మండప పూజలు, అఖండ ధీపారాదన కార్యక్రమాలను నిరంతరంగా నిర్వహించారు. బుదవారం ఉదయం నుండి విగ్రహ ప్రతిష్ట గోద్రుష్టి, శిఖర స్థాపన, మహాపూర్ణాహుతి, శాంతి కళ్యాణం, వేద ఆశీర్వచనం కార్యక్రమాలను నిర్వహించి ధ్వజ స్థంభ ప్రతిష్టతో కార్యక్రమాలను పూర్తి చేశారు. ధ్వజ స్థంభ ప్రతిష్టకు హాజరైన మండలంలోని పలు



గ్రామాలకు చెందిన వేలాది మంది ప్రజలకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం నిర్వహించారు.

అనుమతి లేని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్

నవతెలంగాణ-మహదేవపూర్

అనుమతులేని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. మహాదేవపూర్ మండల కేంద్రంలో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల్లో కనీసం మౌలిక సదుపా యాలు లేవన్నారు. సరైన అనుమతులు లేవన్నారు అయినా జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల యజమాన్యం ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా విచ్చలవిడిగా ఇంటింటికి తిరిగి అడ్మిషన్లు చేస్తున్నారని ఆరోపించారు. జిల్లాలో ఉన్న విద్యాశాఖ అధికారులు పట్టించుకోకుండా కమిషన్ల మత్తులో మునిగితేలుతున్నారని ఆరోపించారు. జిల్లాలో ఉన్న వివిధ మండలాల్లో ఉన్న ప్రైమరీ పాఠశా లలో కనీసం వసతులు లేకుండా అర్హత కలిగిన ఉపాధ్యాయులను నియమించకుండా డిగ్రీ చదివి చదివిన వారికి విద్యార్థులను అడ్మిషన్ ఇప్పిస్తే ఉద్యోగం గ్యారెంటీ అంటూ విద్యార్థులను అడ్మిషన్ చేసుకుంటారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు మధ్య పోటీ పెట్టి వారి రక్తాన్ని డబ్బు రూపంలో గుంజుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అనుమతి లేని కనీసం కనీసం మౌలిక సదుపాయాలు లేకుండా ప్రభుత్వ నిబంధనలకు నిరుద్యోగ నడుస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సమరశిలా పోరాటాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు

పలు శుభకార్యాల్లో పాల్గొన్న పలువురు....

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేపూర్ మండలం ఎన్కపల్లి గ్రామంలో - తమ్మడి లస్మక్క కిష్టయ్య సర్పంచ్ పుత్రిక షర్మిలకు కర్ణవేదన మహోత్సవం జరిగింది. రా పెల్లి కోటలో పర్సనల్ సమ్మయ్య కూతురు గురజాల లక్ష్మయ్య కొడుకు వివాహ జరిగింది. పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ హాజరై వారిని ఆశీర్వదించాఉరు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బన్సోడ రాణి బాయి రామరావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కాలేశ్వరం దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు , మహాదేవ పూర్ సర్పంచ్ శ్రీపతి బాపు, పిఎసిఎస్ చేర్మెన్ చల్ల తిరుపతిరెడ్డి, పార్టీ మహిళా విభాగం నియోజకవర్గ అధ్యక్షురాలు కేదారి గీత, ఎంపీటీసీ చల్ల పద్మ ఒదెల్, జిల్లా గ్రంధాల సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్, ఎస్ సి సెల్ మండల అధ్యక్షులు జక్కయ్య, బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు అలీమ్ ఖాన్, సోషల్ మీడియా మండలం ఇంచార్జ్ దబ్బెట రవీందర్, కాళేశ్వరం దేవస్థానం మాజీ చైర్మెన్ పోత వెంకటస్వామి, పార్టీ మండల ఉపాధ్యక్షులు చాకినరపు చందు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. అలాగే మహదేవపూర్,రాపెల్లి కోట మహదేవపూర్ గ్రామాల లోని బుధవారం వివిధ శుభకార్యాలలో మహాదేవపూర్ జడ్పిటిసి గుడాల అరుణ శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే మహాదేవ్ పూర్ మండలంలోని సూరారం లో పర్శవేన లావణ్య వివాహ ముస్తాబు వేడుకల్లో శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీను బాబు పాల్గొని ఆశీర్వదించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క ఆశీర్వచనాలు

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని వీరాపూర్, పంభాపూర్ గ్రామాల్లో వివాహాది శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులను ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క బుధవారం ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అందరూ సుఖశాంతులతో, కలకాలం సకుటుంబ సపరివారంతో వర్ధిల్లాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ భాషబోయిన రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లెం సాంబశివరావు, జిల్లా, మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు నమోదుకు సహకరించాలి

తహసీల్దార్ శ్రీనివాసులు

నవతెలంగాణ-మంగపేట

మండల కేంద్రంలోని రెవిన్యూ కార్యాలయంలో తహసీల్దార్ వై.శ్రీనివాసులు బుదవారం మండలంలోని కాంగ్రెస్, టీఆర్ఎస్, బీజేపీ, బీఎస్పీ, సీపీఐ(ఎం) తదితర పార్టీల నాయకులతో సమావేశమయ్యారు. ఈ నెల 25 నుండి ప్రారంభమైన జాతీయ ఓటరు నమోదు కార్యక్రమం జూన్ 23 వరకు కొనసాగుతుందని ఆ కార్యక్రమంలో బాగంగా బీఎల్ఓలు హౌస్ టు హౌస్ సర్వే చేయడం జరుగుతుందని 2023 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులను ఓటర్లుగా నమోదు చేయుట, అదే విధంగా చనిపోయిన వారిని గ్రామాల నుండి శాశ్వతంగా వెళ్ళిపోయిన వారిని గుర్తించి ఓటరు జాబితా నుండి తొలగించేందుకు ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. ఓటరు అడ్రస్ మార్పులు, పేరులో తప్పు ఒప్పులు సవరించుట, వికలాంగులను మార్కిం గ్ చేయడం జరుగుతుందని, మండలంలోని 46 పోలింగ్ కేంద్రాల్లో ప్రతి రాజకీయ పార్టీ నాయకులు బూత్ లెవెల్ లో తమ పార్టీ ఏజెంట్లను నియమించుకుని పారదర్శక ఓటర్ లిస్టు తయారీకి సహకరించాలని కోరారు.

క్రీడాకారులకు శిక్షణ విజయవంతం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో ఈనెల 1వ తేదీ నుండి 31 వరకునిర్వహించిన వేసవి శిక్షణ తరగతులు15 మంది క్రీడాకారులకు శిక్షణ విజయవంతంగా పూర్తి చేసామని సీనియర్ శిక్షకుడు మోటు వెంకటేశ్వర్లు తెలిపారు. 15 మంది వాలీబాల్ శిక్షణలోసీనియర్ క్రీడాకారులు జోడు శేఖ్రాజేందర్, మెరుగు శేఖర్, తచెర్ల రాజేందర్, ఉన్నట్టు తెలిపారు

స్థానిక నిరుద్యోగులకే అవకాశం కల్పించాలి

యూత్ ఫర్ యాంటీ కరప్షన్ జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ రావు



నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లాలోని స్థానికులకు తగిన విద్యా,ఉద్యోగ అనుభవం కలిగి ఉన్న స్థానిక అభ్యర్థుల దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఆయా ఉద్యోగాలలో స్థానికేతరులను మాత్రమే నియమించుకోవటం జరిగిందనీ యూత్ ఫర్ యాంటీ కరప్షన్ జిల్లా అధ్యక్షుడు పంబిడి శ్రీధర్ రావు అన్నారు.జిల్లాలో ఇప్పటివరకు సఖి కేంద్రం నిర్వహణకు ఎన్జీవో ను ఎంపిక చేసినప్పటినుండి ఇప్పటివరకు కౌన్సిలర్, సీఏ,అడ్మినిస్ట్రేషన్ సెంటర్, పారా మెడికల్ ఉద్యోగాలలో స్థానికేతరులను నియమించారన్నారు. డిడబ్ల్యూసిడి నందు పనిచేసే కౌన్సిలర్,అకౌంటెంట్, పివో ఐసీ,సోషల్ వర్కర్స్ మొదలగు ఉద్యోగాల్లో స్థానికేతరులు, దివ్యంగులు,వయోవృద్ధుల విభాగంలో ఎఫ్ఆర్ఓ లలో స్థానికేతరులను నియమించడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో అమలు చేయబడుతున్న మిషన్ శక్తి లో భాగంగా ఉమెన్ హబ్‌లో వివిధ కేటగిరీల్లో ఉద్యోగాల భర్తీకి దరఖా స్తులు తీసుకున్నారన్నారు. కానీ ఈ ఉద్యోగాలకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా ల్లోని కొత్తగా ఏర్పడిన నూతన జిల్లా పరిధిలోని స్థానిక అభ్యర్థులను మాత్రమే దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారన్నారు. స్థానికేతర్లను ఉమ్మడి జిల్లా అభ్యర్థుల దరఖాస్తులను తిరస్కరించారనీ,కానీ ములుగు జిల్లాలో మాత్రం ఉమ్మడి వరంగల్ జిల్లా వారికి అవకాశం కల్పించారనీ, దీనివల్ల స్థానికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. కలెక్టర్ వెంటనే స్పందించి తగిన విచారణ జరిపించి స్థానికేతరులను తొలగించి జిల్లా అభివద్ధిలో భాగస్వామ్యం కావలసిన స్థానిక నిరుద్యోగ యువతకు అవకాశం కల్పించాలని కోరారు.

చిచ్చులు పెడుతున్న గిరిజనేతరులు

తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్



నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా వెంకటాపురం మండలం గిరిజనుల మధ్య గిరిజనేతరులు చిచ్చులు పెట్టి గిరిజనులకు చెందాల్సిన ఆర్థిక వనరుల సంపదను దోచుకుంటున్నారని తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని వెంకటాపురం మండలం పూజారి గూడెం ఇసుక సొసైటీ విషయంలో పిసా చట్టం ప్రకారం నిర్వహించవలసిన గ్రామ సభను నిర్వహించకుండా అధికారులు రద్దు చేయడంపై జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు తుడుం దెబ్బ ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు యాసం రాజు ఆందోళన చేపట్టగా ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ నాయకులు సంఘం నిబంధనలను పాటిం చకుండా రాష్ట్ర నాయకులు యాసం రాజుకు తుడుం దెబ్బ సంఘానికి సంబంధం లేదని జిల్లా నాయకులు ప్రకటించడం సరైనది కాదని తెలిపారు. వ్యక్తిగత అభిప్రాయ భేదాలతో సంఘంలో సంక్షోభం సష్టించ వద్దని తుడుందెబ్బ సంఘం నియమ నిబంధనలను పాటించాలని రాష్ట్ర నాయకత్వం పై జిల్లా నాయకత్వం ప్రకటనలు చేయడం ప్రచార మాధ్య మాల్లో పోస్టు చేయడం సంఘం క్రమశిక్షణ ఉల్లంఘన అవుతుందని అన్నారు. ఇప్పటికైనా వ్యక్తిగతంటూ ఒకరిపై ప్రకటనలు చేయడం మానుకో వాలని అన్నారు. షెడ్యూల్డ్ ప్రాంతంలోకి అక్రమంగా వలస వచ్చిన గిజనే తరులు గిరిజనుల భూములు కబ్జా చేసి విలువైన సంపదను దోచుకుంటూ ఆదివాసి గిరిజనులను బినామీగా ఏర్పాటు చేసుకొని వివిధ పార్టీల పేరుతో విభజించి గిరిజనుల మధ్య గొడవలు సష్టించడం జరుగుతుందని పరిస్థితులను అర్థం చేసుకోవాల్సిన అవసరం సంఘానికి ఉందని అన్నారు. తుడుం దెబ్బ ఉద్యమ నాయకులు క్రమశిక్షణ పాటించాలని విజ్ఞప్తి చేశారు.

ఆశా వర్కర్స్‌కు కనీస వేతనాలు అమలు చేయాలి

ఆశా వర్కర్ల యూనియన్ (సీఐటీయూ) జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, జిల్లా ఉపాధ్యక్షులు రవిగౌడ్

నవతెలంగాణ-ములుగు

క్షేత్ర స్థాయిలో అందరికి అన్ని రకాల ఆరోగ్య సేవలు అందిస్తూ ఆరోగ్య తెలంగాణ కోసం నిరంతరం పనిచేస్తున్నా ఆశాలకు జూన్ 2 నుండి జరిగే తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాళ్ళ లోపే కనీస వేతనాలు ప్రకటించి వారిని పర్మినెంట్ చేయాలనీ ఆశా వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, జిల్లా ఉపాధ్యక్షులు గుండెబోయిన రవిగౌడ్ డిమాండ్ చేశారు.ఆశా లకు 6 నెలల పెండింగ్ పిఆర్సి డబ్బులు వెంటనే విడుదల చేయాలనీ, హెల్త్ కార్డులు అందచేయాలనీ, కేంద్రం ఇచ్చిన 16 నెలలకరోనా ఇన్సెంటివ్ తక్షణమే విడుదల చేయాలనీ ప్రభుత్వాన్ని కోరారు. వివిధ రకాల సర్వేలకు డబ్బులు ఇవ్వాలని, ప్రతిష్టత్మ కంగా చేపట్టిన కంటి వెలుగు కు ఆశాలకు రోజుకు 300 రూపాయలు చొప్పున టిఏ, డిఏ లు ఇవ్వాలని ఆశాల సమస్య ల పరిష్కారం కొరకు ప్రభుత్వం ఆశా సమ్మేళనం నిర్వహించాలని అన్నారు.